28-12Pg1FB 1 VJA_28-12Pg1FB.qxd 27/Dec/25 11:48 PM Page 1

మొజాయిక్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ : fb.com/vaartha Digital

కపిల్ చిట్స్ మీ వెంట ఆనందం మీ ఇంట
KAPIL GROUP
కపిల్ చిట్స్
45 years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-12-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 327 పేజీలు: 12 వెల: 8.00





ప్రతీ గ్రామానికి అన్ని-వాతావరణాలకు అనువైన రోడ్లు
ప్రధాన్ మంత్రి గ్రామ సడక్ యోజన క్రింద గత 11.5 సంవత్సరాలలో మొత్తం 4.06 లక్షల కిలోమీటర్‌ల పాడవు యొక్క 82,000+ రహదారులు నిర్మించబడ్డాయి.
గ్రామీణాభివృద్ధి ద్వారా జాతి నిర్మాణం
cbc 35101/13/0044/2526


## ప్రజాభిప్రాయానికి అనుగుణంగానే

# జిల్లాల పునర్విభజన

**31న తుది నోటిఫికేషన్ జారీ**


**పునర్విభజనలో కొద్ది మార్పు,చేర్పులు**

**927 అభ్యంతరాలు, సూచనలపై సుదీర్ఘ చర్చ**

**నెల్లూరు జిల్లాకే గూడూరు, నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్**

**మార్కాపురం జిల్లాకు దొనకొండ, కురిచేడు మండలాలు**

**సమీక్షలో సిఎం చంద్రబాబు**



శనివారం జిల్లాల పునర్విభజపై అధికారులతో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు 27, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాభిప్రాయానికే అనుగుణంగానే జిల్లాల పునర్విభజన జరుగుతుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ఈ విషయంలో ప్రజల సౌలభ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చినట్లు వివరించారు.జిల్లాల పునర్విభజనపై స్వల్ప మార్పుచేర్పులతో ముందుకువెళ్లాలని ముఖ్య మంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజన ప్రాథమిక నోటిఫికేషన్‌పై వ్యక్తమైన సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని తుది నోటిఫికేషన్ జారీ చేయాలని సూచించారు. గత నెల 27న జిల్లాల పునర్విభజనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. కొత్తగా 3 జిల్లాలు, 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుతో సహా వివిధ మార్పులపై నోటిఫికేషన్ విడుదల అయింది.. దీనిపై నెల రోజుల పాటు ప్రభుత్వం అభ్యంతరాలను స్వీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 927 అభ్యంతరాలు, సూచనలు వచ్చాయి. వాటిపై క్యాంపు కార్యాలయంలో శనివారం మంత్రులు, అధికారులతో ముఖ్య మంత్రి సమీక్ష నిర్వహించారు. కొన్ని మండలాలు గతంలోనే ఉన్న జిల్లాల్లోకి మార్చాలన్న ప్రజల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్నట్లు ముఖ్య మంత్రి తెలిపారు.కొన్ని మండలాలపై ఇంకా నిర్ణయం తీసుకునే దిశలోను ఆలోచన జరుగుతుందన్నారు.జిల్లాల పునర్విభజనపై ఈ నెల 31న తుది నోటిఫికేషన్ జారీ చేసే దిశలో అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. **నెల్లూరు జిల్లాలోకే తిరిగి 5 మండలాలు:** గూడూరు ప్రజల అభిప్రాయం మేరకు గూడూరు నియోజక వర్గంలోని 5మండలాలలను తిరిగి నెల్లూరు జిల్లాలోనే కలపాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. అలాగే రైల్వే కోడూ రును తిరుపతి జిల్లాలో, రాయచోటిని మదనపల్లి జిల్లాలో, రాజంపేట, సిద్ధవటం, ఒంటిమిట్టను కడప జిల్లాలో విలీనం చేయాలన్న అంశంపైనా చర్చ జరిగింది. అయితే దీనిపై తుది నిర్ణయం తీసు కోవాల్సి ఉంది. విస్తీర్ణపరంగా పెద్దదైన ఆదోనిని రెండు >>2



శనివారం శ్రీకాకుళం జిల్లా అభివృద్ధిపై సమీక్షలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

## కేంద్ర నిధులతో శ్రీకాకుళం

# సత్వర అభివృద్ధి చర్యలు

**వ్యవసాయ పారిశ్రామిక వృద్ధిపై ప్రత్యేక దృష్టి**

**ఆరోగ్యం, విద్య, తాగునీరుపై సమీక్ష జరిపిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

**శ్రీకాకుళం, డిసెంబరు 27 ప్రభాతవార్త:** కేంద్ర నిధులను వినియోగించుకుంటూ శ్రీకాకుళం జిల్లాలో ప్రధానంగా వ్యవసాయం, పారిశ్రామిక వృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం శ్రీకాకుళం జెడ్పీ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయం, పర్యవేక్షణ కమిటీ సమావేశం రామ్మోహన్‌నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రోడ్ సేఫ్టీ, వ్యవసాయం, పౌర సరఫరాలు, నాబార్డ్, డ్వామా, రూరల్, వాటర్ స్కీం, ఆరోగ్య, మైనింగ్, విద్య, సమగ్ర శిక్ష, మున్సిపాలిటీ శాఖల అధికారులతో జిల్లాలో అభివృద్ధి నివేదికలపై సమగ్రంగా చర్చించారు. ఇంత వరకు చేసిన పనుల ప్రస్తుత స్థితిని భవిష్యత్తు పురోగతని సమీక్షించారు. ఈ సందర్భంగా పలు సూచనలు కేంద్ర మంత్రి చేశారు. తొలుత రవాణాశాఖకు సంబంధించి జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అందరిలో కూడా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు రూపొందించాలని కోరారు. నవభారత్ కూడలి వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి ఆవశ్యకతను గుర్తు చేశారు. జాతీయ రహదారులను ఆనుకుని బ్లాక్ స్పాట్స్‌ను నిర్ధారణ చేయడం, భవిష్యత్తులో ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. వ్యవసాయశాఖపై సమీక్షిస్తూ పంటమార్పిడి విధానంపై రైతులు అవగాహన తెచ్చుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. >>2

# ఇక కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు

**రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం**

**జనవరి 2 నుంచి 9 వరకు గ్రామసభల ద్వారా అందజేత**


**తప్పులు తొలగించిన పాస్‌పుస్తకాలే పంపిణి**



**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సంవత్సరంలో రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు ఏపీ ప్రభుత్వం ఇవ్వనున్నంది. ఇందుకోసం రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో 2026 జనవరి 2 నుంచి 9 వరకు ప్రతి గ్రామంలో సభలు నిర్వహించనున్నారు. పాస్ పుస్తకాలు పంపిణీ చేసేందుకు ఇప్పటికే రెవెన్యూ శాఖ చర్యలు ప్రారంభించింది. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం జగన్ బొమ్మలతో పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇచ్చింది. దీనిపై రైతుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది.ఇది ఒక రకంగా గత ప్రభుత్వం పరాజయం పాలు కావడానికి కారణమైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో ఇచ్చిన 21.86 లక్షల భూహక్కు పత్రాల స్థానంలో రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇందుకు రూ.22.50 కోట్ల నిధులను కూడా విడుదల చేసింది.కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాల ముద్రణ పూర్తయినా పంపిణీ కార్యక్రమం 8 నెలలుగా వాయిదా పడుతూ వస్తోంది. దీంతో రైతులు అనేక భూసంబంధిత లావాదేవీల విషయంలో ఇబ్బందులు పడ్డారు.జాప్యాన్ని నియంత్రించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.ఈ క్రమంలో ముద్రణ పూర్తైన పట్టాదారు పాస్‌పుస్తకాల్ని సత్వరమే రైతులకు అందించాలని ఇటీవల కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఆ మేరకు రెవెన్యూ శాఖ గ్రామ సభల ద్వారా పంపిణీకి కార్యా చరణ రూపొందించింది. పట్టాదారు పాసుపుస్తకాలను జనవరి 2 నుంచి 9 వరకు పంపిణీ చేయనున్నారు. ఇందుకుగానూ రెవెన్యూ శాఖ గ్రామ సభలు నిర్వహించాలి. పట్టాదారుల వివరాల్ని వెబ్‌ల్యాండ్‌లోని వివరాల ప్రకారం సరిపోల్చి చూసి ఎలాంటి తప్పులు లేని పాస్‌పుస్తకాలు అందజేయాలి. వేలిముద్ర ద్వారా సంబంధిత పట్టాదారుకు కొత్త పుస్తకాలు అందించేలా చూడాలి. ఇందుకోసం అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచాలి. పంపిణీ ప్రక్రియ వీఆర్వో ఆన్‌లైన్ ఈకేవైసీ ద్వారా నిర్వహిం చాలి. పుస్తకాలు అందాయంటూ లబ్ధిదారులతో సంతకాలు తీసుకోవాలి. ఇది ఒక రిజిస్టర్‌లో తప్పని సరిగా నమోదు చేయాలి. పాత భూహక్కు పత్రాలు వెనక్కి తీసుకోవాలి. రీసర్వే చేసిన గ్రామాల్లో కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి. పారదర్శక పంపిణీలో భాగంగా నిర్ణయించిన తేదీ వివరాలు, సమయాలపై సంబంధిత ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, ఇతర భాగస్వాములకు ముందే తెలియజేయాలి. జిల్లాల వారీ షెడ్యూల్ కార్యక్రమాల వివరాల్ని డిసెంబరు 30లోగా సీసీఎల్ఏ కార్యాలయానికి పంపాలి. ముద్రణ పూర్తైన పట్టా దారు పాస్‌పుస్తకాల్లో చాలా తప్పులు దొర్లాయనే అంశాలు ఇటీవల వెలుగులోకి >>2

## నేడు అయోధ్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు

2లో




**గమనిక**

**ఆదివారం అనుబంధం బదులుగా నేటి సంచికతో 2026 కొత్త కేలండర్ అందుకోండి..**

– సర్క్యులేషన్ మేనేజర్

## స్త్రీశక్తి బస్సుల్లో కండక్టర్లకు

# పవర్ బ్యాంకులు

**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్త ప్రతినిధి:** స్త్రీ శక్తి బస్సుల్లో విధులకు వెళ్ళే కండక్టర్ల ఈపోస్ యంత్రాలతో పాటు,అదనంగా పవర్ బ్యాంకులు ఇవ్వనునానరు. ఈ మేరకు యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న ఈపోస్ యంత్రాల బ్యాటరీ సామర్థ్యం 3,300 ఎంఏహెచ్‌గా ఉంది. స్త్రీ శక్తి పథకం అమలు చేస్తున్న ఐదు రకాల బస్సుల్లో ప్రయాణీకుల రద్దీ అధికంగా ఉంటోంది. దీనివల్ల టికెట్ల జారీకే బ్యాటరీ సామర్థ్యం సరిపోతోంది. రియల్‌టైమ్ జీపీఎస్ ట్రాకింగ్ చేయలేకపోతున్నారు. ఈ >>2

## లింకు డాక్యుమెంట్లు లేకుండానే

# అమరావతి రైతులకు రుణాలు

**కేంద్రమంత్రి పెమ్మసాని**



**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు 30 ఏళ్ళ పాటు లింక్ డాక్యుమెంట్‌లు అడగకుండా రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు అంగీకరించారని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. రిటర్నబుల్ ప్లాట్లకు సంబంధించి సీఆర్‌డీఏ ఇచ్చే డాక్యుమెంట్ ఆధారంగానే రుణాలు ఇచ్చేందుకు సమ్మతించారని పేర్కొన్నారు. రాజధాని రైతుల సమస్యలపై ప్రభుత్వం ఏర్పాటు చేసి త్రిసభ్య కమిటీ సభ్యులైన పెమ్మసాని చంద్రశేఖర్,ఎంఎల్ఏ తాడికొండ శ్రవణ్‌కుమార్,సీఆర్‌డీఏ కార్యాలయంలో సమావేశమై దాదాపు 3 గంటల పాటు వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం మీడియాలో మాట్లాడిన పెమ్మసాని భేటీలో చర్చించిన విషయాలను మీడియాకు వెల్లడించారు. భూవి వాదాలకు సంబంధించిన అంశాలను త్వరలోనే ఒక కొలిక్కి తీసుకొస్తామన్నారు. రాజధాని నిర్మాణ పనుల్లో అమరావతి ప్రాంతానికి చెందిన దాదాపు 10 వేల మందికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జరీలు భూముల సమస్యపై సర్వే పూర్తి చేశామని,కమిటీ నివేదిక ఆధారంగా జరీబు రైతులకు న్యాయం చేస్తామన్నారు.లంకభూములు రిజిస్ట్రేషన్‌కు 277 మంది నమోదు చేసుకోవాల్సి ఉందని, వారంతా త్వరగా ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. అసైన్ట్ భూముల నా య్యయ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

## ఐదుగురు ఐఎఎస్‌లకు

# ప్రభుత్వ కార్యదర్శులుగా పదోన్నతి

**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 2010 బ్యాచ్‌కు చెందిన ఐదుగురు ఐఎఎస్ అధికారులను ప్రభుత్వ కార్యదర్శులుగా పదోన్నతి కల్పించింది.సూపర్ టైమ్ స్కేల్ (పే మ్యాట్రిక్స్ లెవల్-14)కు, క్యాడర్‌కు సమానంగా, 2026 జనవరి 1నుండి అమలులోకి వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. ప్రభుత్వ కార్యదర్శులు గా పదోన్నతి పొందిన అధికారులలో చదలవాడ నాగరాణి, డా. నారాయణ భరత్ గుప్తా, అమ్రపాలి కటా, జె.నివాస్, గంధం చంద్రుడు ఉన్నారు. పదోన్నతుల అనంతరం డా.నారాయణ భరత్ గుప్తాను అదే పదవిలో కొనసాగిస్తూ కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్, ఆర్‌యూఎస్ఏ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా కొనసాగిస్తున్నారు. అమ్రపాలి కటా ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా >>2

మీ ప్రియమయిన వారి చిరునవ్వులకు భరోసా
ప్లస్ రక్షణ



ఎల్ఐసి వారి ప్రొటెక్షన్ ప్లస్
సమర్పిస్తున్నాము
ముఖ్య విశిష్టతలు:
- మీ అవసరాలకు తగిన అనేక పెట్టుబడి ఫండ్ ఎంపికలు
- టాప్ అప్ ప్రీమియం చెల్లింపులతో మీ రిస్క్ కవర్‌ని పెంచుకోండి
- వయస్సు మరియు పాలసీ వ్యవధి ప్రకారం అత్యధిక బీమా మొత్తం ఎంచుకునే సదుపాయం
- 5 సంవత్సరాల తరువాత పాక్షిక ఉపసంహరణలు అనుమతించబడతాయి

ఒక నాన్-పార్, లింక్డ్, లైఫ్, ఇండివిడ్యువల్, సేవింగ్స్ ప్లాన్
ప్లాన్ నం.: 886 యుఐఎన్ నం.: 512L361V01
ఆన్‌లైన్‌లో కూడా లభిస్తోంది
మా వాట్సాప్ నం. 8976862090 'Hi' చెప్పండి
వివరాల కొరకు, మీ ఏజెంట్‌ని/సమీపంలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి/ www.licindia.inని సందర్శించండి.
డౌన్‌లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ LIC digital
సందర్శించండి: licindia.in
కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827
మమ్మల్ని ఫాలో అవ్వండి: LIC India Forever | IRDAI Regn No.: 512
LIC లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతి క్షణం మీకు తోడుగా
LIC/P1/2025-26/20/Tel

నకిలీ ఫోన్ కాల్స్ మరియు కాల్పనిక/కపట ప్రతిపాదనలకు లొంగకుండా జాగ్రత్తపడండి. ఐఆర్‌డిఎఐ లేదా దాని అధికారులు బీమా పాలసీలు విక్రయించడం, బోనస్ ప్రకటించడం లేదా ప్రీమియంలు పెట్టుబడిపెట్టడం, మొత్తాలను రిఫండ్ చేయడం లాంటి పనులు వేటినీ చేయరు. ఇలాంటి ఫోన్ కాల్స్‌ని అందుకునే ప్రజలను పోలీసులకు ఫిర్యాదు చేయవలసిందిగా కోరడమైనది. నష్టాంశాలు, నియమ నిబంధనలపై మరిన్ని వివరాల కొరకు, దయచేసి పాలసీ విక్రయాన్ని ముగించే ముందు అమ్మకాల బ్రోచర్‌ని జాగ్రత్తగా చదవండి.
లింక్డ్ ఇన్సూరెన్స్ ప్రోడక్ట్‌లు సంప్రదాయ బీమా ప్రోడక్ట్‌ల కంటే భిన్నంగా ఉంటాయి మరియు నష్టాంశాలకు లోబడి ఉంటాయి.
లింక్డ్ ఇన్సూరెన్స్ పాలసీల్లో చెల్లించిన ప్రీమియం క్యాపిటల్ మార్కెట్‌లతో మరియు బహిరంగంగా లభిస్తున్న ఇండెక్స్‌తో ముడిపడివున్న పెట్టుబడి రిస్కులకు లోబడి ఉంటుంది. ఫండ్ పనితీరు మరియు క్యాపిటల్ మార్కెట్‌లతో మరియు బహిరంగంగా లభిస్తున్న ఇండెక్స్‌ని ప్రభావితం చేస్తున్న అంశాలపై ఆధారపడి యూనిట్‌ల ఎన్ఏవిలు పెరగవచ్చు లేదా తగ్గవచ్చు మరియు ఇన్‌ష్యూర్డ్ (అతను/ఆమె) తన నిర్ణయాలకు తానే బాధ్యత వహించవలసి ఉంటుంది.
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనేది జీవిత బీమా కంపెనీ పేరు మాత్రమే మరియు ప్రొటెక్షన్ ప్లస్ అనేది లింక్డ్ ఇన్సూరెన్స్ కాంట్రాక్టు పేరు మాత్రమే మరియు కాంట్రాక్టు నాణ్యతను, దాని వృద్ధి అవకాశాలను లేదా రాబడులను ఏ విధంగానూ సూచించడం లేదు.
సంబంధిత నష్టాలు మరియు వర్తించే ఛార్జీలను దయచేసి మీ బీమా ఏజెంట్ లేదా మధ్యవర్తి నుండి లేదా బీమా కంపెనీ జారీ చేసిన పాలసీ పత్రం నుండి తెలుసుకోండి.
ఈ కాంట్రాక్టు కింద అందించబడుతున్న వివిధ ఫండ్‌లు ఆయా ఫండ్‌ల పేర్లు మాత్రమే మరియు ఈ ప్లాన్‌ల నాణ్యతను, వాటి వృద్ధి అవకాశాలను మరియు రాబడులను ఏ విధంగానూ సూచించడం లేదు.




శనివారం హైదరాబాద్‌లో సీఎం చంద్రబాబుకు జ్ఞాపిక అందజేస్తున్న నారా భువనేశ్వరి తదితరులు

# నా చొరవ వల్లే ఉన్నత విద్యకు కేరాఫ్ అడ్రస్‌గా హైదరాబాద్

## ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్స్ చిన్న మొక్క నుంచి పెద్ద వృక్షంగా మారింది

### సంస్థ వార్షికోత్సవంలో సీఎం చంద్రబాబునాయుడు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్27:** పేద పిల్లలకు అండగా ఉండాలనే ఎన్టీఆర్ ట్రస్ట్ స్థాపించామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. గండిపేటలో నిర్వహించిన ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ వార్షికోత్సవంలో సీఎం మాట్లాడారు. "గండిపేటకు వస్తే నాకు చాలా ఆనందంగా ఉంటుంది. ఒకప్పుడు పార్టీ కార్యాలయం ఇక్కడ ఉండేది. ఒకప్పుడు రాజకీయ నేతలకు శిక్షణ ఇచ్చే కేంద్రం ఇది. ఇప్పుడు అదే స్థలంలో పిల్లలకు చదువు నేర్పుతున్నారు. రకరకాల కారణాల వల్ల వారాలను కోల్పోయిన పిల్లలు అనాథలుగా మారేవారు. ఆ పిల్లలకు పెద్ద దిక్కుగా ఉండాలనే ఈ విద్యాసంస్థలకు శ్రీకారం చుట్టాం. ఆ నాడు నాటిన చిన్న మొక్క.. ఇవాళ పెద్ద వృక్షంగా తయారైంది. ఈ విద్యాసంస్థను సమర్థంగా నిర్వహిస్తున్న ఘనత భువనేశ్వరిదేనని అభినందించారు. గ్రూప్1 పోస్టులకు ఇక్కడి నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఐఐటీలు, ఎన్ఐటీల్లో 29 మంది సీట్లు సంపాదించారు అని చెప్పారు. ఇప్పుడు చాలా చోట్ల 1,641 మంది పిల్లలు చదువుతున్నారు. చిన్న పాఠశాల నుంచి ఇంటర్, డిగ్రీ కాలేజీ వరకూ ఈ సంస్థ ఎదిగిందని పేర్కొన్నారు. నా చొరవ వల్లే ఉన్నతవిద్యకు కేరాఫ్ అడ్రస్‌గా హైదరాబాద్ మారిందన్నారు. 'రాజకీయాల ద్వారా కాకుండా వ్యవసాయం, వ్యాపారం ద్వారా సంపాదించాలనే హెరిటేజ్ పెట్టాం. మొదట్లో హెరిటేజ్ బాధ్యతలు తీసుకునేందుకు భువనేశ్వరి ఒప్పుకోలేదు. తర్వాత హెరిటేజ్‌ను సమర్థంగా నిర్వహించే స్థాయికి ఆమె చేరారు' అని చెప్పారు. 'ఆరోజు హైటెక్ సిటీ కట్టి ఐటీని ప్రోత్సహించాం. ఈరోజు మళ్లీ డేటా సెంటర్, ఏఐ, క్వాంటమ్ వ్యాలీ,క్వాంటమ్ కంప్యూటర్స్, గ్రీన్ ఎనర్జీ, సెమీ కండక్టర్, డ్రోన్ టెక్నాలజీ, స్పేస్ టెక్నాలజీ హబ్‌గా ఏపీని తయారు చేయాలని నెక్స్ట్ జెనరేషన్‌కు వెళ్లాం. టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్నాం' చంద్రబాబు అన్నారు. 'మన సంస్కృతి సంప్రదాయాలను ఎప్పుడూ మరిచి పోవద్దు.ఆధునాతన విధానాల్ని అందిపుచ్చుకోవాలి విలువలను కాపాడుకోవాలి. విద్యార్థులందరూ లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి. టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి.ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయి.ఒకేషనల్ కోర్సులు చేపట్టండి...నిరంతరం నేర్చుకునే అంశంపై ఫోకస్ పెట్టండి.విద్యార్థులు కెరీర్ మీద దృష్టి పెట్టాలి.విద్యతో పేదరికాన్ని జయించవచ్చు, అప్పుడు సంపద ఆటోమేటిగ్గా వస్తుంది ప్రాణత్యాగాలు చేసిన కార్యకర్తల కుటుంబాల పిల్లలకు ఈ విద్యా సంస్థల ద్వారా విద్యను అందిస్తున్నాం. దేశం మెచ్చే విధంగా విద్యా సంస్థలను రన్ చేయాలి. విద్యార్థులు చక్కగా చదువుకుని సమాజంలో గుర్తింపు దక్కించుకోవాలి, ఎన్టీఆర్ విద్యా సంస్థలకు విద్యార్థులే బ్రాండ్ అని ఏపీ సీఎం పేర్కొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవాలను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరిప్రారంభించారు. తర్వాత యాన్యువల్ రిపోర్టును ఎన్టీఆర్ విద్యా సంస్థలకు చెందిన స్కూల్, కాలేజీ ప్రిన్సిపాల్స్ జోజి రెడ్డి, రామారావు సమర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి మాట్లాడుతూ ఆశలకు అనుగుణంగా వారి భవిష్యత్తును రూపుదిద్దుతున్నాం.మానవ సేవే మాధవ సేవ అని ఎన్టీఆర్ నమ్మారు. దానికి అనుగుణంగానే ఎన్టీఆర్ ట్రస్ట్ పని చేస్తోందని చెప్పారు.ఎన్టీఆర్ ట్రస్ట్ నుంచి హెల్త్ కేర్ సర్వీసులు, తలసేమియా సెంటర్, ఎన్టీఆర్ సంజీవని క్లినిక్‌లు పని చేస్తున్నాయన్నారు.పేద, అనాథ పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నాం.సివిల్ సర్వీసెస్ అకాడమీ ద్వారా యూపీఎస్సీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారికి శిక్షణ ఇప్పిస్తున్నాం.ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు,ప్రకృతి వైపరీత్యాల్లో ఉన్నప్పుడు వారిని అన్ని విధాలా ఆదుకుంటున్నామన్నారు.స్త్రీశక్తి ద్వారా పేద మహిళలకు ఉపాధి కల్పిస్తున్నాం. ఎన్టీఆర్ సుజల ద్వారా రక్షిత తాగునీటిని సరఫరా చేస్తున్నాం. పేద జీవితాల్ని బాగుచేయాలి, విద్యార్థులను అండగా నిలిచేలా, కుటుంబాలను ఆదుకునేలా ఎన్టీఆర్ ట్రస్ట్ పని చేస్తోందన్నారు. ఇదే ఎన్టీఆర్‌కు మేం ఇచ్చే నివాళి.ఎన్టీఆర్ విద్యా సంస్థల ద్వారా చదువుకున్న వారు వివిధ ప్రాధాన్యత రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే టీచర్లు ఎన్టీఆర్ విద్యా సంస్థల్లో ఉన్నారు. బాహ్య ప్రపంచంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది... దానికి ఇక్కడే సంసిద్ధమవ్వాలని సూచించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో.. ఆయన చూపిన దారిలో ఎన్టీఆర్ విద్యా సంస్థలను, ఎన్టీఆర్ ట్రస్ట్‌ను నడుపుతున్నాం. విద్యార్థులే ఎన్టీఆర్ విద్యా సంస్థలకు అంబాసిడర్లు అని నారా భువనేశ్వరి తెలిపారు.

# గాంధీజీ పేరు తొలగింపు సహించం

## ఎంజిఎన్‌రేగా చట్టాన్ని రక్షించుకొంటాం: ఖర్గే, రాహుల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సమూలంగా మార్చివేసే 'పేదల కడుపు కొడుతున్న ఎన్డీయే సర్కారుకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళన నిర్వహించనున్నట్లు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే వెల్లడించారు. ఎంజిఎన్‌రేగా స్థానంలో ప్రభుత్వం వివిజి రామ్‌జి చట్టాన్ని తీసుకురావడం నిరసిస్తూ తీవ్రంగా దుయ్యబట్టారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పథకంలో గాంధీపేరును చెరిపివేయడం చూస్తుంటే బాపూజీని జాతిపిత గాంధీని అవమానించడమేనని అన్నారు. వర్కింగ్‌కమిటీ సమావేశంలోనే తాము దేశవ్యాప్తంగా విస్తృత ఆందోళన నిర్వహించాలని ప్రతిజ్ఞచేసినట్లు



చెప్పారు. ఎంఎన్‌రేగా స్కీంనే కేంద్ర బిందువుగాచేసుకుని ఈ ఆందోళన కొనసాగుతుందన్నారు. వచ్చేనెల ఐదవ తేదీనుంచి ఎంఎన్‌రేగా పై ప్రచారం జరుగుతుందని ఖర్గే వెల్లడించారు. ఎంఎన్‌రేగా చట్టాన్ని ఎలాంటిపరిస్థితుల్లో అయినా పరిరక్షించుకుంటాము, ఇది ఒక పథకం మాత్రమే కాదని, రాజ్యాంగం పనిహక్కులను ప్రసాదించిందని అన్నారు. అలాగే ఎంఎన్‌రేగాలో గాంధీ పేరును తొలగించడంపై ప్రజాస్వామ్య బద్ధంగానే తాము ఆందోళన చేస్తామన్నారు. ఎంఎన్‌రేగా రద్దుపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, ఎన్డీయే సర్కారు అందుకు మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. లోక్‌సభలో విపక్షనేత రాహుల్‌గాంధీ మాట్లాడుతూ కేంద్ర కేబినెట్‌లోని సంబంధిత మంత్రులను కూడా సంప్రదించకుండా ప్రధానిమోదీ ఎంఎన్‌రేగా చట్టాన్ని రద్దుచేసారని ఆరోపించారు. పనిహక్కు వ్యవస్థలకు ఇవుడువిఘాతం కలిగిస్తున్నారని ఈనిర్ణయాన్ని నేరుగా ప్రధానమంత్రి కార్యాలయమే తీసుకున్నదని తనకు చెప్పారని, కేబినెట్‌లో సంబంధిత మంత్రులను కూడా సంప్రదించలేదని తెలియవచ్చిందన్నారు. సుపరిపాలనా అనే పదమే హాస్యాస్పదం మారిపోయిందని, నరేంద్రమోదీ ఇష్టానికి అనుగుణంగా అన్నీ ఏకపక్షంగానే అమలవుతున్నాయని విమర్శించారు. ఖర్గేజీ చెప్పినట్టుగా దేశవ్యాప్తంగా ఈచట్టం రద్దును ఉద్యమరూపంలో వ్యతిరేకిస్తామన్నారు. మొత్తం ప్రతిపక్షం ఇందుకు కలిసివస్తుందన్న ధీమా ప్రకటించారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వాయనాడు ఎంపి ప్రియాంక గాంధీ మాట్లాడుతూ ఎలాంటిపరిస్థితులు ఎదురయినా మేం ఎంజిఎన్‌రేగా పథకాన్ని రక్షించుకుంటామని ఆ పథకం యథావిధిగా కొనసాగాల్సిందేనని పేర్కొన్నారు. గ్రామీణులకు పనిహక్కును రాజ్యాంగపరంగా కల్పించిన చట్టం రద్దుచేయడం ఎంతమాత్రం అంగీకరించేదిలేదన్నారు. జనవరి ఐదునుంచి సేవ్ ఎంఎన్‌రేగా ప్రచారాన్ని ప్రారంభించేందుకు పార్టీశ్రేణులు సిద్ధం కావాలని కోరారు.

# జిల్లాల పునర్విభజన

>> మండలాలుగా విభజించాలనే అభిప్రాయానికి వచ్చారు. మరోవైపు, అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్ ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. మునగపాకను అనకాపల్లి డివిజన్‌లోనూ, అచ్యుతాపురంను అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్‌లో చేర్చాలని సమావేశంలో నిర్ణయించారు. రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటుకానున్న పోలవరం జిల్లాలో ఎటువంటి మార్పు చేయలేదు...ప్రాథమిక నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్టుగా యధావిధిగా కొనసాగించాలని సీఎం సూచించారు.ప్రాథమిక నోటిఫికేషన్ మేరకు ఈ ప్రాంతాలు యధావిధిగానే.శ్రీకాకుళం జిల్లాలోని నందిగం మం డలాన్ని పలాస డివిజన్ నుంచి టెక్కలి డివిజన్‌కు మార్చడం,అనకాపల్లి జిల్లాలోని చీడికాడ మండలాన్ని నర్సీపట్నం డివిజన్ నుంచి అనకాపల్లి డివిజన్‌కు మార్చడం.కాకినాడ జిల్లాలోని సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దాపురం డివిజన్‌కు మార్చడం,అద్దంకి రెవెన్యూ డివిజన్‌లోని అద్దంకి, బల్లి కురవ, సంతమాగులూరు, జె. పంగులూరు, కొరిసపాడును ప్రకా శం జిల్లాలోకి మార్పు చేయడంకనిగిరి రెవెన్యూ డివిజన్‌లోని మర్రి పూడి, పొన్నలూరు మండలాల్ని కందుకూరు రెవెన్యూ డివిజన్‌లోకి మార్పు. **ప్రకాశం జిల్లాలో విలీనం** కందుకూరు డివిజన్‌లోని 5 మండలాలను ప్రకాశం జిల్లాకు మార్చడంతో పాటు,కందుకూరు డివిజన్‌లోని మిగిలిన రెండు మండలాలు అయిన వరికుంటపాడు, కొండాపురం మండలాలను కావలి డివిజన్‌లోకి మార్పు. పల మనేరు డివిజన్‌లోని బంగారుపాలెం మండలాన్ని చిత్తూరు డివిజన్‌కు మార్పు చిత్తూరు జిల్లా పల మనేరు రెవెన్యూ డివిజన్‌లోని చౌడేపల్లి, పుంగనూరును మదనపల్లి రెవెన్యూ డివిజన్‌కు మార్చడంచిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని సదుం, సోమలను మదనపల్లి జిల్లాలోని పీలేరు రెవెన్యూ డివిజన్‌కు మార్పుశ్రీ సత్య సాయి జిల్లాలో కొత్తగా మడకశిర రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకదిరి రెవెన్యూ డివిజన్‌లోని ఆమదగురు మండలాన్ని పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లో విలీనం.పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లోని గోరంట్ల మండలాన్ని పెనుకొండ రెవెన్యూ డివిజన్‌లో చేర్చాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ మార్పుచేర్పుల తర్వాత ఈ డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేయనుంది. సమీక్షా సమావేశంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, అనిత, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**రాజధాని రైతు దొండపాటి రామారావు కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు..**

ఎన్8 రహదారి విషయమై నిన్న తుళ్లూరు మండలం, మందడంలో రైతులతో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న సమయంలోనే దొండపాటి రామారావు అనే రైతు ఛాతీలో నొప్పి రావడంతో కుప్పకూలిపోయారు.అతన్ని ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందారు.ఈ క్రమంలో శనివారం దొండపాటి రామారావు కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించి సీఎం చంద్రబాబు పరామర్శించారు.వారికి ధైర్యం చెప్పారు.వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని వాగ్దానం చేసారు.రామారావు కుటుంబానికి అండగా ఉండా లని మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌కు సీఎం చంద్రబాబు సూచించారు.

# దుర్గగుడికి విద్యుత్ సరఫరా నిలిపివేత

## రూ.3.08 కోట్ల విద్యుత్తు బకాయిలు

### మంత్రి గొట్టిపాటి జోక్యంతో సమస్య పరిష్కారం



**విజయవాడ,డిసెంబరు 27.ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ దుర్గగుడికి విద్యుత్ బిల్లుల బకాయిలు రూ.3.08 కోట్లుగా ఉన్నాయంటూ ఏపీసీపీడీసీఎల్ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. 2023 ఫిబ్రవరి నుంచి బిల్లులు చెల్లించలేదని విద్యుత్ శాఖ చెబుతుండగా, బకాయిలపై పలుమార్లు నోటీసులు ఇచ్చినా స్పందన లేకపోవడంతో హెచ్‌టీ లైన్ నుంచి విద్యుత్‌ను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ చర్యపై దేవస్థానం భక్తుల మనోభావాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరింది. అయితే భక్తులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సేవలకు అంతరాయం లేకుండా జనరేటర్ల సాయంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు తెలిపింది. అలాగే తమ సోలార్ ప్లాంట్ ద్వారా ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను వినియోగిస్తున్నామని పేర్కొంటూ, నెట్ మీటరింగ్ కోసం విద్యుత్ శాఖను పలుమార్లు కోరినప్పటికీ సాంకేతిక కారణాలంటూ ఉత్పత్తి అయిన విద్యుత్‌ను ఏపీసీపీడీసీఎల్ నమోదు చేయలేదని దేవస్థానం ఆరోపించింది. విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని నిన్న సాయంత్రమే దుర్గగుడి ఈవోకు సమాచారం ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఎట్టకేలకు సోలార్‌ప్లాంట్ నుంచి ఉత్పత్తి అవుతోన్న విద్యుత్తును నున్నకు సమీపంలోని గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. దేవస్థానానికి సర్కిల్ 01 పరిధిలో ఒక హెచ్‌టీ , 10 ఎల్‌టీ సర్వీసులున్నాయి. ఈ సర్వీసుల ద్వారా విద్యుత్తు వినియోగిం చుకుం టున్నారు. ఈ సమస్యపై అధికారులు చర్చలు జరుపుతున్నారనీ, సాయంత్రంలోగా ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉందని దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం నుంచి తాజాగా ప్రకటన జారీ చేశారు. విజయవాడ దుర్గగుడికి విద్యుత్ సరఫరా నిలిపివేతపై మంత్రి గొట్టిపాటి తీవ్రంగా స్పందించారు. ఏపీసీపీడీసీఎల్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఎలాంటి తొందరపాటు చర్యలు వద్దని అధికారులను ఆదేశించారు. భక్తుల మనోభావాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విద్యుత్ బిల్లు బకాయిల సమస్యపై మాట్లాడి పరిష్కరించుకోవాలన్న మంత్రి సూచించారు. దాంతో సమస్య పరిష్కారమైంది,

# సత్వర అభివృద్ధి చర్యలు

>> యంత్రాల వినియోగాన్ని విస్తృతం చేయాలని, వ్యవసాయం శ్రీకాకుళం జిల్లాలో వృద్ధి చెందడం ద్వారా జిల్లా జీడీపీ పెరిగే అవకాశం ఉన్నట్లు స్పష్టం చేశారు. పొలంబడి కార్యక్రమం ప్రతి నియోజకవర్గంలో ఓ మండలం మోడల్ మండలంగా ఎంచుకుని రెండు వందల మంది రైతులతో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా పొలంబడి కార్యక్రమాన్ని విస్తరించాలని అధికారులను ఆదేశించారు. వరి కోతల సమయంలో ఉపయుక్తంగా ఉండే డ్రైన్ల నిర్వహణపై కూడా ప్రత్యేకంగా సమీక్షించారు.ఈ సందర్భంగా పలువురు సభ్యులు వ్యవసాయ సంబంధ సమస్యలను ప్రస్తావించారు.ఉపాధిహామీ పథకంపై సమీక్షిస్తూ గ్రామాల వారీగా నివేదిక కావాలని రామ్మోహన్‌నాయుడు కోరారు. చెల్లింపు జరగాల్సిన బిల్లులపై కూడా అధికారుల వివరణ అడిగి తెలుసుకున్నారు. జలజీవన్ మిషన్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయని, ప్రతి ఇంటికి కుళాయిని అందించే వరకూ అధికారులు అందరూ నిమగ్నమై ఉండాలని అన్నారు. ఆరోగ్య శాఖపై సమీక్షిస్తూ అనస్తీషియా వైద్యులు తక్కువగా అందుబాటులో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఎనీమియా రహిత జిల్లాగా శ్రీకాకుళంను తీర్చిదిద్దాలని కోరారు. విద్యాశాఖపై సమీక్షిస్తూ పీఎంశ్రీ పథకం జిల్లాలో అమలవుతున్న తీరును తెలుసుకున్నారు. పాఠశాలల వారీగా పీఎం శ్రీ పథకం అమలవుతున్న తీరును నివేదికల రూపంలో కావాలని కోరారు. అనంతరం మీడియాతో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు. కేంద్ర నిధుల వినియోగంతో జిల్లాను అభివృద్ధి పథకంలో పయనింపజేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాల నుంచి బయటకు తీసుకు రావడానికి ముఖ్యంత్రి చంద్రబాబునాయుడు విశేష పోరాటం చేసి ఇప్పుడు మళ్లీ పాలనను గాడిలో పెట్టారని కితాబు ఇచ్చారు. శ్రీకాకుళం నుంచి తూర్పుగోదావరి వరకూ తొమ్మిది జిల్లాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష ద్వారా జిల్లాలో వ్యవసాయ వృద్ధి, ఉపాధ్ధిఅవకాశాల సృష్టిపై ప్రత్యేకంగా సమీక్షించినట్లు తెలిపారు. రవాణా అవకాశాలు వృద్ధి చేయడం ద్వారా జిల్లా అన్నిరంగాల్లో ఉన్నత స్థానాలను చేరుకుంటుందని స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్, మూలపేట పోర్టుల ద్వారా ఉపాధి విప్లవం సృష్టిస్తున్నామని, దానికి తోడు నూతన జాతీయ రహదారి,కార్గో ఎయిర్‌పోర్ట్‌లను ఏర్పాటు చేయడం ద్వారా కొత్త సిక్కోలును చూస్తామని స్పష్టం చేశారు.ఈసమీక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు గొండుశంకర్, బగ్గు రమణమూర్తి, కలెక్టర్ స్వప్నిల్‌దినకర్, ఎస్పీ మహేశ్వరరెడ్డి,జిల్లాస్థాయి అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆస్తుల వివరాలు ఇవ్వకుంటే కఠిన చర్యలు

## ఆన్‌లైన్‌లో నమోదుకు జనవరి 31 డెడ్ లైన్

### ఐఎఎస్‌లకు కేంద్రం హెచ్చరిక

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** తాము విధించిన గడువు లోపల ఆస్తుల వివరాలు సమర్పించాల్సిందేనని కేంద్రం స్పష్టం చేసింది. లేకపోయినట్లయితే కఠిన చర్యలు తప్పవని ఐఏఎస్ అధికారులకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. నిర్దేశిత గడువు లోపల తమ ఆస్తుల వివరాలు సమర్పించాల్సిన బాధ్యత నిర్వర్తించాలని, తమ ఆదేశాలను సకాలంలో అమలు చేయకుంటే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తేల్చిచెప్పింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఐఏఎస్ అధికారులకు కేంద్రం నోటీసులు జారీ చేసింది. ప్రస్తుత 2025 క్యాలెండర్ సంవత్సరానికి సంబంధించి తప్పనిసరిగా వచ్చే జనవరి నెలాఖరు లోపు ఐఏఎస్ అధికారులు స్పారో సాఫ్ట్‌వేర్ ద్వారా తమ ఆస్తి వివరాలను ఆన్‌లైన్ మాడ్యూల్లో అందించాలని పేర్కొంది. ఇందుకు గాను ఈ నెల 23 న డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డిఒపిటి) విడుదల చేసిన సర్క్యులర్ పేర్కొన్న మార్గదర్శకాల ప్రకారం సమర్పించాలని సూచించింది. గడువు తర్వాత ఆన్లైన్ మాడ్యూల్ ఆటోమేటిక్‌గా మూసివేయ బడుతుందని తేల్చిచెప్పింది. కాగా ఐఏఎస్ అధికారులకు వారి స్థిర మరియు చరాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో అందించడానికి స్పారో అప్ పోర్టల్‌ను కేంద్రం రూపొందించింది. దీనికి సంబంధించి అన్ని రాష్ట్రాల ఐఏఎస్ అధికారులకు లాగిన్ మరియు పాస్‌వర్డ్ కూడా ఇవ్వబడింది. డిఒపిటి మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రాలోని అందరు ఐఏఎస్ అధికారులు ప్రతి సంవత్సరం జనవరి 1 మరియు 21 మధ్య వారి ఆస్తులకు సంబంధించిన లెక్కలు విధిగా ఇవ్వాల్సి ఉంటుంది. అలా చేయకపోతే, శాఖాపరమైన చర్యలు తీసుకోబడతాయి. అలాగే ప్రతి ఐఏఎస్ అధికారి ప్రతి సంవత్సరం ఏప్రిల్‌లో గత ఆర్థిక సంవత్సరానికి ఆన్‌లైన్‌లో స్వీయ అంచనాను ఇవ్వాలి. ఆ విధంగా వివరాలు ఇవ్వని అధికారులపై చర్యలు తీసుకునే హక్కు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగానికి ఉంటుంది. అటువంటి ఐఏఎస్ అధికారుల వార్షిక ఎంట్రీని నిలిపివేసే అవకాశాలు ఉన్నాయి. ఇది జరిగితే వారి ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లను కూడా ప్రభావితం అవుతాయి.

# ఘోర ప్రమాదం.. ముగ్గురు యువకులు మృతి

**ఏలూరు జిల్లా ప్రతినిధి, డిసెంబరు 27:** ఏలూరు జిల్లా భీమడోలు మండలం సూరప్పగూడెం ఫ్లైఓవర్ వద్ద శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం, అతివేగంతో ప్రయాణిస్తున్న బైక్ నియంత్రణ కోల్పోయి ఫ్లైఓవర్‌పై ప్రమాదానికి గురైనట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో మృతి చెందిన యువకులు ద్వారకా తిరుమల మరియు తిమ్మాపురం గ్రామాలకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

# కల్తీనెయ్యికేసులో సిట్ విచారణకు భూమన



**తిరుపతి,డిసెంబరు 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు కల్తీనెయ్యిసరఫరా చేసిన కేసులో శనివారం కీలక పరిణామం చోటుచేసుకుంది. గత రెండువారాలుగా స్తబ్ధుగా ఉంటున్న సిబిఐ సిట్ అధికారులు శనివారం టిటిడి మాజీఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని సిట్‌కార్యాలయంకు పిలిపించుకుని సుమారు రెండు న్నరగంటలపైగా పలు అంశాలపై విచారణ చేశారని తెలిసింది. 2023లో భూమన కరుణాకర్‌రెడ్డి టిటిడి ఛైర్మన్‌గా రెండవసారి బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆయన వైవి సుబ్బారెడ్డి ఛైర్మన్‌గా కొనసాగిన బోర్డులో సభ్యుడుగా కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో 2020-23మధ్యకాలం లో కల్తీనెయ్యి సరఫరా జరగడం, ఆ వివరాలు ఏమైనా తెలుసా?కల్తీనెయ్యి సరఫరా అయ్యిందని తెలిసినా ఎందుకు అడ్డుకోలేకపోయారు?దీనివెనుక ఎవరి ప్రమేయం ఉంది,అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారనే ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారనేది తెలుస్తోంది. నెయ్యికొనుగోలు టెండర్లు, నాణ్యత పరిశీలన తదితర అంశాలపై సిట్ అధికారులు అడిగిన ప్రశ్నలకు అప్పటి అధికారులే అంతా చూసుకోవడం జరిగిందనేది సమాధానంగా తెలిసింది. అంతేగాక తన హయాంలో కల్తీనెయ్యి అనేది రాలేదని,ఆపై నెయ్యిసరఫరాలో టెండర్లు అప్పటికే ఉన్నవాటినే కొనసాగించామనేది సమాచారం ఇచ్చారని తెలిసింది. సుదీర్ఘవిచారణఅనంతరంభూమన బయటకు వచ్చారు. ఇదిలా ఉండగా ఇప్పటికే మాజీఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఢిల్లీహైకోర్టు కల్తీనెయ్యి బాగోతం కేసులో కోర్టును ఆశ్రయించడం, ఆధారాలులేని వార్తలు రాస్తే విచారణ ఎదుర్కోవాల్సి వస్తుందని న్యాయవాది చెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం కీలకమైన మరో నేత భూమనను విచారణ చేయడం మాత్రం ప్రత్యేకత.

# ఇక కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు

>> వచ్చాయి. వెబ్‌ల్యాండ్‌లో ఉన్న వాటినే ముద్రించారు. చనిపోయిన రైతుల పేర్లతోనూ పుస్తకాలు వచ్చాయి. ఫోన్, ఆధార్ నంబర్లతో పాటు రైతుల పేర్లు, తల్లిదండ్రులు, భర్త పేర్లలోనూ అక్షర దోషాలు ఉన్నాయి. కొన్ని నియోజకవర్గాల్లో అయితే పంపిణీ చేయాల్సిన మొత్తం పుస్తకాల్లో సగానికి పైగా తప్పులే ఉన్నట్లు ప్రజాప్రతినిధులు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఆయన వెంటనే స్పందించి తప్పులు గుర్తించి సరిదిద్దాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రభుత్వం వీటిపైనా అధికారులకు దిశానిర్దేశం చేసింది.లబ్దిదారుల ఆధార్, ఇతర వివరాల్ని పరిశీలించి పుస్తకాల్లోని తప్పుల్ని అక్కడికక్కడే సరిదిద్దేలా తహసీల్దార్లకు ఆదేశాలు ఇచ్చారు.. ఎల్పీ (ల్యాండ్ పార్సెల్), విస్తీర్ణం, చనిపోయిన పట్టాదారుల స్థానంలో వారసులకు పంపిణీకి సంబంధించిన ప్రక్రియ నిర్దేశిత సమయంలో పూర్తి చేసేలా చూడాలనని స్పష్టం చేసింది. గతంలో రెవెన్యూ రికార్డులను వెబ్ల్యాం డ్‌లోకి నమోదు చేసే సమయంలో రైతులకు ఒక పత్రం ఇచ్చారు. అందులో భూ యజమానుల పేర్లు, సర్వే నంబరు, సబ్ డివిజన్, విస్తీర్ణం, ఎలా సంక్రమించింది? భూ స్వభావం తదితర వివరాలు అన్నింటిని ముద్రించారు. తప్పులు ఉంటే సరిచేసి ఇవ్వాలని కోరారు. పత్రాలపై రైతుల సంతకాలు తీసుకున్నాకే వెబ్‌ల్యాండ్‌లో రిజిస్ట్రేషన్ చేశారు. అయితే అధికారుల వద్ద ఉన్న రీసర్వే రికార్డులు, సమాచారం ప్రకారమే పట్టాదారు పాస్‌పుస్తకాలు ముద్రించారు. అందుకే పెద్ద ఎత్తున తప్పులు దొర్లాయని అధికారులు అంటున్నారు.గ్రామసభల్లో ఎటువంటి తప్పులున్నా అక్కడిక్కడ సరిచేసి ఇస్తామని.ఇప్పటికే అనేక పాస్‌పుస్తకాలల్లో తప్పులను దిద్దామని వివరించారు.

# ఐదుగురు ఐఎఎస్‌లకు ప్రభుత్వ కార్యదర్శులుగా పదోన్నతి

>> కొనసాగనున్నారు. గంధం చంద్రుడిని కార్మిక శాఖ కమిషనర్‌గా నియమిస్తూ, పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఎం.వి. శేషగిరి బాబును రిలీవ్ చేశారు. చదలవాడ నాగరాణి పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌గా అదే పదవిలో కొనసాగనున్నారు. అవసరమైన చోట్ల పోస్టుల సృష్టి, అప్‌గ్రేడేషన్, క్యాడర్ సమానత్వానికి సంబంధించిన ఉత్తర్వులు వేరుగా జారీ చేస్తామని ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పేర్కొన్నారు.

# స్త్రీశక్తి బస్సుల్లో కండక్టర్లకు పవర్ బ్యాంకులు

>> రెండింటికీ కలిపి వినియోగిస్తూ బ్యాటరీ ఛార్జింగ్ త్వరగా అయిపోతోంది. దీంతో జీపీఎస్ ట్రాకింగ్ కూడా ఉండేలా చూసేందుకు 20 వేల ఎంఏహెచ్ సామర్థ్యంతో ఉన్న 17,880 పవర్ బ్యాంక్స్‌కొని, కండక్టర్లకు అందచేయాలని నిర్ణయిం్చారు. గుంటూరు-1డిపోలో వీటిని ప్రయోగాత్మకంగా అమలు చేయగా,ఆ బ్యాటరీ బ్యాకప్ బాగున్నట్లు గుర్తించారు. దీంతో అన్ని డిపోల్లోని స్త్రీశక్తి పథకం అమలవుతున్న బస్సుల్లో కండక్టర్లకు ఈ వవర్ బ్యాంకులు ఇవ్వనున్నారు.

### ప్రపంచ తెలుగు మహా సభలకు

# సిఎం చంద్రబాబు: గజల్ శ్రీనివాస్



**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 3 వ ప్రపంచ తెలుగు మహా సభలకు సీఎం చంద్ర బాబు హాజరవు తున్నారు. గుంటూరులో జనవరి నెల 3,4,5 తేదిల్లో శ్రీసత్యసాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణంలో జరుగనున్నాయి.ఈ సభలో భాగంగా మూడవరోజు జనవరి 5వ తేదీ సా యంత్రం5 గంటలకు జరిగే సమాపనోత్సవానికి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరు కానున్నట్లు పరిషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు. తెలుగు తెలుగు మహా సభల ప్రత్యేక సంచిక ఆంధ్ర మేవ జయతే, అలాగే 3 వ ప్రపంచ తెలుగు మహా సభల పోస్టల్ కవర్‌ను నారా చంద్ర బాబు నాయుడు విడుదల చేస్తారని సమన్వయ కర్తలు పి. రామచంద్ర రాజు, వాసిరెడ్డి విద్యా సాగర్ లు తెలిపారు.

## అయోధ్యకు సిఎం చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్27:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు ఆదివారం అయోధ్యలో పర్యటించనున్నారు. శ్రీరామ జన్మభూమిలో కొలువుదీరిన బాలరాముడిని ఆయన దర్శించుకోనున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన ముఖ్యమంత్రి కార్యాలయం అధికారిక షెడ్యూల్‌ను విడుదల చేసింది.షెడ్యూల్ ప్రకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం ఉదయం 9 గంటలకు హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి ఉదయం 11 గంటలకు అయోధ్య చేరుకుంటారు.అనంతరం నేరుగా శ్రీరామ జన్మ భూమి కాంప్లెక్స్‌కు వెళతారు. ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 2:30గంటల వరకు, ఆయన ఆలయ ప్రాంగణంలోనే గడపనున్నారు.

## వారం - వర్జ్యం

**28-12-2025, ఆదివారం**
**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,**
**పుష్యమాసం, దక్షిణాయణం**
**హేమంత ఋతువు, శుక్లపక్షం**
అష్టమి ఉ.11.56, మూల కార్తె
ఉత్తరభాద్ర ఉ.8.41, రేవతి ఉ.7.41
వర్జ్యం : రా.8.11-9.42
దు.సా.4.11-4.56
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. వస్తులాభం.సోదరుల కలయిక.

**వృషభం:** ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అవకాశాలు లభిస్తాయి. శత్రువులు సైతం మిత్రులుగా మారతారు.సభలలో పాల్గుంటారు.

**మిథునం:** మాటల చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టుకొనే పనులు పూర్తిచేస్తారు. వస్త్రాలు కొనుగోలు.

**కర్కాటకం:** సంతాన విషయమై ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తారు. క్రమశిక్షణను పాటించడం వలన లాభపడతారు.

**సింహం:** మీలోని ప్రతిభా పాటవాలు వెలుగుచూసే దిశగా ప్రయాణం సాగిస్తారు. సంఘసేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**కన్య:** ఒకానొక రహస్య సమాచారం తెలుసుకుంటారు. జీవిత భగస్వామితో చర్చలు జరిపి కొన్ని ముఖ్య నిర్ణయాలు చేస్తారు.

**తుల :** విధుల నిర్వహణలో, వ్యాపార రంగాలలో అభివృద్ధిని సాధిస్తారు. ఆరాధనలు, యాత్రలు సంభవము.

**వృశ్చికం:** దూరప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి.

**ధనుస్సు:** మాటపట్టింపులతో ఎంతో కాలంగా దూరమైన సన్నిహితులను కలుసుకుంటారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**మకరం:** ముఖ్యకార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. వస్త్రాలాభం.

**కుంభం:** సంఘంలోని పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. స్వల్పధన లాభం. వాహన సౌలభ్యం.

**మీనం:** చిన్ననాటి మిత్రుల నుండి కీలక సమాచారం తెలుసుకుంటారు. రాజకీయ పరపతి పెరుగుతుంది. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

28-12Pg3exHMNWJQE 3_28-12Pg3exHMNWJQE.qxd 27/Dec/25 10:14 PM Page 1



## ముగ్గురు పట్టణ ప్రణాళికాధికారుల సస్పెన్షన్ కొనసాగింపు

**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్త ప్రతినిధి:** గాజువాక ఎంఎల్ఏ పల్లా శ్రీనివాసరావుకు చెందిన వాణిజ్య సముదాయ భవనాన్ని అక్రమంగా కూల్చివేసిన ఘటనలో ముగ్గురు పట్టణ ప్రణాళిక అధికారలు సస్పెన్షన్‌ను కొనసాగిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. టౌన్ సర్వే నెంబరు 5/1,5/3లో నిర్మాణంలో భవనాన్ని నిబంధనలకు విరుద్దంగా,సంబంధిత పోర్టల్‌లో నోటీసు కూడా పెట్టకుండా 2021 ఏప్రిల్ 25న మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) అధ్వర్యంలో కూల్చివేశారు. ఎంఎల్ఏ ఫిర్యాదుపై విచారణ చేయించిన ప్రభుత్వం జీవీఎంసీ జోన్-6, డిప్యూటీ సిటీ ప్లానర్ (డిసీపీ),టి.నరేంద్రరెడ్డి, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ (టీపీఎస్) ఎస్.వరప్రసాద్,టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ (టీపీఓ) ఎస్.వినయ్‌ప్రసాద్‌ని ఇప్పటికే సస్పెండ్ చేసింది. దీనిపై తాజాగా సమీక్షించిన ప్రభుత్వం ముగ్గురు అధికారుల సస్పెన్షన్‌ను కొనసాగించాలని నిర్ణయించింది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

## రాజకీయాలు అడ్డం పెట్టుకుని రౌడీయిజం చేస్తున్నారు

### - హోం మంత్రి అనిత



**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కల్గించేందుకు వైకాపా నేతలు ఎంతకైనా దిగజారుతున్నారని మంత్రి అనిత విమర్శించారు. జంతు బలులు చేసి...ఉన్మాదుల్లా తయారవుతున్నారని మండిపడ్డారు. బహిరంగ ప్రదేశాల్లో జంతుబలి చేయడం నేరమని, వచ్చే ఎన్నికల్లో మేం గెలిస్తే మీ పరిస్థితి ఇదేంటూ నినాదాలు ఇవ్వడం దారుణమని అన్నారు. వైకాపా శ్రేణులు ఏం చేసినా ఆ పార్టీ నాయకుడు నోరు తెరచి తప్పని చెప్పడం లేదన్నారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.'రాజకీయాలను అడ్డం పెట్టుకుని రౌడీయిజం చేస్తున్నారు. జగన్ ఫ్లెక్సీలకు రక్తాభిషేకం చేయడం ఉన్మాదం కాదా? రాష్ట్రాభివృద్ధికి ఆటంకాలు కల్గించేందుకు కుట్రలు చేస్తున్నారు. చిన్న పిల్లల్ని కూడా సైకోలు,ఉన్మాదుల్లా తయారుచేస్తున్నారు. టీనేజ్ పిల్లల జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారు. రాజకీయ నేతల ఉద్దేశాలు కూడా పిల్లల తల్లిద ంర్రులు ఆలోచించాలి.ఆస్థి గురించి సొంత తల్లి,చెల్లిలిపై కేసులు పెట్టిన వారు మీ పిల్లల్ని రక్షిస్తారా? పిల్లలు రోడ్డుపైకి వచ్చి... నరుకుతాం.... చంపుతాం అంటు న్నారు. తమ పార్టీ నేతలు చేసింది తప్పని జగన్ చెప్పలేదా? వైకాపా అధికారంలో ఉన్నప్పుడు అనేక దారుణాలు జరిగాయి. అధికారం కోల్పోయినా మరో రకం దారుణాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని ఖండించలేదంటే జగన్ అసలు మనిషేనా' అని అనిత మండిపడ్డారు.

## విజయవాడలో విషాదం.. వృద్ధుడి ప్రాణాలు తీసిన చపాతీ ముక్క

**విజయవాడ, డిసెంబర్ 27:** చపాతీ ముక్క వృద్ధుడి ప్రాణాలు తీసింది...ఈ ఘటన విజయవాడ చిట్టినగర్‌లో జరిగింది. కెఎల్‌రావు నగర్‌కు చెందిన తోట ప్రసాద్ రోజు మాదిరిగా శుక్రవారం సాయంత్రం చపాతీ తినేందుకు రెడీ అయ్యారు. అయితే తినడం ప్రారంభించిన కొద్దిసేపటికే చిన్న చపాతీ ముక్క గొంతులో ఇరుక్కుంది. బయటకు తీసేందుకు ప్రసాద్ చాలా ప్రయత్నం చేశారు. ఇంతలో ఊపిరి తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కిందపడిపోయి గిలగిలా కొట్టుకుంటున్నారు. కుటుంబ సభ్యులు గమనించి నీళ్ళు తాగించారు. అయితే ఫలితం లేకపోవడంతో వెంటనే 108ని పిలిపించి ఆస్పత్రికి తరలించారు. ఈలోపే వృద్ధుడు తోట ప్రసాద్ మృతి చెందారు.వైద్యులు పరీక్షించి ప్రసాద్ చనిపోయారని తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు.

## గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి నిర్ణయం వాయిదా : మంత్రి నారాయణ

**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాత వార్తప్రతినిధి:**గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనను ప్రస్తుతానికి రాష్ట్ర ప్రభుత్వం పక్కన పెట్టింది. విజయవాడ,తిరుపతికి గ్రేటర్ హోదాకు సంబంధించి కొన్ని ఇబ్బందులు ఉన్నాయని పురపాలక శాఖ మంత్రి నారాయణ చెప్పారు. జనగణన పూర్తయ్యే వరకు డీ లిమిటేషన్ చేయకూడదని కేంద్రం ఆదేశాలున్నాయని, అందుకే ఈ ప్రక్రియను వాయిదా వేయాలన నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. 'జనగణనకు ముందు విలీనానికి ఇబ్బందులు ఉన్నాయని సిఎం చంద్రబాబు చెప్పారు. జన గణన పూర్తయిన తర్వాతే గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనపై నిర్ణయం ఉంటుంది' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారని మంత్రి నారాయణ తెలిపారు. రెండు నగరాలకు మహర్దశ ఉందన్నారు.విజయవాడ నగరాన్ని అద్భుతనగరంగా తీర్చిదిద్దేదిశలో ఇప్పటికే ఎన్నో నిధులు కేటాయింపుతో పాటు. పర్యాటక హంగులు కల్పించామన్నారు.



మీడియా సమావేశంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ

## మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ, భద్రత అవసరం

### - రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ

**విజయవాడ డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ, భద్రత అవసరమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ అన్నారు. రాజకీయ పార్టీలు, వృత్తి పరమైన సంస్థలలో "పోష్ చట్టం" అమలు అవసరం అనే అంశంపై మహిళా కమిషన్ కార్యాలయంలో న్యాయవాదుల సౌజన్యంతో అభిప్రాయ వ్యక్తీకరణ జరిగింది. అనంతరం నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ సుప్రీమ్ కోర్టు పని ప్రదేశాల్లో మహిళల రక్షణ, భద్రతపై అనేక తీర్పులు వెలువరించిందన్నారు. చట్టం అమలులో ఇంకా పూర్తి స్థాయి శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని అన్నారు. పని ప్రదేశంలో రక్షణ లేదనే భావన ఇప్పటికీ ఉందని, ఇది రాజకీయ పార్టీలలోనూ, బార్ అసోసియేషన్ లలోను, విద్యా సంస్థలు తదితర అన్ని ప్రదేశాల్లో అమలు జరగాలని చర్చించడం జరిగిందన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని చెప్పారు. అసంఘటిత రంగంలో పరిస్థితులు కూడా అంచనా వేయవచ్చున్నారు. చట్టాలను ఒక్కొక్కరు ఒక్కో విధంగా విశ్లేషణ చేయడం జరుగుతుందన్నారు. లైంగిక వేధింపులు పెరుగుతున్నాయని, అయినా కేసులు తక్కువ నమోదు అవుతున్నాయని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, బార్ అసోసియేషన్ లు కూడా వర్క్ ప్లేస్ గా వస్తుందని చెప్పారు. లైంగిక వేధింపులు పెరగటం, మహిళల రక్షణ, భద్రత అంశాలపై ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలలో పోష్ చట్టం అమలుపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. విద్యా సంస్థలలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్, విద్యార్థుల ఆత్మహత్యలు వంటి వాటి పట్ల ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళమని, విద్యా సంస్కరణలను ప్రభుత్వం చేపట్టి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో బాగా జరుగుతుందని అన్నారు. చిన్నతనం నుండే సరైన ఆలోచన కల్పించడం వలన లైంగిక వేధింపులు వంటి సమస్యలు ఉత్పన్నం కావని అభిప్రాయపడ్డారు. సామాజిక కళంకం కలుగుతుందనే ఆలోచనతో బయటకు చెప్పకుండా ఉండటం కూడా జరుగుతుందని చెప్పారు. కుటుంబాల్లో ఆలోచన విధానం మరాలన్నారు. సీనియర్ న్యాయవాది రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ లైంగిక వేధింపుల నివారణకు సుప్రీం కోర్టు కొన్ని మార్గదర్శకాలు ఇచ్చిందన్నారు. మహిళా చట్టాలు దుర్వినియోగం అవుతున్నాయనే నెపంతో ఆ చట్టాలను నిర్వీర్యం చేయకూడదన్నారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా చట్టాలను మార్పు చేసి అమలు చేయాలని అన్నారు. పని ప్రదేశం నిర్వచనం విస్తృతం చేయాలన్నారు. రాజకీయ పార్టీలు, క్యాంటీన్, బార్ అసోసియేషన్ లు, డిజిటల్ ప్లాట్ ఫామ్ లు తదితర అన్ని ప్రదేశాలు పని ప్రదేశంగా ఉంటుందని చెప్పారు. రాజకీయ పార్టీలు, బార్ అసోసియేషన్ లు ప్రజల కంటే దూర దృష్టి కలిగి ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు ఇప్పటికే పాటిస్తున్నాయని పేర్కొన్నారు. 20 శాతం మహిళలు న్యాయ వ్యవస్థ లో ఉన్నారని, క్రింద స్థాయి కోర్టులలో 50 శాతం వరకు ఉన్నారని తెలిపారు. పని ప్రదేశంలో మహిళలకు రక్షణపై విశ్వాసం కలిగించాలన్నారు. "చదువుకున్న వారమే, విజ్ఞాన వంతులమే" అయినా ఎందుకు వేధింపులు జరుగుతున్నాయి.

## మహిళా కమిషన్ చైర్మన్‌ను కలిసిన అయేషా మీరా తల్లిదండ్రులు

### - తమ కుమార్తె పేరుతో విద్యాసంస్థ, ట్రస్టు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిది** అయేషా మీరా హత్య కేసులో ఇప్పటికీ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ అయేషా మీరా తల్లిదండ్రులు శంషాద్ బేగం, బాషా మహిళా కమిషన్ చైర్మన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 2007 డిసెంబర్ 27న 19 సంవత్సరాల బీ.ఫార్మసీ విద్యార్థిని అయేషా మీరా అత్యంత దారుణంగా హత్యకు గురైంది. ఈ ఘటన జరిగి నేటికి 18 సంవత్సరాలు పూర్తయినా ఇప్పటివరకు అసలు నేరస్తులకు శిక్ష పడకపోవడం బాధాకరమని వారు తెలిపారు. సీబీఐ నివేదిక ప్రకారం కీలక సాక్షాలను ధ్వంసం చేసి, తప్పుడు దర్యాప్తు ద్వారా అమాయకుడైన పిడతల సత్యం బాబును కేసులో ఇరికించారని పేర్కొన్నారు. తొమ్మిది సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించిన అనంతరం సత్యం బాబు నిర్దోషిగా విడుదలై, సత్యమేవ జయతే అని లోకానికి చాటిచెప్పారని గుర్తు చేశారు. అయితే అమాయకుడు విడుదల కావడం సరిపోదని, అసలు నేరస్తులకు కఠిన శిక్ష పడాలని మహిళా సంఘాలు, హక్కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, అయేషా మీరా తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఈ న్యాయపోరాటం ఫలితంగా 2018లో ఉమ్మడి హైకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ దర్యాప్తు ప్రారంభమైందన్నారు. సీబీఐ దర్యాప్తులో రాజకీయ నాయకుల కుటుంబాలకు సంబంధించిన కీలక సాక్షాలు మాయం చేసినట్టు వెలుగులోకి వచ్చిందని, నేరస్తులను కాపాడేందుకు కొందరు అధికారులు ప్రయత్నించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే 2025 జూన్ 25న హైకోర్టులో సీబీఐ సమర్పించిన సీల్డ్ కవర్ నివేదిక తీవ్రంగా నిరాశపరిచిందని తెలిపారు. అప్పటి నుంచి న్యాయం కోసం ఎదురుచూస్తున్న తమకు ఇది తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు. అయేషా మీరా హత్య జరిగిన సమయంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నేతగా ఉన్నారని, ఆ సమయంలో తెలుగుదేశం పార్టీ అయేషా మీరా తల్లిదండ్రులకు అండగా నిలిచి రాష్ట్రవ్యాప్తంగా సభలు, ధర్నాలు, నిరసనలు నిర్వహించిందని గుర్తు చేశారు. అయేషా మీరా చనిపోయిన రోజును స్మరణ దినంగా ప్రకటించాలని, ఆమె పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేయాలని కూడా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు, హక్కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు పాల్గొని అయేషా మీరా కుటుంబానికి మద్దతు ప్రకటించాయి.

## భారీగా ప్రచార ఆర్భాటం!

### - తొలి మూడురోజులు తిరుమలలో భక్తుల్ని కట్టడి చేస్తాయా?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** యేడాదికి ఆఖరు రోజులు...కొత్తసంవత్సరంలో కలియుగ వైకుంఠ వాసుడి దివ్యమంగళస్వరూపాన్ని దర్శనం చేసుకుంటే అంతా శుభాలు కలుగుతాయనే ప్రగాఢ విశ్వాసం,దానికంటే ముందే డిసెంబర్ 30 వైకుంఠ ఏకాదశి, 31 వైకుంఠద్వాదశి ఘడియల్లో వైకుంఠవాకిలి ప్రవేశంతో మోక్షం కలుగుతుందనే భక్తకోటి ఆశలు. వైకుంఠద్వార దర్శనాలకు ముందుగానే మూడురోజులకు ఆన్‌లైన్‌లో జారీచేసిన 1.76లక్షలు టోకెన్లు అందుకున్న భక్తులకు మాత్రమే ఆలయం లోపలకు అనుమతినిస్తామని, లేకుంటే కొండపై ఉండవచ్చనేది టిటిడి వర్గాలు హోరెత్తిస్తున్న ప్రచారం. ఈ ప్రచారానికే లక్షలాదిరూపాయలు మంచినీళ్ళలా వ్యయం చేసేశారు. భారీ ఎత్తున ప్రచార ఆర్భాటాలు జోరుగా చేపట్టిన టిటిడి పాలకమండలి, అధికారులు ఎంతవరకు భక్తుల్ని చైతన్యంచేసి తిరుమలపైకి చేరుకుంటే కట్టడిచేయగలరనేది వీడని అంతర్మథనం భయం. పైగా తిరుమలేశుని ఆలయంలో పవిత్రమైన వైకుంఠవాకిలి దర్శనాలకు గోవిందమాలలు ధరించిన భక్తులతోబాటు తమిళనాడు,కర్నాటక, తెలుగురాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు ప్రతి ఏడాది రావడం పరిపాటి. 2021 సంవత్సరం వరకు కేవలం రెండురోజులు వైకుంఠవాకిలి తెరచి ఉంచి దర్శనాలు చేయించే సందర్భంలోనే లక్షలసంఖ్యలో భక్తులు కొండపైకి చేరుకుంటే ఔటర్‌రింగురోడ్డునుండి నారాయణగిరి ఉద్యావనాల షెడ్డుల మీదుగా వైకుంఠమ్ 2 క్యాకాంప్లెక్స్ ద్వారా 1.70లక్షల మంది వరకు భక్తులకు ప్రశాంతంగా, ప్రణాళికా బద్ధంగా మోక్షమార్గం దర్శనం చేయించేవారు. అదీ పూర్తిగా ఆ 48గంటలు టిటిడి అధికార గణం, జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు శ్రమిస్తే సకల సదుపాయాలతో చిన్నపాటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేసేవారు. గత నాలుగేళ్ళు తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీచేసిన అప్పటి టిటిడి పాలకమండలి, అధికారులు ఏరోజుకారోజు దర్శన టోకెన్లు ఉన్న భక్తులనే తిరుమలకు అనుమతించారు. పైగా టోకెన్‌లేని భక్తులను తిరుపతి అలిపిరి వద్ద కట్టడిచేయగలిగారు. అయితే ఈ ఏడాది జనవరిలో వైకుంఠవాకిలి దర్శనాలు చేయించేందుకు అదే విధానం అమలుచేసి చివరకు అటు టిటిడి వర్గాలు, ఇటు పోలీసువర్గాల క్షేత్రస్థాయి పర్యవేక్షణ కొరవడటంతో పెద్ద తప్పిదాలతో ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన ఘటన తెలిసిందే. ప్రస్తుతం పదిరోజుల వైకుంఠద్వార దర్శనం విధానం అమలుచేస్తుండటంతో భక్తులను కొండకు రమ్మని పిలుస్తున్నా ,అత్యంతపవిత్రమైన తొలిమూడురోజులు 30,31,జనవరి 1 మాత్రం ఆన్‌లైన్‌లో టోకెన్లు ఉన్న వారికి మాత్రమే ఆలయంలోనికి ప్రవేశం కల్పిస్తామని టిటిడి ప్రకటనలు సామాన్యభక్తుల్లో, మరీ ముఖ్యంగా స్థానిక భక్తుల్లో ఒకింత ఆశ్చర్యపరుస్తోంది. పైగా చేసిన అభిప్రాయ బేధాల పొరబాట్లకు వెరసి ఒకింత పెద్ద ఎత్తున లక్షలాదిరూపాయలు ఖర్చుచేసి అవగాహన లేని ప్రచార ఆర్భాటంతో టిటిడి వర్గాలుచేతులుదులుపుకునే ప్రయత్నం చేస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదనే విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇప్పటికే తిరుమలలో భక్తజనసంద్రం కొనసాగుతోంది. పైగా ఈ రద్దీ నెలాఖరు వరకు ఇలానే ఉంటుందనేది టిటిడి ఉద్యోగుల వాదన.




ఇ డిప్ టోకెన్ ఉన్న భక్తులకే దర్శనం అని జోరుగా ఫ్లెక్సీలు, ఆటోలకు పోస్టర్లు అంటించిన టిటిడి



విజయవాడలో మీడియా సమావేశంలో మాట్లాడిన జగ్గారెడ్డి

## రాష్ట్ర విభజన వద్దని చెప్పాను : జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన దురదృష్టకరమని కాంగ్రెస్ సీనియర్ నేత,పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.రాష్ట్ర విభజనపై సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియా సమావేశంలో మాట్లాడిన జగ్గారెడ్డి...తాను రాష్ట్ర విభజనను వ్యతిరేకించినట్లు పేర్కొన్నారు. అప్పుడు రాష్ట్ర విభజనకు చంద్రబాబు, జగన్ కూడ అనుకూల లేఖలు ఇచ్చారని గుర్తు చేశారు. ఇక విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై మాట్లాడుతూ...సిఎం చంద్రబాబునాయుడు, మాజీ సిఎం జగన్,పవన్ కళ్యాణ్ ప్రతి ఒక్కరూ ప్రధాని మోడీ ఆడమన్నట్లు ఆడుతున్నారని మండిపడ్డారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని మరోసారి గుర్తు చేశారు జగ్గారెడ్డి, పార్లమెంటులో మాకు 20 మంది ఎంపీలను ఇస్తే..స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపుతామని ధీమా వ్యక్తం చేశారు. ఏపీ ,టీజీ రాష్ట్రాలు కీలకంశాల్లో ఏకీభవంతో వ్యవహరించాలని,ఉభయ రాష్ట్రాలకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాబట్టుకోవాలన్నారు.

## గిరిజనుల కోసం అన్ని ఐటిడిఎలకు ట్రైకార్ ద్వారా రూ.13.70 కోట్లు విడుదల: మంత్రి సంధ్యారాణి



**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:**..గిరిజన రైతుల కోసం అన్ని ఐటిడీఏలకు ట్రైకార్ ద్వారా రూ.13.70 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు.ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేసారు.గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.తాజాగా మరల ఐటిడీఏ ద్వారా 90 సబ్సిడీ తో పరికరాలు మంజూరుచేసారన్నారు. గత జగన్ ప్రభుత్వం ట్రైకార్ రుణాలు ఆపి గిరిజనులకు అన్యాయం చేసిందన్నారు. గిరిజన కుటుంబాల జీవనోపాధి బలోపేతం కోసం ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాల అమలు చేస్తున్నామన్నారు.,.లబ్ధిదారులకు వ్యవసాయ జీవనోపాధి పరికరాల పంపిణీ ద్వారా రైతులకు మేల జరుగుతున్నారు. గిరిజన రైతులకు అందజేత రైతుల శ్రమ తగ్గించి ఉత్పాదకత పెంచేందుకు .ట్రాక్టర్లు మినీ ట్రాక్టర్ల.. మంజూరు చేస్తున్నామన్నారు. గిరిజనుల ఉత్పత్తులు మార్కెట్‌కి సులభంగా చేరేందుకు రవాణా కోసం ట్రక్కులు.అందజేస్తున్నామన్నారు. పంటలు మరియు నిల్వ సామగ్రి రక్షణ కోసం టారపాలిన్‌లు పంపిణీ జరుగుతుందన్నారు. వ్యవసాయ పనులు వేగంగా సాగేందుకు .ఆయిల్ ఇంజిన్లు మంజూరు చేసామన్నారు. గిరిజన కుటుంబాల అదనపు ఆదాయం కోసం పెద్ద ఎత్తున ..గోకులాలు.. మంజూరు చేసినట్లు తెలిపారు.

## కైలాసగిరి రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించిన ఇఒ

### శివరాత్రి లోపు పూర్తి చేయాలంటూ ఆదేశాలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలంటే అభివృద్ధి పనులు పరుగులు తీస్తాయి. యుద్ధ ప్రాతిపదికపై పనులు సాగుతాయి. గత ఏడాది శివరాత్రి సందర్భంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సూచనలతో ఆలయ ఇఒ డి.బాపిరెడ్డి అమలు చేసారు.

కాగా కొన్ని పెద్ద పనులు వివిధ కారణాలతో జాప్యం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఇటీవల శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఈ పనులకు సంబంధించి ఆలయ ఇఒ బాపిరెడ్డితో సమీక్షించారు. శివరాత్రి వస్తుంది కాబట్టి పనులు సత్వరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. దాంతో ఇఒ ఇంజనీరింగ్ అధికారులను పరుగులు తీయిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఆయన పలువ నులను పరిశీలించారు.

# తిరుమల సమాచారం

## 'వైకుంఠ' వాకిలి దర్శనాలకు విస్తృత ఏర్పాట్లు

### - నేటి నుండి ఎస్ఎస్‌డి టోకెన్లు రద్దు

### - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,డిసెంబర్ 27 ప్రభాతవార్తప్రతినిధి:** మరో 48 గంటల్లో తిరుమల ఆలయంలో ప్రారంభం కానున్న పదిరోజుల వైకుంఠ వాకిలి దర్శనాలకు విచ్చేసే భక్తలకు విస్తృత ఏర్పాట్లుచేపట్టినట్లు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లలో తాగునీటికొళాయిలు, నీళ్ళడ్రమ్ములు, అన్నప్రసాదం పంపిణీకి మొబైల్‌వ్యాన్ల సౌకర్యాలు కల్పించామన్నారు. భక్తుల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని క్యూలైన్లలో పలు మార్పులు చేపట్టామని తెలిపారు. క్యూలైన్లలో భక్తులు కూర్చునే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. వైకుంఠద్వార దర్శనాలకు తరలివచ్చే భక్తులకు కల్పించే సౌకర్యాలు, ఏర్పాట్లపై శనివారం మధ్యాహ్నం అన్ని విభాగాల అధికారులు ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ రాజేంద్ర, ఆరోగ్యవిభాగం డిప్యూటీ ఇఒ సోమన్నారాయణ, ఇఇ శ్రీనివాసులు, డిఇ చంద్రశేఖర్, ఐటి డిప్యూటీ జీఎం వెంకటేశ్వర్లునాయుడు,సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవితో కలసి శిలాతోరణం వద్దనుండి వైకుంఠమ్ 2 వరకు క్యూలైన్లను తనిఖీ చేశారు. వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేపట్టామన్నారు. క్యూలైన్లకు అనుసంధానంగా అదనపుమరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. భక్తుల కోసం టిటిడి అందుబాటులో ఉంచిన సదుపాయాలను వినియోగించుకునేందుకు వీలుగా వివిధ భాషల్లో సూచికబోర్డులను కూడా క్యూలైన్లలో,ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేశామన్నారు. భక్తులందరూ టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని సంయమనంతో స్వామివారిని దర్శించుకోవాలని ఆయన కోరారు. కాగా నేటి నుండి జనవరి 7వతేదీ వరకు ఎస్ఎస్‌డి టైమ్‌స్లాట్ టోకెన్లు రద్దు చేశామన్నారు. భక్తులు టిటిడికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇ డిప్ టోకెన్ పొందిన భక్తులు నిర్దేశిత సమయం ప్రకారం,ఆరోజుల్లోనే ,ఆయా ప్రాంతాల్లో క్యూలైన్ వద్దకు రావాలని ,క్యూలైన్‌ద్వారా వైకుంఠద్వార దర్శనం పొందడానికి ప్రణాళికను రూపొందించుకోవాలని కోరారు.

## అంతా మంచి జరగాలని వేడుకున్నా

### శ్రీవారి దర్శనంలో మాజీ గవర్నర్ నరసింహన్



**తిరుమల,డిసెంబర్ 27పభాత వార్తప్రతినిధి:** అదే భక్తిభావం...భగవంతునిపై తదేక ధ్యాస వెరసి సాంప్రదాయ దుస్తుల్లో కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని మాజీ గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ దంపతులు దర్శించుకున్నారు. ధనుర్మాసంలో ,నూతన ఆంగ్లసంవత్సరం ఆరంభానికి ముందు తిరుమలకు రావడం, స్వామివారిని దర్శించుకోవడం శుభకరమని, అంతా మంచిజరగాలని ఆకాంక్షించినట్లు నరసింహన్ తెలిపారు. శనివారం ఉదయం ఆయన కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం స్వామివారి నైవేద్యవిరామసమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు.తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కు ు తీర్చుకున్నారు. ఆలయంలోపల వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అది కారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమలలో ఏర్పాట్లు, దర్శన సౌకర్యం బావుందన్నారు.

## భగవంతుని ఆశీస్సులందుకున్నాం: ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 27పభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో శనివారం కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం కేంద్ర మంత్రి కృష్ణపాల్‌గురుజార్, డిఆర్‌డిఎ మాజీ డైరెక్టర్ సతీశ్‌రెడ్డి, క్రికెటర్ కిరణ్‌శర్మ, సినీనటుడు ఆకాశ్‌దాస్‌నాయక్‌లు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అదనపు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## స్వచ్ఛంద పరిశుభ్రతకు కోల్‌కతా ఐటిసి సిబ్బంది



**తిరుమల,డిసెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకొండను మరింత స్వచ్ఛతగా పరిశుభ్రంగా ఉంచడంలో తమవంతుగా స్వచ్ఛందంగా సేవచేసేందుకు కోల్‌కత్తా ఐటిసి కార్పొరేషన్ సిబ్బంది తిరుమలకు వచ్చారు. వందమంది కార్మికులు తిరుమలలో ఆలయం ముందు, మాఢ వీధులు, వైకుంఠం క్యూలైన్లలో స్వచ్ఛందంగా శుభ్రత చేస్తున్నారు.తిరుమల పరిశుభ్రతకు మారుపేరు. మరీ ఈ వందమంది సిబ్బందితో టిటిడికి సేవలందించి మరింత శుభ్రతను పాటించేలా, వైకుంఠ ద్వారదర్శనాల సమయంలో ఈ అదనపు సిబ్బంది సేవలు మరింతగా ఉపయోగకరంగా మారాయి.

## ఎర్రచందనం స్మగ్లర్ల మూలాలు కదిలించాం

### - 52మంది పరారీ స్మగ్లర్లనుపట్టుకున్నాం -1,872 ఎర్రచందనం దుంగలు స్వాధీనం - టాస్క్‌ఫోర్స్ చీఫ్ సుబ్బరాయుడు



**తిరుపతి,డిసెంబర్ 27ప్రభాత వార్తప్రతినిధి:** శేషాచలం అడవుల నుండి జాతీయ సంపద ఎర్రచందనం అక్రమరవాణా జరగకుండా పటిష్టవ్యూహంతో... పోలీసు,టాస్క్‌ఫోర్స్, అటవీశాఖ సిబ్బంది సమిష్టి కృషి అద్భుత ఫలితాలనిచ్చిందని తిరుపతి జిల్లా ఎస్పీ, టాస్క్‌ఫోర్స్ చీఫ్ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌కు పాల్పడే స్మగ్లర్ల మూలాలను కదిలించామని, పరారీలో ఉన్న 52మంది స్మగ్లర్లను పట్టుకోగలిగామని వెల్లడించారు. పటిష్టమైన నిఘాతో పలురకాలుగా కేసుల్లో, అక్రమంగా రవాణా చేస్తూ 1,872 ఎర్రచందనం దుంగలు, 35,476 కిలోల బరువున్నవి సీజ్‌చేయడం జరిగిందన్నారు. శనివారం తిరుపతి కపిలతీర్థంలోని ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో ఆ విభాగం ఎస్పీ శ్రీనివాసులు,అదనపు ఎస్పీ కులశేఖర్, సిసిఎఫ్ ఎస్.శెల్వం, డిఎఫ్ఒ వి.సాయిబాబా, ఫ్లయింగ్ స్క్వాడ్ డిఎఫ్ఒ రామకొండారెడ్డి, ఆర్ఎస్ఎఎస్‌టిఎఫ్ జె.కులశేఖర్, డిఎస్పీ వి.శ్రీనివాసరెడ్డి, షరీఫ్, ఎసిఎఫ్ శ్రీనివాస్‌తో కలసి ఎర్రచందనం అక్రమరవాణాకు తీసుకున్న చర్యలు గురించి వివరించారు. ఏడాది వార్షిక ప్రణాళికను వివరించారు. 2025లో ఎర్రచందనం పరిరక్షణ, సమర్థవంతమైన అమలు చర్యలు,అన్ని శాఖల మధ్య అంతర్‌రాష్ట్ర సమన్వయం,బలమైన గూడాచారి వ్యవస్థ కఠిన న్యాయ అనుసరణ ద్వారా ఎర్రచందనం స్మగ్లర్లను పట్టుకోగలిగామన్నారు. రికార్డుస్థాయిలో సీజ్‌లు,అరెస్టులు,వారెంట్ల అమలు,అత్యధిక శిక్షలు, పిడి యాక్టు నమోదు చేయడం జరిగిందన్నారు. 2025లో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు. కర్నాటకప్రాంతాల్లో భారీగా పట్టుబడిన ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంలో టాస్క్‌ఫోర్స్ అద్భుతమైన ప్రతిభ చూపిందని జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలు, ఆశయాల మేరకు శేషాచలంలో పూర్తిస్థాయిలో ఎర్రచందనం పరిరక్షణకు మరింతగా అంకితభావంతో పనితీరుసాగిస్తామని చెప్పారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు, దేశ వ్యాప్తంగా రబీ సీజను ముమ్మరంగా సాగుతోంది. ప్రస్తుత యాసంగి సీజనులో తెలంగాణ వ్యాప్తంగా 68.67 లక్షలఎకరాల్లో వివిధ పంటలను సాగు చేయనున్నారు. ఈ సీజనులో వరి 51.48 లక్షల ఎకరాల్లో వేస్తారని అంచనా. ఇందుకుగాను కేంద్రం 20.10 లక్షల టన్నుల ఎరువులు రాష్ట్రానికి కేటాయించింది. ఇందులో 10.25లక్షల టన్నుల యూరియా, 1.45 లక్షల టన్నుల డిఎపి, 7 లక్షల టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 65 వేల టన్నుల ఎమ్ఓపి,60వేల టన్నుల ఎస్ఎస్పి ఎరువులు ఉన్నాయి. ఇక సకాలంలో పంటలకు సరిపడ ఎరువులను సరఫరా చేయడం కేంద్రానికి భారంగా మారింది. పంటఅధికంగా దిగుబడి రావాలని ఎకరానికి రెండు బస్తాలు వినియోగించాల్సి ఉంటే నాలుగు బస్తాలు చల్లుతున్నారు. దీంతో వ్యవసాయ శాఖ భావించి నేరుగా బస్తాలు పంపిణీ చేయకుండా యాప్ ద్వారా బస్తాలు బుకింగ్ చేసుకుంటే ఇస్తామనే విధానం తీసుకొచ్చింది. అదే విధంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ ఒప్పందాల్లో భాగంగా దేశవ్యాప్తంగా రానున్న నాలుగైదు ఏళ్లలో యూరియా వాడకం తగ్గిస్తామని ఒప్పందం చేసుకుంది. దీంతో ఆయా రాష్ట్రాలు దశలవారీగా యూరియా వినియోగం తగ్గేలా ప్రయత్నాలు మొదలు పెట్టాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలోని ఆదిలాబాద్, జనగామ, మహబూబ్‌నగర్, నల్లగొండ, పెద్దపల్లి జిల్లాల్లో ప్రయోగాత్మకంగా వ్యవసాయ శాఖ యాప్ విధానాన్ని అమలు చేస్తోంది. అయితే నిరక్షరాస్యులు, స్మాట్ ఫోన్ లేనివారు, అవగాహన లేని పలువురు రైతులు యూరియా యాప్ తెలియక తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. యూరియా కోసం కొందరు స్మార్ట్ ఫోన్ కొంటున్నా, దాన్ని వినియోగించే సాంకేతిక పరిజ్ఞానం రెతులకు ఉండటం లేదు. ఒటిపి విధానంతో ఎక్కడ అక్రమాలు జరుగుతాయనేది సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు.

# రబీలోనూ యూరియా కష్టాలు!

**సిహెచ్ వి వి రఘుబాబు**

ప్రస్తుత రబీ (యాసంగి) పంటలు సాగు చేస్తున్న రైతులకు మళ్లీ యూరియా కష్టాలు మొదలయ్యాయి. కేంద్రం సకాలంలో, సరిపడా సరఫరా చేయకపోవడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికా లోపం, డిమాండ్ ఉన్న జిల్లాలకు కాకుండా, అవసరం లేని జిల్లాలకు సరఫరా చేయడం, అవసరం లేని రాష్ట్రాలకు కేటాయించిన యూరియా తదితర ఎరువుల విషయంలో కేంద్రంపై వత్తిడి తెచ్చి తెలంగాణకు తెప్పించుకోవడంలో కార్యాచరణ లేకపోవడం వంటి కారణాలతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. దీనికి తోడు రాష్ట్రానికి వచ్చిన తర్వాత జిల్లాల అవసరాలను బట్టి పంపించే బాధ్యత వ్యవసాయ శాఖపైఉంది. అలా కాకుండా మంత్రులు, ఎమ్మెల్యేలు బలాన్ని బట్టి తరలిస్తున్నారు. ఖరీఫ్ (వానాకాలం) పంటలు సాగు చేసిన రైతులకు యూరియా దొరకక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు యాసంగిలోనూ అవే పరిస్థితులు పునరావృతం అవుతున్నాయి. ఈ రబీ సీజన్‌లో 10.25 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కేటాయింపులు చేయాలని కేంద్రాన్ని ఇండెంట్ ఇచ్చింది. ఇప్పటివరకు 5 లక్షల మెట్రిక్ టన్నులు కూడా సరఫరా కాలేదు. రాష్ట్రానికి కేటాయించిన 10.40 లక్షల టన్నుల యూరియాలో 6 లక్షల టన్నులను అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లో నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున సరఫరా చేయాల్సిందిగా కేంద్రాన్ని రాష్ట్ర సర్కార్ కోరింది. కాని కేంద్రం మాత్రం కేటాయింపులకు అనుగుణంగా సరఫరా చేయడం లేదు. ఇటీవల వరకూ1.88 లక్షల టన్నుల యూరియా సరఫరా అయింది. అయితే యూరియా విషయంలో కేంద్రంపై వత్తిడి తేవడంలో రాష్ట్ర ప్రభుత్వం తగినంత శ్రద్ధ చూపడం లేదనే అభిప్రాయం రైతుల్లో ఉంది. ఇదే సమయంలో యూరియా వినియోగం రాష్ట్రంలో వ్యవసాయేతర వాటికి కూడా మళ్లిస్తున్నారు. ప్రధానంగా పారిశ్రామిక అవసరాలు డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్ (డిఇఎఫ్)ప్లాయ్యూడ్, పార్టికల్ బోర్డ్ వంటి వాటి తయారీలో యూరియా ముడి పదార్థంగా వాడడంతో దీనికి డిమాండ్ పెరుగుతోంది. అలాగే నల్లబజారు, అధిక ధరలు కూడా ఒక కారణం. సబ్సిడీ ధరల కంటే ఎక్కువకు అమ్మడానికి కొందరు డీలర్లు, సిండికేట్లు యూరియాను అక్రమంగా నిల్వ చేసి, పక్క రాష్ట్రాలకు లేదా పరిశ్రమలకు మళ్లిస్తున్నారు. దీనివల్ల రాష్ట్రంలో పంటలు పండిస్తున్న రైతులకు కొరత ఏర్పడుతుంది. దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో యూరియా వినియోగం అంతంత మాత్రంగానే ఉంటుంది. దక్షిణాది రాష్ట్రాలను పరిగణనలోకి తీసుకుంటే యూరియా వినియోగంలో తెలంగాణ రెండో స్థానంలో ఉంది. ఖరీఫ్‌లో యూరియా, డిఎపి,



ఎంఓపి, కాంప్లెక్స్,ఎస్ఎస్‌పిని అత్యధికంగా కర్ణాటక 26.75 లక్షల టన్నులు వినియోగిస్తుండగా, అందులో ఒక్కయూరియా 11.17 లక్షల టన్నులు ఉంది. కర్ణాటక తర్వాత రెండో స్థానంలో ఉన్న తెలంగాణలో ఒక సీజన్‌లో మొత్తం 23.75 లక్షల టన్నుల ఎరువులు వినియోగిస్తుండగా, అందులో 9.80లక్షల టన్నులు యూరియా ఉంది. అదే కేరళలో వినియోగించే యూరియా కేవలం 52 వేల టన్నులు మాత్రమే. ఇక ఆంధ్రప్రదేశ్‌లో 6.22 లక్షల టన్నులు, తమిళనాడులో 4.37లక్షల టన్నులు, పాండిచ్చేరిలో 6 వేల టన్నుల యూరియా వినియోగిస్తున్నారు. ఇలా దేశంలో సౌత్ జోన్‌లో 32.15 లక్షల టన్నులు, వెస్ట్‌లో 61.71 లక్షల టన్నులు, నార్త్‌లో 67.13 లక్షల టన్నులు, ఈస్ట్‌లో 22.42 లక్షల టన్నులు, నార్త్‌ఈస్ట్ జోన్‌లో 1.98 లక్షల టన్నుల యూరియా వినియోగం జరుగుతోంది. ఎరువుల పరంగా ఎంత కావాలనే దానిపై రాష్ట్రాల నుంచి ఇండెంట్ కేంద్రానికి వెళ్తుంది. దాని ప్రకారం కేంద్రం ప్రణాళిక రూపొందించి రాష్ట్రాలకు ఎరువులు సరఫరా చేస్తుంది. కొన్నిరాష్ట్రాల్లో యూరియా వినియోగం అంతంత మాత్రంగా ఉన్నా, వాటికి కేటాయింపులు జరపడం సర్వసాధారణం. కేంద్రం యూరియా కేటాయించిన సమయంలో తెలంగాణలో కొరత ఏర్పడినప్పుడు మిగులు రాష్ట్రాల నుండి మళ్లించేలా రాష్ట్ర సర్కార్ ప్రయత్నించాల్సి ఉంది. ఇందుకు వ్యవసాయ మంత్రితో సహా, ఆశాఖ అధికారులు కేంద్రంపై వత్తిడితేవాల్సి ఉండగా, ఆ దిశగా ప్రయత్నాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. కేంద్రానికి యూరియా కోసం లేఖలు రాయడం తప్ప వత్తిడి తేవడంలో తగినంత శ్రద్ధ చూపడం లేదు. గత రాష్ట్రప్రభుత్వ హయంలో మిగులు రాష్ట్రాల్లోని యూరియా తెలంగాణకు సరఫరా అయ్యేలా కేంద్రంపై పెద్ద ఎత్తున ఒత్తిడి తెచ్చిన సంఘటనలు ఉన్నాయి. అప్పటి వ్యవసాయ మంత్రి సైతం ఢిల్లీ మకాం వేసి యూరియా రాష్ట్రానికి సరఫరా చేసేలా ప్రయత్నాలు చేసి సఫలీకృతులయ్యారు. కాని ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు. కాగా యాసంగి రైతులకు యూరియా ఇబ్బందులు ఉండవని రాష్ట్ర వ్యవసాయ శాఖ చెబుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు అందు కు భిన్నంగా ఉన్నాయి. యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవాలని ప్రభుత్వం ప్రచారం చేసినా అది అందుబాటు లోకి రాకపోవడంతో చాలా చోట్ల మళ్లీ పాత పద్ధతి ద్వారానే సొసైటీల ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్నారు. దీంతో యాసంగి సాగు చేసిన రైతులు సొసైటీల వద్దకు వెళ్లినా నిల్వలు లేకపో వడంతో పొరుగునే ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లి బ్లాక్ మార్కెట్ లో కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. అయితే ఇక్కడి రైతుల అవసరాన్ని గమనించిన అక్కడి వ్యాపారులు ధర పెంచి మరీ విక్రయిస్తున్నారు. అదనంగా రూ.500 వెచ్చించి కొనుగోలు చేస్తుండడంతో రైతులపై ఆర్థిక పడుతోంది. మరోపక్క రాష్ట్రంలో యూరియా కోసం రైతులు ఆందోళన బాట పడుతున్నారు. రైతు దినోత్సవం రోజున కూడా రైతులు యూరియా కోసం రోడ్డెక్కాల్సిన పరిస్థితి నెలకొన్నది. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేటలోని రైతు వేదిక వద్ద రైతులు యూరియా కోసం అధికారులతో గొడవకు దిగారు. వరంగల్ జిల్లా నెక్కొండలోని సొసైటీ వద్ద రైతులు బారులు తీరారు. క్యూలో తోపులాట జరిగింది. హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో సొసైటీ వద్ద యాప్ నమోదు ఇబ్బందిగా మారడంతోఆధార్‌పై పంపిణీ చేశారు. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరులోని సగం మందికే పంపిణీ చేశారు. వరంగల్ జిల్లా సంగెం మండలం మొండ్రాయి రైతులువేదిక వద్ద రైతులు కూపన్ల కోసంఎదురుచూశారు. నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని గ్రోమోర్ కేంద్రం ఎదుట ప్రధాన రహదారిపై రైతులు ధర్నా చేపట్టారు. సిరిసిల్ల జిల్లా వీర్నపల్లిలోని పీఏసీఎస్ వద్ద రైతులు బారులు తీరారు. యూరియా లోడ్ వచ్చిందన్న విషయం తెలియడంతో చుట్టు పక్కల గ్రామాలకు చెందిన రైతులు వందలాదిగా ఉదయమే తరలివచ్చారు. 900బస్తాలు రాగా 350మందికి రెండు నుంచి ఐదు బస్తాల వరకు అందజేశారు. చాలామందికి అందకపోవడంతో అసహనం వ్యక్తంచేశారు. ఈ నెల 25న యూరియా పంపిణీలో జాప్యంపై రైతులు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆందోళన చేపట్టడంతో ఉద్రిక్తత నెలకొంది. మహబూబాబాద్–తొర్రూర్ ప్రధాన రహదారిని దిగ్బంధించి ట్రాఫిక్ పూర్తిగా స్థంభించింది. రాత్రి నుండి సహకార సంఘం వద్ద గుమిగూడి, యూరియా కోసం ఎదురు చూస్తున్నారు. పంపిణీపై స్పష్టత లేకపోవడంతో,వారు కార్యాలయం వెలుపల చలితో గడిపారు. తమవంతు గుర్తుగా తమ పాదరక్షలను క్యూలో ఉంచి, రాత్రంతా మంటలు వేసుకుని చలి తీవ్రతనుండి కాపాడుకునే ప్రయత్నం చేశారు. కామారెడ్డి జిల్లా కాచాపూర్‌లో యూరియా కొరత ఏర్పడింది. సొసైటీ గోదాంకు 444బస్తాల యూరియా వచ్చిందన్న సమాచారంతో రైతులు వేకువజాము నుంచే చెప్పులను క్యూలో పెట్టి నిల్చున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర వ్యవసాయ శాఖ యూరియా తదితర ఎరువులను కేటాయింపులకు మించి సాధించడంలో కేంద్రంపై పెద్ద ఎత్తున వత్తిడి తేవాల్సి ఉంది. ●

విశ్లేషణ

మహారాష్ట్ర

# ‘బాహుబలి’ ఎవరో!

**ఎ.వి.వి ప్రసాద్**

ఎన్నికలు వచ్చినపుడే పార్టీల అసలు స్వరూపాలు బయట పడతాయి. పార్టీల అసలు రంగు లేమిటో కూడా అప్పుడే తెలుస్తాయి. మహారాష్ట్రలో ఇప్పుడు కనిపిస్తున్న దృశ్యం అటువంటిదే. తాజాగా జరిగిన మునిసిపల్ కౌన్సిల్, నగర పంచాయతీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి విజయ కేతనం ఎగుర వేసింది. అదే సమయంలో విపక్ష మహావికాస్ అఘాడి ( ఎమ్వీఎ)కి చావు తప్పి కన్ను లొట్ట పోయినట్లయింది. మహాయుతి కూటమిలో బిజెపి ఎక్కువ ఆనందోత్సాహాల్లో తేలియాడుతోంది.ఇక తమను ఎదిరించే వారే లేరనీ, మిత్ర పక్షాలను ఓ పట్టు పట్టాలనీ భావించింది. మహాయుతిలో మరో రెండు ప్రధాన పక్షాలున్నాయి. మాజీ ముఖ్యమంత్రి షిండే నాయకత్వం లోని శివసేన, డిప్యూటీ సీఎం అజిత్ పవార్ నాయకత్వం లోని ఎన్సీపి. 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘన విజయం సాధించడంతో ఆ కూటమికి పట్ట పగ్గాలు లేకపోయాయి. అంతకు ముందు సిఎంగా ఉన్న షిండే డి.సిఎంగా ఉన్న ఫడ్నవిస్ స్థానాలు తారుమారై ఎన్నికల అనంతరం ఫడ్నవీస్ సిఎం అయ్యారు. వ్యూహచతురుడైన ఫడ్నవీస్ సారథ్యంలో ఇప్పుడు స్థానిక ఎన్నికలు కూడా విజయ ఢంకా మోగించాయి. అయితే సమస్యలు అక్కడి నుంచే మొదలయ్యాయి. అంతకు ముందు సిఎంగా అధికారం చెలాయించిన షిండే అసెంబ్లీ ఎన్నికల తర్వాత కలుగులో ఎలుకలా ఉండిపోవలసి వచ్చింది. తనకు మళ్లీ సిఎం సీటే కావాలని పట్టుపట్టినా నెరవేరకపోవడంతో మళ్లీ అవకాశం కోసం ఆయన ఎదురు చూస్తున్నారు. కూటమిలోని మరో మిత్రపక్షమైన అజిత్ ఎన్సీపి కూడా పెద్ద డిమాండ్లే చేసినా వాటికి భారీగానే కోతలు పడ్డాయి. తన కుమారునిపై గల అవినీతి ఆరోపణల కారణంగా అజిత్ బిజెపి చెప్పినట్లు వినవలసి వచ్చింది. కానీ షిండేతో పాటు అజిత్ లో కూడా ఇటీవల అసంతృప్తి సెగలు రగులుతున్నాయి. తాజాగా జరిగిన ఎన్నికల్లో మొత్తం 288 సీట్లలో బిజెపికి అత్యధికంగా 132, షిండే శివసేనకు 57, అజిత్ ఎన్సీపీకి 41 లభించాయి. అంటే మహాయుతికి మొత్తం అత్యధికంగా 235 సీట్లు దక్కాయి. అదే ఎన్నికల్లో ఎమ్వీఎలోని ఉద్ధవ్ శివసేనకు 20 సీట్లు మాత్రమే రాగా, కాంగ్రెస్‌కు 16, పవార్ ఎన్సీపీకి 10 సీట్లు మాత్రం లభించాయి. అంటే మహారాష్ట్రలో కూడా ప్రతిపక్షమన్నది సోదిలోకి లేకుండా పోయింది. తాజాగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మహాయుతి కూటమి మూడింట రెండు వంతుల మెజారిటీని కైవసం చేసుకుంది. బిజెపి సొంతంగా 207 సీట్లలో నెగ్గిందని సిఎం ఫడ్నవీస్ ప్రకటించారు. అధికార కూటమిలోషిండే శివసేన 53, అజిత్ ఎన్సీపి 37 చోట్ల గెలిచా యి. విపక్ష ఎమ్వీఎ 44 స్థానాలకు మాత్రమే పరిమితమైంది. అటు అసెంబ్లీ, ఇటు స్థానిక ఎన్నికల్లో అడ కత్తెరలో పోక చెక్కలా నలిగింది కాంగ్రెస్ ఒక్కటే. ఒకప్పుడు రాష్ట్రంలో చక్రం తిప్పిన కాంగ్రెస్ కు ఇప్పుడు వేళ్లమీద లెక్కించే స్థానాలు మాత్రమే రావడం ‘ఇండియా’ కూటమి లో ఆ పార్టీ స్థానమేమిటో తెలియజేస్తోంది. 2017లో జరిగిన స్థానిక ఎన్నికల కంటే బిజెపి పరిస్థితి రాష్ట్రంలో అనేక రెట్లు మెరుగుపడినట్లు అర్థమవుతుంది. అయితే జనవరి 15న జరగనున్న మునిసిపల్ కార్పొరేషన్ల ఎన్నికలే ఇప్పుడు మహాయుతికి కూడా సవాల్‌గా మారాయి.స్థానిక ఎన్నికల్లో తమ పరిస్థితి మెరుగుపడడంతో బృహన్ముంబయి కార్పొరేషన్ లోని 227 సీట్లలో బిజెపి స్వయంగా పోటీ చేయాలని నిర్ణయించడం కూటమిలోని మిత్ర పక్షాలలో కుంపట్లు రగిల్చింది. ముంబయి కార్పొరేషన్‌లో 50 సీట్లు మాత్రమే షిండే శివసేనకు ఇవ్వాలని బిజెపి నిర్ణయించడంతో షిండే సీట్ల పోరుబాటపట్టారు. ఒకదశలో తాము విడిగా అన్ని సీట్లకు పోటీ చేస్తామనే దశకు వచ్చారు. వివాదం ఊసర వెల్లి కాకముందే బిజెపి అధిష్ఠానం కలుగజేసు కొని షిండేకు ఇవ్వదలచిన సీట్లను 50 నుంచి 78కి పెంచింది. మరో శివసేన పక్షానికి నాయ కత్వం వహిస్తున్న ఉద్ధవ్ థాకరే సోదరుడైన రాజ్ థాకరేతో చేతులు కలపడంతో మహాయుతిలో కూడా అది ‘కదలిక’ తెచ్చింది. షిండే వెళ్లి ఉద్ధవ్‌తో చేతులు కలిపితే పరిస్థితి మళ్లీ తారుమారవుతుంది. రాష్ట్రప్రభుత్వంలో మార్పు లేకపోయి నా ముంబయి, పుణే వంటి పెద్ద కార్పొరేషన్‌లలో మహాయుతి జాతకం మారిపోతుంది. అలా జరగకూడదని భావించారేమో! చివరికి 78 సీట్లు షిండే శివసేనకు ఇవ్వడానికి బిజెపి అంగీకరించింది. ఒప్పందంలో భాగంగా మైనారిటీలు ఎక్కువగా ఉన్న సీట్లలో పోటీ చేయడానికి అజిత్ ఎన్సీపి అంగీకరించడంతో ఫడ్నవీస్ ప్రస్తుతానికి గట్టెక్కనట్లే కనిపిస్తున్నారు. అయితే షిండే, అజిత్ నుంచి మహాయుతికి ముందు ముందు ముప్పు తప్పకపోవచ్చు. ముంబయి సహా రాష్ట్రంలోని 29 కార్పొరేషన్లకు జనవరి 15న జరిగే ఎన్నికలు అన్ని పార్టీలకు కూడా చాలా కీలకం. తన నాయకత్వంలోని శివసేన కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించే లక్ష్యంతో ఉద్ధవ్ థాకరే కూడా ముందుకు కదులుతున్నారు. గతవారం రాజ్ థాకరేతో చేతులు కలపడం దానిలో భాగమే. దాదాపు 20 సంవత్సరాల తరువాత ఈ ‘అపూర్వ సహోదరులు’ ఇద్దరూ చేతులు కలపడంతో మహాయుతిలో కూడా వ్యూహాలు పదునెక్కాయి. స్థానిక ఎన్నికలను కూడా అసెంబ్లీ స్థాయిలో పార్టీలు ప్రతిష్టాత్మకంగా భావించడంతో ఊహించలేనంత ప్రాధాన్యం ఏర్పడుతోంది. ప్రచారం కూడా అసెంబ్లీ ఎన్నికలను మించి జరుగుతోంది. కొన్ని పార్టీలు ఓటర్లకు విదేశీయానం హామీని కూడా ఇస్తున్నాయి. అయితే చివరికి ఏం జరుగుతుందన్నది చూడాలి. తీవ్రమైన పోటీ ఉన్న ముంబయిలో అసలు ‘బాహుబలి ’ ఎవరో సంక్రాంతి తర్వాత తెలుతుంది. ●



ఫడ్నవీస్

విశ్లేషణ

బంగ్లాదేశ్

# బంగ్లాదేశ్ భవిష్యత్తు ‘ఆశాకిరణం’


**గన్ని మోహన్**

హింసతో అట్టుడుకుతున్న బంగ్లాదేశ్‌లో కేర్‌టేకర్ ప్రభుత్వం ఎట్టకేలకు ఎన్నికలను ప్రకటించడంతో ఇప్పుడు ఎన్నికలు స్వేచ్ఛగా జరుగుతాయా అన్న ప్రశ్న పక్కనపెడితే బంగ్లాదేశ్ ప్రజలకు ఆశాకిరణంగా ఒకే ఒక్క నాయకుడు కనిపిస్తున్నాడు. అదే మాజీ ప్రధాని బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ అధినేత్రి మాజీ ప్రధాని ఖలీదా జియా కుమారుడు తారిఖ్ రహమాన్. 17 ఏళ్లపాటు లండన్‌లోనే ఆశ్రయం పొందిన రెహమాన్ ఎట్టకేలకు స్వదేశానికి తిరిగి వచ్చాడు. అందరూ ఊహించినట్లుగానే అపూర్వస్వాగతం లభించింది. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటుకు తన వద్దప్రణాళికలున్నాయని, బంగ్లాదేశ్ ఎవరికీ మోకరిల్లదని, బంగ్లా బంగ్లాదేశ్‌గానే వర్ధిల్లుతుందని చెపుతున్నారు. బంగ్లాదేశ్ ప్రజలకు క్రౌన్ ప్రిన్స్‌గా పిలువబడే తారిక్ రహమాన్ మాజీ అధ్యక్షుడు జియావుర్ రెహమాన్ పెద్దకుమారుడు. బిఎన్పీలో సీనియర్ వైస్‌ఛైర్మన్ సీనియర్ జాయింట్ సెక్రటరీ వంటి పదవులు నిర్వహించిన తారిఖ్ ఇప్పుడు తల్లి ఖలీదా తీవ్ర అనారోగ్యంతో సతమతం అవుతుండటంతో పార్టీ బాధ్యతలు అన్నీ ఆయనే చూసుకుంటున్నారు. బంగ్లా విముక్తి యుద్ధంలో తారిక్‌ను ఆయన తల్లి ఖలీదా, ఇతర మొత్తం కుటుంబ సభ్యులందరితోను అరెస్టుచేసారు. యుద్ధఖైదీల్లో అతిపిన్న వయస్కుడిగా ఆనాడు తారిక్ పేరు పొందారు. బిఎన్‌పి జనరల్ సభ్యుడుగా కింది స్థాయిక కార్మి కులు, మద్దతుదారులను సమీకరించి హెచ్ఎం ఎర్షాద్ ప్రభుత్వాన్ని కూల్చడంలో కీలకంగా కొన సాగారు. 1991లో ఖలీదా బంగ్లాదేశ్‌కు మొదటి మహిళా ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు తారిక్ దేశవ్యాప్త ప్రచారం నిర్వహించి పార్టీని మరింత చైతన్యపరిచాడు. అవామీలీగ్ ర్యాలీలో గ్రెనేడ్ దాడి జరిగిన సంఘటనలో తారిఖ్ పేరు తెరపైకి వచ్చింది. తదనంతర పరిణామాల్లో సైనిక మద్దతుతో ఏర్పడిన ప్రభుత్వంలో అవినీతి వ్యతిరేక చర్యల్లో భాగంగా తారిఖ్ రెహమాన్ అరెస్టు అయి హింసకు కూడా గురయ్యారు. గ్రేనేడ్ దాడి సంఘటనలో తారిక్‌తోపాటు 18 మందికి జీవిత ఖైదు పడింది. రెహమాన్ భారీ అవినీతిలో వందల మిలియన్ల డాలర్లు సంపాదించడాన్ని అమెరికా రాయబార కార్యాలయ కేబుల్స్ ప్రస్తావిస్తూ ఆరోపించింది. అక్రమ సంపద కూడబెట్టాడని 2023లో రెహమాన్‌కు తొమ్మిదేళ్ల జైలుశిక్ష పడింది. ఇక గత ఏడాది విద్యార్థి ఉద్యమంతో హసీనా ప్రభుత్వం పదవీచ్యుతి పొందడం తారిక్ రహమాన్ అదృష్టం మారిపోయింది. మొత్తం 84 కేసుల నుంచి ఆయన నిర్దోషిగా విడుదలయ్యారు. వీటిలో రాజద్రోహానికి సంబంధించిన కేసులు కూడా ఉన్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12న జాతీయ ఎన్నికలు జరగనున్నాయి. దేశంలో కోల్పోయిన ప్రాభవాన్ని తిరిగి సాధించేందుకు ఆయన అహరహం శ్రమిస్తున్నారు. బిఎన్‌పి వద్ద స్పష్టమైన ప్రణాళికలున్నాయని, దేశం మళ్లీ అభివృద్ధి పథంలో ముందుకు సాగడమే తన లక్ష్యమని తారిక్ తన తొలిప్రసంగంలో చెప్పుకొచ్చారు. అయితే పొరుగుననే ఉన్న భారత్‌తో ఉన్న సంబంధాలపై ఆయన ఎలాంటి విధాన ప్రకటన చేయలేదు. అయితే ప్రస్తుతం ఉన్న సమస్యలను చక్కదిద్దడం అంత సులువేమీ కాదు. రెండుదశాబ్దాలు పార్టీకి, దేశానికి దూరంగా ఉన్నా బిఎన్పీ మద్దతుదారులు ఆయనకు రెడ్‌కార్పెట్ స్వాగతం పలికారు. హసీనా హయాంలో బిఎన్పీ కేడర్ మొత్తం అణిచివేతకు గురవడంతో కేడర్‌లో నిరాశానిస్పృహలు ఎక్కువ అలుముకున్నాయి. బిఎన్‌పి మిత్రపక్షంగా కొనసాగిన ఇస్లామిస్ట్ పార్టీ జమాత్ ఎ ఇస్లామి ప్రభావం కూడా పెరిగింది. ఢాకా వర్సిటీ ఎన్నికల్లో ఆపార్టీ విజయం సాధించడంతో రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయి హసీనా ప్రభుత్వానికి గడ్డుసమస్యలు ఎదురయ్యాయి. అవామీలీగ్‌పై ప్రస్తుత యూనస్ ప్రభుత్వం నిషేధం ప్రకటించడం, ఇస్లామిస్టు పార్టీ ఒకటి రావడం వల్ల ముస్లిమేతరులు ఇప్పుడు బిఎన్‌పి వైపు మొగ్గు చూపుతారన్నవిశ్వాసం పెరుగుతోంది. అందువల్లనే పార్టీ ఓటు బ్యాంకుతోపాటు మైనార్టీ ఓటుబ్యాంకుతో బీఎన్పీ ఖచ్చితంగా ప్రభుత్వం ఏర్పాటు చేయగలుగుతుందన్న ధీమాతో ఉన్నారు. గడచిన రెండు దశాబ్దాలుగా లండన్ నుంచే ప్రకటనలు ఇవ్వడం, ప్రభుత్వ వ్యతిరేక విమర్శలు చేయడం వంటివి చేస్తూ వచ్చిన తారిక్ ఇప్పుడు ప్రజల మధ్యకు వచ్చారు. వీధుల్లో సాధారణ ప్రజలతో మాట్లాడటం, మసీదుల్లో ప్రార్థనలు చేయడం, హిందూ దేవాలయాలను సందర్శించడం బహిరంగసభల్లో ప్రసంగించడం ఇవన్నీ ఒకఎత్తు. అయితే ఇవన్నీ ప్రజల్లో ఆశలను మాత్రం రేకెత్తిస్తున్నాయి. భవిష్యత్తు ఎన్నికల్లో బిఎన్పీనే గెలిపించాలన్న ధృఢ సంకల్పం మెజార్టీ ప్రజల్లో వ్యక్తం అవుతోంది. ఎందుకంటే ప్రస్తుత యూనస్ కేర్‌టేకర్ ప్రభుత్వంపై సర్వత్రా అసంతృప్తి పేరుకునిపోయింది. ప్రజల్లో విశ్వాసం పొందలేకపోయిందనే చెప్పాలి. యూనస్ ప్రభుత్వంపై అలుముకుంటున్న నిరసనను ఇప్పుడు తారిక్ తనకు సానుకూలంగా మలుచుకోవడంతోనే అసలు విజయం ఉంది. పైగా ఇప్పుడున్న ప్రభుత్వానికి చైనా, పాకిస్థాన్‌లతోపాటు అమెరికా మద్దతు కూడా ఉన్నట్లు బలంగా ప్రచారం జరుగుతోంది. దీనికితోడు తరచూ పాకిస్థాన్‌తోనే సంప్రదింపులు జరుపుతున్నారని, ఒకరకంగా యూనస్ ప్రభుత్వాన్ని పాకిస్థాన్ తెరవెనుక నడుపుతోందన్న ప్రచారం కూడా ఉంది. వీటన్నింటికంటే భయాందోళనల్లో మగ్గుతున్న అవామిలీగ్ కేడర్ బిఎన్పీకి మద్దతిస్తుందా లేక స్వంతంత్ర అభ్యర్థులుగా వస్తారా అన్నది తెలియాల్సి ఉంది. హింసతో ముస్లింమేతరులపై దాడులు పెచ్చుమీరిన బంగ్లాదేశ్‌లో ఇప్పుడు సజీవదహనాలే అస్త్రంగా మలుచుకుని ఆందోళనకారులు పేట్రేగిపోతున్నారు. ఈక్రమంలో ఇప్పుడు బంగ్లా ప్రజలకు ఏకైక ఆశాకిరణం తారిక్ రహమాన్ ఒక్కరే కనిస్తున్నారు. బంగ్లా భవిష్యత్తు కిరణం తారిక్ రహమానే అవుతారేమో చూడాలి. ●




తారిక్‌రహమాన్

# ధ్వన్యనుకరణ సమ్రాట్ పద్మశ్రీ డా.నేరెళ్ళ



డా.ఎ.రాజు

శ్రీవివేకానందుడు చికాగోలో ఇచ్చిన ఉపన్యాసంతో ప్రపంచం ఆశ్చర్యపోయి భారతదేశపు సంస్కృతిని మెచ్చుకుంది. శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రతిభను మెచ్చుకుని ప్రపంచంలోని గొప్ప బహుమతి నోబుల్ ప్రైజ్‌ని ఆ మహానుభావుడికిచ్చింది ప్రపంచం. అదే కోవలో ఐక్యరాజ్య సమితిలో భారత దేశం తరపున మిమిక్రీ ప్రోగ్రామ్ ఇచ్చిన ఏకైక ప్రతిభామూర్తి ధ్వన్యనుకరణ సామ్రాట్ కీ॥శే పద్మశ్రీ డా.నేరెళ్ళ వేణుమాధవ్‌గారు. పురాణకాలం నుంచి భారతదేశంలో మిమిక్రీ ‘ధ్వన్యనుకరణ కళ ఉంది. సాక్ష్యం కావాలా? రామాయణం చదవండి. సీతమ్మ కోరిక తీర్చడం కోసం మాయలేడి వెంటబడి శ్రీరామచంద్రుడు తరుముతున్నప్పుడు మాయలేడి రూపంలో ఉన్న మారీచుడు బాణంతగిలి హా లక్ష్మణా! హా సీతా! అంటూ శ్రీరామచంద్రుడు ఆర్తనాదం చేసినట్లుగా రామాయణంలో వాల్మీకి మహర్షి వ్రాసారు. అంటే ఆ (త్రేతా యుగం) కాలంలో కూడా మిమిక్రీ ధ్వన్యనుకరణ కళ ఉంది. అంతటి ప్రాచీనమైన కళకు సొగసులందించి భారతీయ కళకు విశ్వవ్యాప్తమైన కీర్తిని కల్పించింది పద్మశ్రీ డా.నేరెళ్ళ వేణుమాధవ్. పాతాళభైరవి సినిమాలో మాంత్రికుడు ఎస్.వి.రంగా రావు చేతితో ఇలా అనగానే అలా అనేక వస్తువులు పుడతాయి మనం అందరం చూసాం. అది అబద్ధం, నిజంగా జరగదు. కానీ మనిషి గొంతులోంచి వచ్చే శబ్దంతో రకరకాల ధ్వనులు పలికించవచ్చు. కనిపించని శబ్దం నుంచి వినిపించే అద్భుత నాదాలు కోకిల రాగం, సింహగర్జన, కారు హారన్, రైలు కూత, గాలివాన, పిడుగు పడుట, గుఱ్ఱపు డెక్కల శబ్దాలు ఇంకా ఎన్నో ఎన్నెనో పుట్టించొచ్చు. పుట్టుకతోనే ప్రతి శిశువుకు మిమిక్రీ కళవచ్చు. ఆశ్చర్యపోకండి! తెలుగు రాష్ట్రాల్లో పుట్టిన పిల్లలు తెలుగు భాషని, తమిళనాడు పిల్లలు తమిళం, కర్ణాటక పిల్లలు కన్నడ, ఉత్తర భారతం పిల్లలు హిందీ ఎలా నేర్చుకుంటున్నారు? ఎందుకు నేర్చుకుంటున్నారు? తల్లిదండ్రులను అనుకరించడం వల్లనే. మళ్ళీ తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ, రాయల సీమ, కోస్తాంధ్ర ప్రాంతాల యాసలు వేరు. అసలు భాష నేర్వక ముందు ఆదిమానవులు వేటకు వెళ్ళినప్పుడు జంతు వులను పట్టుకోవడం కోసం వాటి కూతలను, అరుపులను అనుకరించేవారని చరిత్ర పరిశోధకులు సిద్ధాంతికరించారు. ఈ అనుకరణ మిమిక్రీ కళకు మూల సూత్రం. ఇతిహాసాలు అనుకరణ రామాయణ మహాభారతాల్లో అనుకరణకు సంబంధించిన ఘట్టలు ఉన్నాయి. ధ్వన్యనుకరణ కళను మిమిక్రీ అనే పక్రియతో బహుళ ప్రాచుర్యం పొందింది. మిమిక్రీ అనే పదానికి ఆయా నిఘంటువుల ప్రకారం అనుకరించు, వెక్కిరించు, హాస్యము అని అర్థం. ఎగతాళి, పరి హాసము, గేలి, అపహాస్యము, ఒకటి చూచి ఆ ప్రకారం చేయు, పోలినట్లు చేయు, అనుకరించి నవ్వించు అనేవి పర్యాయ పదాలు. కాలానుగుణంగా ప్రజల అభిరుచులు మారుతుంటాయి. ఆ అభిరుచులకు అనుగుణంగా కళలో కొత్తకొత్త మార్పులు చోటుచేసుకుంటాయి. మిమిక్రీ కళ కూడా ఇందుకు భిన్నమయింది కాదు. ప్రతి కళ ముఖ్యోద్దేశం ఆనందం కలిగించడం. ధ్వన్యనుకరణ (మిమిక్రీ) కళలో అది మరింత అధికంగా కన్పిస్తుంది. ఈ కళను గ్రామస్థాయి వేదికల నుంచి అంతర్జాతీయ వేదికల స్థాయికి చేర్చింది మాత్రం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మిమిక్రీ సామ్రాట్, ఆధునిక మిమిక్రీ కళ పితామహుడు పద్మశ్రీ డా.నేరెళ్ళ వేణుమాధవ్. ఈ కళను రంగస్థల కళగా తీర్చిదిద్ది గ్రామాల్లో పట్టణాల్లో విరివిగా ప్రదర్శన ఇవ్వడమేగాక ఈ కళకు గ్లామర్ కల్పించినది కూడా ఆయనే. డా॥ నేరెళ్ల వేణుమాధవ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వరంగల్ జిల్లా, మట్టేవాడలో 28 డిసెంబరు 1932లో శ్రీ నేరెళ్ళ శ్రీహరి, శ్రీమతి నేరెళ్ళ శ్రీలక్ష్మీ దంపతులకు జన్మించారు. తండ్రి ప్రముఖ వ్యాపారవేత్త. వారి ఇంటికి ఈ రోజుల్లో ఎందరో ప్రముఖులు, సాహితీ వేత్తలు వచ్చేవారు. వారి ప్రభావంనేరెళ్ళ వేణుమాధవ్‌పై పడింది. వేణుమాధవ్ ఎనిమిదవ యేట లక్ష్మయ్య పంతులు వద్ద అక్షరాభ్యాసం చేశారు. నాన్నగారి వద్ద ఇంగ్లీషు, ఉర్దూ నేర్చు కున్నారు. కొంతకాలం ప్రైవేటుగా చదివి గవర్నమెంటు స్కూల్లో చేరారు. ఆ కాలంలో వచ్చిన చిత్తూరు నాగయ్యగారి గృహలక్ష్మి, వందేమాతరం, దేవత, స్వర్గసీమ, పోతన, వేమన సినిమాలు చూసి నాగయ్యగారి మీద అభిమానం పెంచుకున్నారు. ఇవేకాకుండా వేమూరి గగ్గయ్య, మాధవపెద్ది వెంక ట్రామయ్యగార్లు నటించిన సినిమాలు చూసి, ఇంటికిరాగానే ఆ సినిమాల్లోని పాటలను, పద్యాలను యథాతథంగా అనుకరించి చూపేవారు. ఏవీవీ (ఆంధ్ర విద్యాభివర్ధిని) హై స్కూల్లో చదువుతున్నప్పుడు హరి రాధాకృష్ణ మూర్తిగారి శిష్యరికంలో చిలకమర్తి లక్ష్మీనరసింహం ప్రహసనాల్లో నటించడం ద్వారా రంగస్థల జీవితానికి శ్రీకారం చుట్టారు. 1951లో మెట్రిక్యులేషన్ పూర్తిచేసి వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజిలో చేరారు. నాటి ప్రిన్సిపాల్ బారు వెంకట రామనర్సుగారు వేణుమాధవ్‌కి ఆ రోజుల్లో అరవై రూపాయలు స్కాలర్‌షిప్ (బర్సరీ) మంజూరు చేశారు. దానితో వీరు ముప్పయి ఇంగ్లీషు సినిమాల్ని తనవితీరా చూసి వాటిల్లోని ఆర్టిస్టుల గొంతులు, ముఖ్యమైన సన్ని వేశాలు బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ నోట్స్‌తో సహావినిపిస్తే, రామనర్సు పరమానందభరితులై యూ విల్ బికం ఎ గ్రేట్ ఆర్టిస్ట్ ఇన్ ద వరల్డ్ అని మనసారా ఆశీర్వదించారు. ఆ దీవెనలే వీరిని విశ్వవిఖ్యాత ధ్వన్యనుకరణ సామ్రాట్‌గా ఎదిగేలా చేసాయి. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులుగా పనిచేస్తునే ప్రైవేట్‌గా బి.ఏ., బీ.కాం., బి.హెడ్. పాసయ్యారు. తర్వాత ప్రధానోపాధ్యాయుడిగా ఉద్యోగరీత్యా ఎదిగినప్పటికినీ మిమిక్రీ కళ పట్ల ఉన్న మక్కువతో ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తిగా కళాజీవితానికే అంకితమయ్యారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో డా॥ నేరెళ్ళ వేణు మాధవ్ ఎం.ఎల్.సీ.గా 1972 నుంచి 1978 వరకు పదవీబాధ్యతలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లో అనేక పదవులను నిర్వహించారు. వీరికి ఆంధ్ర విశ్వవిద్యాలయం 1977లో కళాప్రపూర్ణ, జె.ఎన్.టి.విశ్వవిద్యాలయం 1987లో, కాకతీయ విశ్వవిద్యాలయం 1992లో గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేసాయి. దేశవ్యాప్తంగా అనేక సంస్థలలో ఉన్నత పదవుల్లో ఉన్నారు. అలాగే లేక్కలేనన్ని బిరుదులు, సన్మానాలతో డా॥నేరెళ్ళ వేణుమాధవ్ జాతీయ, అంతర్జాతీయంగా ప్రేక్షకులు నీరాజనాలు పట్టారు.మిమిక్రీ కళకు డా. వేణుమాధవ్ ఎనలేని సేవచేశారు. 1971వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితిలో ప్రప్రథమంగా మిమిక్రీ ప్రదర్శన ఇచ్చినఏకైక భారతీయ కళాకారులు డా॥ నేరెళ్ళ వేణు మాదవ్. ఆయన విశిష్టతను గుర్తించిన భారత ప్రభుత్వం 2001 సంవత్సరంలో పద్మశ్రీ పురస్కారంతో సన్మానించింది. మిమిక్రీ కళకు పితామహులు, ఆద్యుడు కళాప్రపూర్ణ పద్మశ్రీ డాక్టర్ నేరెళ్ళ వేణుమాధవ్. ఎందుకంటే ఆనాడు అంటే 20వ శతాబ్దం తొలిదశకం నుంచి ఆరు ఏడు దశాబ్దాల వరకూ ప్రచార సాధనాల ఉధృతి అంతగాలేదు.టివి ఛానళ్లు, అంతర్జాలం (ఇంటర్నెట్) ప్రభావం ఇంకా విస్తరించలేదు. అందువల్ల ఆ కాలం ప్రజలకు సినిమాలు, నాటికలు, నాటకాలు, జాన పదకళలు, ఇతర రంగస్థల కళలే ముఖ్య వినోద సాధనాలుగా ఉండేవి. దాంతోబాటు కొత్తగా విక సించిన మిమిక్రీ కళ పట్ల వారికి విపరీతమైన మక్కువ ఏర్పడింది. దానికితోడు మిమిక్రీ కళాకారుల సంఖ్య పరిమితంగా ఉండడం, ఉన్న కళాకారుల అంశాల్లో ఒకరితో ఒకరికి సంబంధం లేకుండా వైవిధ్య భరితంగా ఉండడంకూడా మిమిక్రీ కళ బహుళ ప్రజాదరణ పొందడానికి కారణమైంది. తాను రాణించిన మిమిక్రీ రంగంలో ఇతర ఔత్సాహిక మిమిక్రీ కళాకారులకు ఉపయోగపడే విధంగా అలాగే ఈ కళలో రాణించాలంటే ఇది పుట్టుకతోనే మిమిక్రీ కళ అబ్బుతుందనే అపోహ పోగొట్టడానికి డా.నేరెళ్ళ వేణుమాధవ్ కృషితో హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో(ప్రస్తుతం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం) డా.కె.వి.రమణాచారి (ప్రస్తుతం రిటైర్డ్ ఐఏఎస్) ప్రోత్సాహంతో మిమిక్రీలో డిప్లొమా ఇన్ మిమిక్రీ కోర్సుకు సిలబస్‌ను రూపొందించి 1999వ (25సంవత్సరాల క్రితం) సంవత్సరంలో ప్రవేశపెట్టారు.నేడు పద్మశ్రీ డా. కీ॥శే నేరెళ్ళ వేణుమాధవ్ గారి జయంతి సందర్భంగా వారు కలలుగన్న మిమిక్రీ కోర్సు మరో 25సంవత్సరాలు వారి ఆశీస్సులతో నిరాటంగా సాగుతుందని తెలియజేస్తూవారిచే ప్రారంభించిన డిప్లొమా ఇన్ మిమిక్రీ కోర్సు సిల్వర్‌జూబ్లీని డా.నేరెళ్ళవేణు మాధవ్‌గారికి అంకితం ఇవ్వడమే నిజమైన ఘన నివాళి. ●



నేడు డా॥ నేరెళ్ల వేణుమాధవ్ జయంతి

## మాజీ సర్పంచి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**గంపలగూడెం, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** గంపలగూడెం మండలం చింతల నర్వ మాజీ సర్పంచ్ గంపలగూడెం మండలం తెలుగుదేశం



పార్టీ మాజీ అధ్యక్షుడు యనమద్ది నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు శనివారం పరామర్శించారు. నాగమల్లేశ్వరరావు తండ్రి పూర్ణయ్య ఇటీవల మరణించారు. సమాచారం అందుకున్న కొలికపూడి ఆయన కుటుంబాన్ని పరామర్శించి పూర్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. విజయవాడ మాజీ పార్లమెంట్ సభ్యులు కేశినేని నాని, వైయస్సార్సీపి తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి నల్లగట్ల స్వామిదాసు కూడా ఎనమద్ది కుటుంబాన్ని పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## హెచ్ఎం కృష్టాఫర్‌కు సన్మానం

**గంపలగూడెం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** గంపలగూడెం మండలం పెనుగోలను జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం మెరుగు కృష్టాఫర్ కు సన్మానం జరిగింది. ఈనెల 31న ఆయన



ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం పాఠశాల ప్రాంగణంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ రామాల నాగేశ్వరరావు, సాయిబాబా కమిటీ అధ్యక్షులు ఊటుకూరు నారాయణరావు దుశ్శాలువ, పుష్పగుచ్ఛాలతో కృష్టాఫర్ ను సన్మానించారు. ఉపాధ్యాయుడిగా ఎందరో విద్యార్థిని విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తును తీర్చిదిద్దారని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ దేవరపల్లి రమేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విజయవాడలో ఘనంగా ఎఐపిఎన్‌బిఓఏ మహాసభలు

**అమరావతి, డిశంబర్ 27, ప్రభాతవార్త :** ఆల్ ఇండియా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆఫీసర్స్



అసోసియేషన్ (ఎఐపిఎన్‌బిఓఎ) విజయవాడ సర్కిల్ యొక్క నాల్గవ త్రైవార్షిక మహాసభలను శనివారం విజయవాడలో ఘనంగా జరగాయి. పిఎన్‌బి హైదరాబాద్ జోనల్ హెడ్ వందన పాండే, విజయవాడ సర్కిల్ హెడ్ పంకజ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజయ్యి మాట్లాడుతూ అధికారుల భద్రత, ఉద్యోగ పరమైన హక్కులు మరియు బ్యాంకు అభివృద్ధిలో సంఘాల పాత్రను ప్రశంసించారు. అసోసియేషన్ ప్రెసిడెంట్, కామ్రేడ్ కుషాల్ గుప్తా, జనరల్ సెక్రెటరి కామ్రేడ్ దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## రంగా ఉద్యమ ఫలితంగానే లక్షలాది మంది పేదలకు ఇళ్ల కేటాయింపు : గంజి చిరంజీవి

**మంగళగిరి, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** వంగవీటి మోహన రంగా ఉద్యమ ఫలితంగానే ఆనాడు లక్షలాది మంది పేదలకు విజయవాడలో ఇళ్ల కేటాయించారని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి



అన్నారు. మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన.రంగా వర్ధంతిని పురస్కరించు కొని మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరు గణపతి నగర్ లో శుక్రవారం రాత్రి 2 వేల మంది పేదలకు టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు రంగా విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రంగా సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గంజి చిరంజీవి మాట్లాడుతూ రంగా ఆశయ సాధన కోసం పవన్ కళ్యాణ్ బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టి, బీసీ, అణగారిన వర్గాల నాయకుడు వంగవీటి రంగా అన్నారు. పిలిస్తే పలికే వ్యక్తి రంగా అని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని చిరంజీవి తెలిపారు. యువ నాయకులు రంగాను ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లో విలువలు పాటిస్తూ, సేవా కార్యక్ర మాల్లో రాణించాలని పిలుపు నిచ్చారు. జనసేన పార్టీ నాయకులు కంకణాల శంకర్ మాట్లాడుతూ, రంగా మృతి చెంది 37 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ పేద ప్రజల గుండెల్లో నిలిచి ఉన్నారని ఆయన అడుగుజాడల్లో పయనిస్తూ పేదలకు సేవ చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు గ్రామ సెక్రెటరీ రవి, సిపిఎం నాయకులు మొసలి పకీరయ్య, కూటమి నేతలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గండాలయ పేటలో కార్డెన్ సెర్చ్


**మంగళగిరి, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు అంధకారం అవుతాయని నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ అన్నారు. గుంటూరు రేంజి ఐజిపి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఉండాలని, గంజాయి రవాణా విక్రయాలు, వినియోగంపై తమకు గానీ, 1972 కు సమాచారాన్ని అందిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రగ్స్ పై ప్రజల్లో చైతన్యం కలిగించడం, నేరాలను అరికట్టడం లక్ష్యంగా రాబోయే రోజుల్లో




ఆదేశాల మేరకు నార్త్ సబ్ డివిజన్ పరిధిలో అవగాహన సదస్సులు ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా శనివారం ఉదయం నగరంలోని గండాలయ పేటలో కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. గుంటూరు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో సంకల్పం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ రూరల్ సీఐలు వీరాస్వామి, బ్రహ్మం తో పాటు పలువురు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని పలు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## ఏఎన్‌యు జవాబుపత్రాల మూల్యాంకన రేట్లు పెంచాలి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** ఏఎన్‌యు పరిధిలో జవాబుపత్రాల మూల్యాంకనంకు చెల్లించే రెమ్యునరేషన్ రేట్లు పెంచాలని కోరుతూ ఏసిటిఏ ప్రెసిడెంట్ కె. మోహనరావు, రాష్ట్ర ప్ర ప్రైవేట్ అధ్యాపకుల సంఘం ప్రెసిడెంట్ జి. నాగరాజులు శనివారం తాత్కాలిక వీసి ఆచార్య కె.గంగాధరరావుకు వినతిపత్రం అందజేశారు. గడిచిన 6సంవత్సరాల నుంచి డిగ్రీ జవాబుపత్రాల మూల్యాంకనం ధరలు పెంచలేదని గుర్తుచేశారు. రోజువారీ ఖర్చులు, ఇతర ధరలు అధికంగా పెరిగాయన్నారు. విద్యార్థుల పరీక్షలకు సంబందించి చెల్లించే ఫీజులను వర్సిటీ పెంచిందని మాకు మాత్రం



పాత మూల్యాంకన రేట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక్కో జవాబుపత్రంకు రూ.18 ఉండగా దానికి రూ.30కి పెంచాలని, లోకల్ అలవెన్స్ రూ.150 నుంచి రూ.300, నాన్ లోకల్ అలవెన్స్ రూ.300 నుంచి 600, సిఇ రెమ్యునరేషన్ రోజుకు రూ.1000, 50 మార్కుల జవాబుపత్రంకు రూ.10 నుంచి రూ.20కు పెంచాలని కోరారు. ఈ సందర్భంలో సభ్యులు చలం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వార్త

## టిటిడిలో దేవస్థానంలో వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు

**విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 27,ప్రభాతవార్త:** విజయవాడ,పున్నమితోటలోని టిటిడి దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా శనివారం వేంకటేశ్వరునికి తిరుప్పావై పఠించి,అర్చన,అష్టోత్తరాల అనంతరం నక్షత్ర హారతిని సమర్పించారు.విశేష పూజాదికాలను



నిర్వహించారు.ధనుర్మాసం సందర్భంగా ప్రతిరోజు స్వామివార్కి పై పూజాదికాలను నిర్వహించనున్నట్లు టెంపుల్ ఇనస్పెక్టర్ లలితా రమాదేవి పేర్కొన్నారు. అంతేకాక ప్రతిరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. అసంఖ్యాకంగా హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఈ సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మల్లిఖార్జున రావు,టెంపుల్ ఇనస్పెక్టర్ లలితా రమాదేవి,ఆలయ అర్చకులుమురళి, శశికిరణ్,ఆనంద్,హేమంత్, న్యాయవాదులువిజయకుమార్,పడవల ఏడుకొండలు, ప్రసాద్,భక్తులు ప్రసాద్‌రెడ్డి,నారాయణరావు, సుబ్బారావు, శంకర్‌రెడ్డి సీతారామయ్య,మహిళా భక్తులు తులసి,శాంతిశ్రీ, సుధా,కిట్టు, శివశ్రీ, భవ్య,రాజేశ్వరి,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గోసవీడులో ధనుర్మాసోత్సవాలు

**గంపలగూడెం, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** గంపలగూడెం మండలం గోసవీడు శ్రీరుక్మిణీ సత్యభామా సమేత శ్రీసంతాన మదనవేణు గోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ప్రతిరోజూ స్వామివారికి స్వామివారికి సాంప్రదాయ అనుసారం ప్రాతఃకాల అర్చన, తిరుప్పావై పఠన, సేవా కాలం తదితర కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ నెల 30న ముక్కోటి సందర్భంగా స్వామివారి ఉత్తర



ద్వారదర్శనం, గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఈనెల 29న విజయవాడలో ప్రపంచ మాదిగ దినోత్సవం

**విజయవాడ, డిశంబర్ 27, ప్రభాతవార్త :** ఈ నెల 29వ తేదీన విజయవాడ, తాడిగడప ఎస్.వి.ఎన్ కన్వెన్షన్‌లో ఇంటికెక్చువల్ ఫోరం ఫర్ మాదిగాస్, ఇన్‌ఫామ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గెడ్డం బాపిరాజు రిసోర్స్ సెంటర్ కట్టాలన్నారు. ఈ మేరకు వారు విజయవాడలో శనివారం పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ముఖ్య అతిధులుగా రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్,



మరియు ఇన్‌ఫామ్ స్టేట్ ప్రెసిడెంట్ మట్టా విద్యార్థి ఆధ్వరంలో ప్రపంచ మాదిగ దినోత్సవం జరుగుతుందని. ఆయా సంస్థల నేతలు తెలిపారు. మాదిగ విద్యార్థుల, ప్రజల భవిష్యత్తు కొరకు ప్రపంచ స్థాయి ఎమ్మెల్యేలు, మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, లిడ్క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, సివిల్ సర్వెంట్స్, పలువురు ప్రముఖులు పాల్గొంటారన్నారు.

## ఎరువుల దుకాణ యజమానులు,డీలర్లతో ఆర్డీవో సమావేశం

**తిరువూరు, డిశంబర్ 27, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మాధురి ఆర్డీవో కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులు, పీఏసీఎస్ సెక్రటరీలు, ఎరువుల దుకాణాల యజమానులు, డీలర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డివిజన్ పరిధిలో రైతులకు యూరియా ఎరువులు సజావుగా, సమర్థవంతంగా పంపిణీ చేయాలని సంబంధిత షాపు యాజమానులకు డీలర్లకు సూచనలు జారీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా



సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.సంబంధిత అధికారులు ఆయా షాపులు తరచూ తనిఖీలు చేసి రికార్డు లను సక్రమంగా నిర్వహించనీ షాపులపై తగిన కఠిన చర్యలు తీసుకోవాలని అధికారుల ను ఆదేశించారు.

## 31 నుండి జనవరి 4వరకు విశాఖపట్నంలో సీఐటీయూ అఖిలభారత మహాసభలు

**తిరువూరు, డిశంబర్ 27, ప్రభాతవార్త :** సీఐటీయూ అఖిలభారత మహాసభలు గోడ పత్రికలను తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్‌సీహెచ్.సుప్రజ




నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈనెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగనున్నాయని, చివరి రోజు 4వ తేదీన భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందని, కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని, సుప్రజా పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్ వి.భద్రం, బి.వెంకటేశ్వరరావు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## 31నే లబ్దిదారుల పింఛన్ల పంపిణీ

**ఎ కొండూరు, డిశంబర్ 27, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో ఈ నెల 31న ఒక రోజు ముందే వివిధ రకాల పెన్షన్ లబ్దిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో బొజ్జగాని శ్రీనివాసరావు తెలిపారు. ఈ మండలంలో 7,313వేల మంది పింఛన్ లబ్దిదారుల రూ.3.13 కోట్ల నగదు పంపిణీ లబ్దిదారులకు అందచేయనున్నట్లు ఎంపిడివో బి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో గ్రామ పంచాయతీల సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొని జనవరి1 నూతన సంవత్సరం ఉద్యోగులకు ఆప్షనల్ హాలిడే కావున డిసెంబర్ 31 ఉదయాన్నే పింఛన్లు పంపిణీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు ఎంపిడివో బి.శ్రీనివాసరావు తెలిపారు.



## భారతదేశపు తొలి రోబోటిక్ టెలీ సర్జరీ

**విజయవాడ, డిశంబర్ 27, ప్రభాతవార్త :** భారతదేశపు తొలి స్వదేశీ శస్త్రచికిత్స రోబోటిక్ వ్యవస్థ తాము అభివృద్ధి చేసిన ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ ఇన్క్ 100 రోబోటిక్ టెలీసర్జరీలను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఎస్ఎస్ఐఐ మంత్రా ప్రతినిధులు ప్రకటించారు. సాంకేతికత ఆధారిత ఆరోగ్య సేవల అభివృద్ధిలో స్వదేశీ అధునాతన శస్త్రచికిత్స నైపుణ్యాలను దూర ప్రాంతాలకు అందించవచ్చున్నారు. రోబోటిక్ టెలీసర్జరీ మారథాన్ను నిర్వహించి ఒకేరోజులో 20కు పైగా టెలీఎనేబుల్డ్ రోబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించబడ్డాయన్నారు.

## ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో ఉద్యోగావకాశాలపై గెస్ట్ లెక్చర్

**మైలవరం, డిశంబర్ 27, ప్రభాతవార్త :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో తృతీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు "ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో ఉద్యోగావకాశాలు" అనే అంశంపై శనివారం ఉదయం గెస్ట్ లెక్చర్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పానాసోనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డా.రమేష్ బాబు రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా అయన ప్రసంగిస్తూ ఎలక్ట్రిక్ రంగంలో ఉన్న విస్తృత అవకాశాలు, పరిశ్రమల అవసరాలు ఆధునిక సాంకేతికత ప్రాధాన్యత గురించి వివరిస్తూ అలాగే




ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలో ఉద్యోగం సాధించాలంటే సాంకేతిక పరిజ్ఞానం, డిజైన్ (ప్యానెల్, జి ఏ డ్రాయింగ్స్), ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, నిర్వహణ, తెలుగు/ఇంగ్లీష్ కమ్యూనికేషన్‌లో మంచి పట్టు ఉండాలని సూచించారు. ఈ.ఈ.ఈ విభాగాధిపతి డా.పి. శోభారాణి మాట్లాడుతూ డా.రమేష్ బాబు వంటి పరిశ్రమల అనుభవం కలిగిన నిపుణులు అందించే మార్గదర్శకత్వం విద్యార్థుల కెరీర్ నిర్మాణానికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈ.ఈ. విభాగపు విద్యార్థిని, విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎంఎన్‌ఆర్‌ఈజిఎస్ పథకం పేరు మార్పు కేంద్రప్రభుత్వం కుట్ర

### జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా

**ఎ కొండూరు, డిశంబర్ 27, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ అజ్‌బికగా పేరు మార్చడం వెనుక



కేంద్రంలో ప్రధాని మోడీ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందని ఎ కొండూరు జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా నాయక్ విమర్శించారు. ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు, మండల పరిషత్ మీటింగ్ హాల్లో శనివారం మధ్యాహ్నం ఎంపిపి కాలసాని నాగలక్ష్మి చెన్నారావు అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో గనియా మాట్లాడుతూ పేదల అట్టడుగు వర్గాల జీవనభృతి కోసం అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ఎంఎన్‌ఆర్‌ఈజిఎస్ పథకం ప్రవేశపెట్టి వారి జీవనోపాధికి ఎంతో తోడ్పాటు అందిస్తున్న ఈ పథకాన్ని రద్దు చేసి పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడే విధంగా కుట్ర చేస్తుందని గనియా తీవ్రంగా ఆక్షేపించారు. ఈ పథకాన్ని పేరు మార్చకుండా ఎట్టి పరిస్థితుల్లో కొనసాగించాలని గనియా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపిపి కాలసాని నాగలక్ష్మి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులపై ఆంక్షలు విధించడం వల్ల గతంలో జరిగిన పాత అభివృద్ధి పనులకు బిల్లులు రాని పరిస్థితి ఏర్పడిందని ఈ విషయంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల, వినియోగంపై పూర్తి అధికారాలు ఇచ్చి ఆదుకోవాలని ఎంపిపి డిమాండ్ చేశారు. దీనిని సంబంధించి వినతిపత్రం సమర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపివో జి.అనురాధ, ఆర్‌డబ్లుఎస్ ఎఈ చలంచర్ల సాయిలక్ష్మి, ఎంఈవో ఎం.రాజశేఖర్, మండల పిహెచ్‌సి డాక్టర్ వేముల స్వాతి వెలుగు ఎంపిఎం యోహోషువా వివిధ శాఖల అధికారులు, అనధికారులు ఎంపిటిసి మెంబర్లు మండల పరిషత్ వైస్ ఎంఇపపి సిద్దం పద్మ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## సూఫీ హజరత్ అజ్మీర్ ఖ్వాజా బాబా ఉర్సు జెండా గంధ మహోత్సవం

**ఎ కొండూరు, డిశంబర్ 27, ప్రభాతవార్త :** మత సామరస్యం పరిఢవిల్లే ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్‌లో రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్ షరీఫ్‌లో వేంచేసి ఉన్న హుజూర్ హజరత్ సుల్తానె హింద్ సర్కార్ ఖ్వాజా మొయినుద్దీన్ హసన్ చిష్టి సంజరి అజ్మీరి గరీబ్ నవాజ్ దస్తగీరె బేకసా (ర.అ) వారి 814 ఉర్స్ షరీఫ్ జెండా గంధ మహోత్సవాన్ని పురస్కరించుకుని అలుపెరుగని అన్నదాత నఖీబుల్ ఔలియా హజరత్ అతావుల్లా బాబా దివ్య ఆశీస్సులతో చీమలపాడు బాబా ఆధ్యాత్మిక వారసుడు పీఠాధిపతి



మొహమ్మద్ ఖాజా మొయియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి అత్యంత భక్తి శ్రద్దలతో సాంప్రదాయ బద్దంగా ఆనందోత్సాహాలతో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పీఠాధిపతి ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన బాబా భక్తులకు కులమతాల కతీతంగా లంగర్ షరీఫ్ నిర్వహించారు. సూఫీ మహాతత్వమే మతంకన్నా మానవత్వం గొప్పదనే అతావుల్లా బాబా బోధనలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ఖాజాబాబా తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో వాస్తుశిల్పి జాఫర్ షరీఫ్ బొగ్గాది తాజ్ ఖాదర్ బాబు, ఖాదర్‌షా పాల్గొని వేలాదిగా పాల్గొన్న బాబా వారి భక్తులకు అన్నదాన క్రతువు సేవలందించారు. అతావుల్లా బాబా దర్గా వద్ద భక్తులు పీఠాధిపతి ఆధ్వర్యంలో అతావుల్లా బాబా పవిత్రాత్మకు శాంతి చేకూరాలని దువా (వేడుకోలు) నిర్వహించారు.

## ఆంధ్రప్రదేశ్ జీఎస్‌టీ అప్పీలేట్ ట్రిబ్యునల్‌కు భాస్కర్ రెడ్డి వేమిరెడ్డి నియామకం

**విజయవాడ, డిశంబర్ 27, ప్రభాతవార్త :** పన్ను చట్టాలలో అపార అనుభవం కలిగిన ప్రముఖ సీనియర్ అడ్వకేట్ భాస్కర్ రెడ్డి వేమిరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీఎస్‌టీ అప్పిలేట్ ట్రిబ్యునల్ (జీఎస్‌టీఎటీ) జ్యుడీషియల్ మెంబర్‌గా నియమితులయ్యారు. విజయవాడలో జీఎస్‌టీ అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో 2026 జనవరి 21న బాధ్యతలు స్వీకరిస్తారు. ఆయనకు ఉన్న అనుభవం, న్యాయపరమైన పరిజ్ఞానం, పన్ను చట్టాలపై ఉన్న లోతైన అవగాహన రాష్ట్రంలోని జీఎస్‌టీ వివాదాలను సమర్థవంతంగా, వేగంగా పరిష్కరించడానికి దోహదపడుతుందని బార్ అసోసియేషన్ సభ్యులు, భాగస్వాములు ధీమా వ్యక్తం చేశారు.

## తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నప్పటికీ అధికారుల చర్యలకు గురికావాల్సి వస్తుంది

### -ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు. భూపతిరాజు రవీంద్ర రాజు

**విజయవాడ, డిశంబర్ 27, ప్రభాతవార్త :** విఆర్‌ఓలపై జిఎస్డబ్ల్యూఎస్ అధికారులు ఇచ్చిన ఆదేశాలు అమలు చేయాలని ఒత్తిడి చేయడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం. రాష్ట్ర అధ్యక్షులు. భూపతిరాజు రవీంద్ర రాజు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒకపక్క రెవిన్యూ లో అనేక విధులతో విఆర్వోలు తీవ్ర పని ఒత్తిడితో ఉంటే, మరో పక్క గ్రామ, వార్డు, సచివాలయల అధికారులు ఇచ్చిన సర్వేలు, బయోమెట్రిక్, ఇతర ఆదేశాలు



అమలు చేయాలని విఆర్‌ఓలపై తీవ్ర ఒత్తిడి చేస్తున్న విషయాలపై చర్చించి రెవెన్యూ మంత్రికి వివరించామని వెంటనే ఈ నెల 24న సమస్యల పరిష్కారం కొరకు ఉన్నతాదికారులకు ఆదేశాలిచ్చారని తెలిపారు.తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నప్పటికీ అధికారుల పనిష్మెంట్ చర్యలకు గురికావాల్సి వస్తుందని, అనేక సందర్భాలలో విధులను కచ్చితంగా నిర్వహించుచునప్పటికీ సమయానుకూలం లేక అటెండెన్స్ నమోదు చేయలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు.

## అదనపు విద్యుత్తు లోడు క్రమబద్ధీకరణ ఈనెలాఖరు వరకే : విద్యుత్తు ఈఈ

**తెనాలి మున్సిపాలిటీ డిసెంబర్27(ప్రభాతవార్త):** గృహ విద్యుత్ వినియోగదారులు తమ అదనపు విద్యుత్ లోడ్ ను క్రమబద్ధీకరించుకునేందుకు డిసెంబర్ 31 వరకే అవకాశం ఉందని ఏపీసిపిడిసిఎల్ తెనాలి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అక్కల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. తెనాలి డివిజన్ పరిధిలోని తెనాలి పట్టణం మరియు తెనాలి రూరల్ పొన్నూరు పట్టణం కొల్లిపర చేబ్రోలు కాకుమాను పెదనందిపాడు మండలం గృహ విద్యుత్ వినియోగదారులు మీ యొక్క గృహ విద్యుత్ కి సంబంధించి అదనపు లోడును ముందస్తుగా క్రమబద్ధీకరించుకునేందుకు రు.1250/ రాయితీ అవకాశం ఈనెలాఖరు వరకేనని తదుపరి జనవరి ఒకటవ తేదీ నుండి కిలోవాట్ రు.2250/చెల్లించాల్సి ఉంటుందని కావున వినియోగదారులు తమ సమీప విద్యుత్ రెవిన్యూ కార్యాలయం నందు గాని మీ సేవా కేంద్రం నందు గాని సంప్రదించి తగు రుసుము చెల్లించి రసీదు తీసుకోవాల్సిందిగా తెనాలి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అక్కల సత్యనారాయణ తెలిపారు.

# బాపట్ల జిల్లా వార్త



## ఖైదీలలో మార్పు రావాలి : సివిల్ జడ్జి వెన్నెల

**రేపల్లె, డిసెంబరు 27, ప్రభాతవార్త:** నేరప్రవర్తన కారణంగా శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు సత్ప్రవర్తనతో మార్పు చెందితే జీవన విధానం సాఫీగా సాగుతుందని సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల చెప్పారు. శనివారం రేపల్లె సబ్‌జైలులో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్ష పూర్తయ్యాక విడుదలయ్యే ఖైదీలు తిరిగి నేరాలకు పాల్పడరాదన్నారు. కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకుని సన్మార్గంలో నడుచుకోవాలని ఆమె సూచించారు. మార్పు చెందిన ఖైదీలకు న్యాయ సహాయం లభిస్తుందని ఆమె తెలిపారు. ఖైదీలకు అందుతున్న ఆహార సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. గదుల్లో భద్రపరచిన నిత్యావసర సరుకులను సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల పరిశీలించారు. కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. సబ్ జైలు పరిసరాల పరిశుభ్రతను గమనించి ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. సబ్‌జైలు సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె సబ్‌జైల్ అధికారి వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.




## వేణుగోపాల స్వామికి ప్రత్యేక పూజలు

**భట్టిప్రోలు(రేపల్లె), డిసెంబరు27, ప్రభాతవార్త:** ధనుర్మాస ఉత్స వాలలో భాగంగా శనివారం మండలంలోని ఐలవరంలో సమరసత నగర సంకీర్తన సంఘం ఆధ్వర్యాన నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ వేణుగోపాలస్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకుడు దీవి రఘునాథ చక్రవర్తి ప్రభాతసేవ, తిరుప్పావై గోత్రనామ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చక్రవర్తి మాట్లాడుతూ గ్రామం సంక్షేమం కోసం అనాదిగా స్వామిని కీర్తిస్తూ మేలుకొలుపు, నగర సంకీర్తనల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ధనుర్మాసంలో స్వామిని కీర్తిస్తే పుణ్యం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మప్రచారక్ జంజనం హేమశంకరరావు, కొసనం భాస్కర వెంకట రమణ, జొన్నాదుల సాంబశివరావు, జి.జగన్ మోహనరావు, కొడాలి నరసింహారావు, వామనపల్లి కోటేశ్వరరావు, జొన్నాదుల సూర్యావతి తదితరులు పాల్గొన్నారు.



## నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

**బాపట్ల, డిసెంబర్27, ప్రభాతవార్త:** పురోగతి లో ఉన్న గ్రామ, వార్డు సచివాలయాలు భవనాలు2026 జనవరి 31 కల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. స్దానిక జిల్లా కలెక్టరేట్ మినీ వి సి హాల్ లో గ్రామ, వార్డు సచివాలయ భవనాల నిర్మాణాల పనులు మరియు ఈ కె వై సి, ఏ పి సేవ పేమెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి బాల బాలికలు, టీచర్లు పాఠశాలలకు హాజరు, యం ఈఓ లు పాఠశాల తనిఖీ, యం బి యు, మధ్యాహ్నం భోజనం, తల్లికి వందనం, వివిధ అంశాలపై యం పి డి ఓ లు, 12 యం ఈ ఓ లు గ్రామ వార్డు సచివాలయాల అధికారుల తో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పురోగతి లో ఉన్న గ్రామ, వార్డు సచివాలయాలు భవనాల నిర్మాణాల పనులు 2026 జనవరి 31 కల్లా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కె వై సి, ఏ పి సేవ పేమెంట్ పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. పదవీ విరమణ చేసే చివరి రోజు వరకు కూడా ఉద్యోగ బాధ్యతలు బాధ్యతంగా కష్టపడి నిర్వహించాలన్నారు. టీచర్లు, బాల బాలికలు వంద శాతం పాఠశాలలకు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, మండల విద్యాశాఖ అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను వారానికి రెండు రోజులు తనిఖీ చేయాలన్నారు. రోజు వారీ లక్ష్యాలను ఆ వారంలో నే పూర్తి చేయాలని, అదేవిధంగా తల్లికి వందనం పథకం ఇంకా జిల్లాలో కొందరికి రాలేదని, ఏ కారణం చేత తల్లికి వందనం రాలేదని పరిశీలించి తల్లికి వందనం సంబంధించి వంద శాతం పూర్తి చేయాలని ఎంఈఓ లను ఆదేశించారు, వ్యక్తిగత కారణాలవల్ల చేయవలసిన పనుల చేయకుండా పెండింగ్ లో పెట్టితే అలాంటి వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డియల్ డి ఓ.విజయలక్ష్మి, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, డిప్యూటీ డి ఈ ఓ లు, పంచాయతీ రాజ్ ఈ ఈ. తదితరులు పాల్గొన్నారు.



## సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే సాధ్యం

**బాపట్ల, డిసెంబర్27, ప్రభాతవార్త:** యోగాతోనే మానసిక ఒత్తిడి నుంచి విముక్తి పొందవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ఇండియన్ యోగా ఫెడరేషన్, ఏపీ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లెల్లమూడి గ్రామం జిల్లెల్లమూడి అమ్మవారి దేవస్థానంలో ఏర్పాటుచేసిన 44వ జాతీయ యోగాసనాల ఛాంపియన్ షిప్ పోటీలను జిల్లా కలెక్టర్ శనివారం ప్రారంభించారు. యోగాసనాల పోటీల ప్రారంభ సూచికగా జ్యోతి వెలిగించారు. ఈ ఛాంపియన్ షిప్ పోటీల సందర్భంగా రూపొందించిన సావనీర్ ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యం పొందిన యోగా మన దేశానిదే కావడం మనకు గర్వకారణం అన్నారు. ధ్యానంతో మనసు నెమ్మదిగా ఉంటుందన్నారు. అలాగే మన శరీరం శక్తిని పునరుద్ధరించు కుంటుందన్నారు. మానసికస్థైర్యం, వ్యక్తిత్వం మెరుగుపడుతుందని, సంపూర్ణ ఆరోగ్యం యోగాతో సాధ్యమన్నారు. సాధారణ జీవనం ప్రశాంతంగా సాగడానికి యోగ ఎంతో దోహదపడుతుందన్నారు. గడిచిన పదహారేళ్లుగా యోగాసనాలు చేయడమే నా ఆరోగ్యానికి రహస్యమన్నారు. ఇటీవల సంభవించిన తుపాను సమయంలో జిల్లాకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడంలో నిద్రాహారాలు మాని క్షేత్ర పరిశీలన, ప్రభుత్వ యంత్రాంగంతో సమీక్షలు, సమావేశాలతో ఎంతో ఒత్తిడికి గురయ్యానన్నారు. ఆ సమయంలో యోగాతోనే మానసిక ఒత్తిడి నుంచి సున్నితంగా బయటికి వచ్చానని తన అనుభవాలను చెప్పుకొచ్చారు. క్రీడల్లోనూ వెళ్లడానికి ఎంతో బాగుందన్నారు. యోగాతో వెన్నెముక బలం పొందుతుందని మోకాళ్ళ నొప్పులు, కీళ్ల నొప్పులన్నీ తొలగిపోతాయన్నారు, జాతీయస్థాయి పోటీలకు 16 రాష్ట్రాల నుంచి 617 మంది పాల్గొనడం అభినందనీయం అన్నారు. జాతీయస్థాయి పోటీలు బాపట్ల జిల్లాలో జరగడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, ఏపీ యోగ అసోసియేషన్ చైర్మన్ వై హరినాథరెడ్డి, ఇండియా యోగ అసోసియేషన్ చైర్మన్ బిజీ పురోహిత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మృణాల్ చక్రవర్తి, కె కృష్ణదేవరాయలు, అల్లాడి రవికుమార్, కె గౌడ, విశ్వజనని పరిషత్ చైర్మన్ దినకర్, రామకృష్ణారావు బి వి ఎస్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలి

**రేపల్లె, డిసెంబరు 27, ప్రభాతవార్త:** రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను ఎమ్మార్పీ ధరకు మించి విక్రయించే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు అద్దేపల్లి లక్ష్మి హెచ్చరించారు. శనివారం ఆమె మాట్లాడుతూ వ్యాపారులకు నిర్దిష్టమైన ఆదేశాలను జారీచేసినట్లు చెప్పారు. ప్రతి వాణిజ్య దుకాణం వద్ద విధిగా స్టాక్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఆ బోర్డులలో టోల్‌ఫ్రీ నెంబర్, కంట్రోల్ రూమ్ నెంబరు, స్టాకు వివరాలను ప్రదర్శించాలని లక్ష్మి సూచించారు. నిబంధనల ప్రకారం రికార్డులు ఉండాలన్నారు. యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ఎరువులు, పురుగు మందులు, యూరియా విక్రయించే డీలర్లపై ఉందని ఆమె స్పష్టం చేశారు.

## జనవరి 4న రేపల్లెలో హిందూ సమ్మేళనం

**రేపల్లె, డిసెంబరు 27, ప్రభాతవార్త:** పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర నెహ్రూ విగ్రహం సెంటరులో జనవరి 4వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు హిందూ సమ్మేళనం కార్యక్రమం ప్రారంభ మవుతుందని జిల్లా ధర్మప్రచార్ జంజనం హేమశంకరావు తెలిపారు. శనివారం ఇసుకపల్లిలో ఇంటింటికీ హిందూ సమ్మేళనం ఆహ్వాన పత్రికలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ ప్రజలలో భక్తిభావాన్ని పెంపొందించేందుకు పంచ పరివర్తన ద్వారా భారతదేశాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ వినియెగాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. హక్కులతో పాటు విధులను సవ్యంగా నిర్వహించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కులబేధాలు లేకుండా హిందువులు ఐక్యమత్యంగా ఉండాలని ఆయన కోరారు. ముఖ్యంగా ప్రజలలో ఐక్యత సాధించేందుకే హిందూ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. రేపల్లెలో ప్రతిష్టాత్మ కంగా నిర్వహించే హిందూ సమ్మేళనం కార్యక్రమంలో ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు తనయుడు ప్రొఫెసర్ గరికపాటి గురజాడ పాల్గొని విలువైన సమాచారాన్ని అందజేస్తారని శంకరరావు చెప్పారు. ఓల్డుటౌన్ అంకమ్మ చెట్టు దగ్గర నుంచి శోభాయాత్ర జరుగు తుందని తెలిపారు. హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవాహ వరికూటి శివ, గోపి, దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ, చింతల మురళీకృష్ణ, జంగం శ్యామ్‌ప్రసాదరావు, పేరం కోటేశ్వరరావు, శొంఠి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాసంక్షేమం కోసమే సిపిఐ ఉద్యమం

**భట్టి ప్రోలు(రేపల్లె), డిసెంబరు 27, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం త్యాగాలతో కూడిన ఉద్యమాలు చేసిందని సిపిఐ వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు అన్నారు. శనివారం భట్టి ప్రోలులోని సిపిఐ కార్యాలయం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాలలో భాగంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక, రైతాంగ, ఉద్యోగుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసిన ఘనత సిపిఐకే దక్కుతుందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం లోనూ సిపిఐ అగ్రస్థానంలో నిలిచిందని ఆయన చెప్పారు. వందేళ్ళ ప్రజా పోరాటాలలో ఎందరో అమరవీరులయ్యారని ఆయన తెలిపారు. సిపిఐ నాయకుడు గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ కమ్యూనిస్టుల పోరాటాలు లేనిదే ఎటువంటి చట్టం రూపకల్పన జరగలేదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను కాలరాస్తున్నదని ఆయన విమర్శించారు. ప్రజాప్రయోజనాల కోసమే కమ్యూనిస్టు పార్టీ ప్రాధాన్యతనిస్తున్నదని ఆయన చెప్పారు. హక్కులు సాధించు కునేందుకు ప్రజలను చైతన్యవంతులను చేసి ఉద్యమాలు నిర్వహించేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని బాలాజీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రజా సంఘాల నాయకులు సత్యనారాయణ, కె.వీరమోహన్‌రావు, ఓబులశెట్టి రమేష్, వి.శ్రీనివాసరావు విష్ణుమొల్కల శ్రీనివాసరావు, పి.రఘురావ్ ప్రసాద్, న్యాయవాది దుర్గ తదితరులు పాల్గొన్నారు.




## భూములను రీ సర్వే చేయించుకోవాలి

**భట్టిప్రోలు(రేపల్లె), డిసెంబరు 27, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతులు తమ భూములకు సంబంధించి రీసర్వే చేయించుకోవాలని భట్టి ప్రోలు మండల తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు అన్నారు. శనివారం భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరులో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ జనవరి 2వ తేదీ నుండి పొలాల వద్దకు సర్వే బృందాలు వచ్చే సరికి రైతులు సిద్ధంగా ఉండి భూముల హద్దులు చూపి సర్వే చేయించుకోవాలని చెప్పారు. ఎవరెవరి భూములు ఏ సమ యంలో సర్వే చేస్తారో ముందుగానే రైతులకు ఫోన్, వాట్సాప్, నోటీస్ ద్వారా సమాచారం అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీనివాస రావు తెలిపారు. 4వ విడత రీ సర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసు కోవాలని ఆయన కోరారు. తొలుత గ్రామం లో ర్యాలీ నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అనగాని శాంతలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ ప్రసన్న, వెల్లటూరు సర్పంచ్ బొజ్జ రవికుమార్, ఎంపిటిసి వాకా వెంకటనారాయణ, కమ్మ కార్పోరేషన్ డైరెక్టర్ పుణ్య శ్రీనివాస్, కాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు, పంచాయతీ, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఈవీఎం గోదాములను భద్రంగా ఉంచాలి

**బాపట్ల, డిసెంబర్27, ప్రభాతవార్త:** ఈవీఎం గోదాములను భద్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ఈవీఎం గోదాముల త్రైమాసిక పరిశీలనలో భాగంగా కలెక్టర్ శనివారం స్థానిక ఈవీఎం గోదాములను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో గోదాములను తెరిచి ఈవీఎం యంత్రాలు, వి.వి.పాట్స్ ను ఆయన పరి శీలించారు. గోదాములకు వేసిన తాళాలు, భద్రత, సంబంధిత దస్త్రాలను పరిశీలించారు. ఈవీఎం గోదాముల భద్రతపై ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలను పరిశీలించాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనలను అనుసరించి తనిఖీలు చేయాల్సి ఉందన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం ఉండరాదన్నారు. విధులలో ఉన్న పోలీసుల కొరకు గోదాముకు వెలుపలవైపు గదిని, మరుగుదొడ్లను నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డిఓ పి గ్లోరియా, ఎన్నికల విభాగం, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ పర్యవేక్షకులు షేక్ షఫీ, బిజెపి నాయకులు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి రవి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు బాలాజీ, వైసిపి నాయకులు మాల్యాద్రి, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



### నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించే ఈవెంట్స్‌కు తప్పనిసరిగా

## పోలీసు శాఖ నుండి అనుమతి తీసుకోవాలి

**బాపట్ల, డిసెంబర్27, ప్రభాతవార్త:** నూతన సంవత్సరం, ఇతర వేడుకల సందర్భంగా రిసార్ట్స్, రెస్టారెంట్లు, హోటళ్లలో ఏవైనా కార్యక్రమాలు నిర్వహించాలంటే తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని. లిక్కర్ పార్టీలకు అనుమతి లేదని, అటువంటివి ఎవరైనా నిర్వహిస్తే ఉపేక్షించబోమని, చట్ట వ్యతిరేకంగా ఏవైనా కార్యక్రమాలు చేపడితే చర్యలు తీవ్రంగా ఉంటాయని జిల్లా ఎస్పీ

> -అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
> -రాత్రి సమయాల్లో బీచ్ ఏరియాలలో ఎవరు ఉండకూడదు
> -పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న బాపట్ల జిల్లాకు మంచి గుర్తింపు వచ్చే విధంగా నడుచుకోవాలి.
> **జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్**

ఉమామహేశ్వర్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలులో బాపట్ల జిల్లా పరిధిలోని ప్రధానంగా సూర్యలంక, పాండురంగాపురం, వాడరేవు, రామాపురం బీచ్‌లు తదితర ముఖ్య ప్రదేశాలలో ఉన్న రిసార్ట్స్, హోటల్ నిర్వాహకులతో జిల్లా ఎస్పీ శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లాకు విశాలమైన సముద్ర తీరం ఉందన్నారు. జిల్లాలో సుమారు 60 రిసార్ట్స్, హోటల్ లు ఉన్నాయని, ఇవి మరింతగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాంతాలకు చుట్టుపక్క జిల్లాలతో పాటు తెలంగాణ వంటి ఇతర రాష్ట్రాల నుండి కూడా అధిక సంఖ్యలో యాత్రికులు వస్తుంటారన్నారు. ప్రభుత్వం కూడా బాపట్ల జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికా పరంగా ముందుకు వెళ్తోందన్నారు. సూర్యలంక సముద్ర తీరాన్ని మరింత పర్యాటక సుందరంగా తీర్చిదిద్దేందుకు ఇటీవల ప్రభుత్వం నిధులను కూడా విడుదల చేయడం జరిగిందన్నారు.

పర్యాటకంగా అభివృద్ధి చెందడంలో రిసార్ట్స్, హోటల్ నిర్వాహకులు కూడా భాగస్వాములు కావాలని, జిల్లాకు పర్యాటకంగా రాష్ట్రంలో మంచి పేరు రావాలనేదే ముఖ్య ఉద్దేశమన్నారు. పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న బాపట్ల జిల్లాకు యాత్రికులు కుటుంబ సమేతంగా, స్నేహితులతో, బంధువులతో వచ్చి ఆహ్లాదకరంగా గడిపే విధంగా ఇక్కడి పరిస్థితులు ఉండాలన్నారు. ఆ దిశగా రక్షణ పరమైన భద్రతా చర్యలను చేపడుతున్నామన్నా రు. ఇతర ప్రాంతాలలో జరిగే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఇక్కడ జరగడానికి వీలులేదని, యాత్రికులకు మంచి వాతావరణం కల్పించాలన్నారు. సముద్ర తీర ప్రాంతాలలో ఉన్న హోటళ్లు, రిసార్ట్స్, రెస్టారెంట్ నిర్వాహకులు నూతన సంవత్సరం, ఇతర సందర్భాలలో కార్యక్రమాలు నిర్వహించేందుకు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి అనుమతి పొందాలన్నారు. లిక్కర్ పార్టీలు నిర్వహించరాదని, ఇతర చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే సంబంధిత నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చిన యాత్రికులు ఏ రిసార్ట్స్ లేదా హోటళ్లలో బస చేస్తారో, సంబంధిత నిర్వాహకులే వారి భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సముద్ర తీర ప్రాంతాలలో ఎలా ఉండాలి, చేయవలసినవి, చేయకూడని పనులు, అత్యవసర సమయాలలో సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు వంటి వివరాలతో కూడిన బోర్డులను యాత్రికులకు కనిపించే విధంగా రిసెప్షన్ వద్ద, డైనింగ్ ప్రదేశాలలో ఏర్పాటు చేయాలన్నారు. స్విమ్మింగ్ పూల్ వద్ద ఈత కొట్టేందుకు యాత్రికులు ఇష్టపడుతూ ఉంటారని, యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని వాటి వద్ద తప్పనిసరిగా గార్డులను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయాలన్నారు. మద్యం సేవించి ఎవరు సముద్రంలోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. యాత్రికులు రాత్రి సమయాలలో ఒంటరిగా సముద్రంలోకి వెళ్లరాదని తెలియజేయాలన్నారు.

మైనర్లు మాత్రమే వచ్చి రిసార్ట్స్, రెస్టారెంట్లు, హోటళ్లలో రూములు కోరితే వారికి ఇవ్వవద్దన్నారు. డిసెంబర్ 31 రాత్రి నుండి సంక్రాంతి పండుగ ముగిసే వరకు, ఆ తర్వాత కూడా సముద్ర తీర ప్రాంతాలలో ఎటువంటి అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగడానికి వీలు లేదన్నారు. రిసార్ట్స్, హోటళ్లు, రెస్టారెంట్ల పరిధిలో గానీ, వారు ఆతిథ్యం ఇచ్చిన వ్యక్తులు గానీ ఏవైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సంబంధిత నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు, చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్, సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, ఎస్‌బీ సీఐ జి. నారాయణ, బాపట్ల రూరల్ స్టేషన్ సీఐ కె. శ్రీనివాసరావు, చీరాల రూరల్ సర్కిల్ సీఐ పి. శేషగిరి, బాపట్ల జిల్లా పరిధిలోని సముద్ర తీర ప్రాంతాల్లో ఉన్న రిసార్ట్స్, హోటల్ యజమానులు, నిర్వాహకులు పాల్గొన్నారు.






## మలినినేనిలో ముగిసిన 36 గంటల హ్యాక్ థాన్

**వట్టిచెరుకూరు రూరల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** మండలంలోని పుల్లడిగుంట గ్రామ పరిధిలో ఉమ్మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన స్మార్ట్ లాట్ సిస్టమ్స్‌పై నిర్వహించిన 36 గంటల హ్యాకథాన్ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని కళాశాల చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళు శనివారం తెలిపారు. హ్యాకథాన్‌లో 210 మంది విద్యార్థులు 40 బృందాలుగా ఏర్పడి 40 వాస్తవ జీవిత సమస్యలకు 36 గంటల నిరంతర శ్రమతో వినూత్నమైన సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేశారని చెప్పారు. జ్యూరీ సభ్యులు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ బాలప్రసాద్ పెద్ది విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరిశ్రమలు ఆశించే నైపుణ్యాలు, సమస్యను అర్థం చేసుకునే విధానం, జట్టు సహకారం, నిరంతర అభ్యాసం వంటి అంశాలపై విపులంగా వివరించారు. కేవలం టెక్నాలజీ పరిజ్ఞానం మాత్రమే కాకుండా బృందంగా పనిచేసే సామర్థ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు బాధ్యతాయుతమైన వైఖరి ఉంటేనే పరిశ్రమల్లో నిలదొక్కుకోవచ్చని స్పష్టంచేశారు. మహమ్మద్ యూసఫ్ విద్యార్థులు సమస్యలను వాస్తవ అవసరాల ఆధారంగా విశ్లేషించి వినియోగ దారులకు ఉపయోగపడే పరిష్కారాలను రూపొందించాలని సూచించారు. ఒరుగంటి డిజైన్ థింకింగ్ సాయిశ్యామ్ యూజర్ ఎక్స్‌పీరియెన్స్ ప్రాముఖ్యతను వివరిస్తూ ఒకమంచి ఉత్పత్తి విజయంలో డిజైన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పంకజ్ దివాన్ స్టార్టప్ సంస్కృతి, ఆవిష్కరణలకు ఉన్న అవకాశాలు, హ్యాకథాన్ ప్రాజెక్టులను వాణిజ్య ఉత్పత్తులుగా ఎలా మార్చుకోవచ్చో వివరిం చారు. కె.శ్రీనిధిరెడ్డి పరిశ్రమలలో ఎదగడానికి అవసరమైన టెక్నికల్ స్కిల్స్‌తో పాటు సాఫ్ట్ స్కిల్స్, ప్రెజెంటేషన్ మరియు వ్యూహాత్మక ఆలోచన అవసరమని పేర్కొన్నారు. మధు వాడ్లమణి గ్లోబల్ ఇండస్ట్రీ అంచనాలు, నిరంతరం మారుతున్న సాంకేతిక ధోరణులకు అనుగుణంగా విద్యార్థులు తమను తాము అప్‌డేట్ చేసుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ చూపిన మూడు విజేత బృందాలకు బహుమతులు అందజేశారు. కళాశాల చైర్మన్ డా.మలినేని పేరుమాళ్లు మాట్లాడుతూ ఇలాంటి హ్యాకథాన్‌లు విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించి, పరిశ్రమలకు సిద్ధంగా మారేందుకు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి డా.డి.విజయసారధి, ప్రిన్సిపల్ డాక్టర్ జె.అప్పారావు, డైరెక్టర్ వెంకటేశ్వరావు, ఇంజనీరింగ్ డేన్, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## ప్రకృతి సిద్ధమైసన పద్ధతులలో వ్యవసాయం చేస్తే నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చు

**కర్లపాలెం, డిసెంబర్27, ప్రభాతవార్త:** రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా ప్రకృతి సిద్ధమైన పద్ధతులలో వ్యవసాయం చేయడం వల్ల నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయం డిస్ట్రిక్ ప్రాజెక్టు మేనేజర్ హుస్సేన్ అన్నారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయం, నేచురల్ ఫామింగ్ పై విఏఏలు, విఓఏలకు శనివారం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల నెలలోని సూక్ష్మజీవులు జీవ వైవిధ్యం వృద్ధి చెందుతాయన్నారు. తద్వారా వ్యవసాయంలో నాణ్యమైన ఉత్పత్తులతో పాటు ఖర్చులు తగ్గి భూమి కూడా సారవంతంగా ఉంటుందన్నారు. ప్రకృతి వ్యవసాయంలో ఆదర్శ రైతులు మోహిద్దీన్ బేగ్, శ్రీనివాసరావు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి సుమంత్ కుమార్, ఏ పి ఎం శ్రీనివాసులు, మాస్టర్ ట్రైనర్ శ్రీకాంత్, నాచురల్ ఫామింగ్ లక్ష్మీప్రసన్న, విస్తారణాధికారి భాగ్యలక్ష్మి, యూనిట్ ఇంచార్జి మన్నెం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## అరుదైన రాజనీతిజ్ఞుడు, అజాత శత్రువు అటల్ బిహారీ వాజ్‌పేయి

**గుంటూరు కల్చరల్, డిసెంబరు 27, ప్రభాతవార్త :** భారతదేశ రాజకీయ యవనికపై తనదైన ముద్ర వేసిన అరుదైన రాజనీతిజ్ఞుడు, అజాతశత్రువు, స్ఫూర్తి ప్రధాత అటల్ బిహారీ వాజ్‌పేయి అని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమంలో అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు సిహెచ్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గౌరవం పొందిన రాజనీతిజ్ఞుడు, అధికారం కంటే నైతికతను మిన్నగా బావించిన అరుదైన రాజకీయ నాయకుడు, దేశభక్తుడు, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి అన్నారు. విద్యావేత్త ఇ.చంద్రయ్య మాట్లాడుతూ వాజ్‌పేయి బిజేపి నుంచి తొలి ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టి విభిన్న భావజాలాల మిత్ర పక్షాలను కలుపుకొని విజయవంతంగా సంకీర్ణప్రభుత్వాన్ని నడిపారన్నారు. కార్యక్రమంలో న్యాయవాది అవధానుల హరి, అనంత రామయ్య, జయకుమార్, తదితరులు నివాళులర్పించారు.




## నేడు అవగాహన..లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, డిసెంబరు 27, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 18సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం కిడ్నీ, మూత్రసంబంధిత వ్యాధులపై సభ నిర్వహించనుంది. డిసెంబర్ 28 ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో జరిగే ఆరోగ్యసభకు సీనియర్ యురాలజిస్ట్ డాక్టర్ పి.రఘుశరత్ హాజరువుతారన్నారు. ఆరోగ్యాభిలాషులందరూ అవగాహన సంస్థ నిర్వహించే ఈ 375వ ఆదివారం ఆరోగ్యసభకు హాజరు కావలసిందిగా సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు.

## మానశిక అనారోగ్యాన్ని వెంటనే గుర్తించడం సాధ్యం కాని స్థితి : డాక్టర్ కె.సురేష్ కుమార్

**గుంటూరు కల్చరల్, డిసెంబరు 27, ప్రభాతవార్త :** తమను చిన్న చూపు చూస్తారనే భయంతో మానసిక అనారోగ్య స్థితిలో కెళ్ళినవారు చెప్పుకోలేక పోవడం, తొలి దశలో కుటుంబ సభ్యులు కూడా తమవారి మానసిక స్థితిని గుర్తించలేక పోవడం తదితరాల వల్ల ఈ మానసిక అనారోగ్యాన్ని వెనువెంటనే గుర్తించడం సాధ్యం కాని స్థితి నెలకొని ఉందని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో మానసిక అనారోగ్యానికి చికిత్స చేయించుకునేవారు చేసేవారు అన్న అంశంపై చర్చ జరిగింది. చర్చను ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కె.సురేష్‌కుమార్ ప్రారంభిస్తూ మనదేశంలో ప్రభుత్వాలకు, సమాజానికి, కుటుంబానికి ఎవరికీ పట్టని అత్యంత కీలకమైన సమస్యల్లో మానసిక అనారోగ్యం ఒక్కటన్నారు. అవగాహన యోగా కేంద్రం అధ్యక్షులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ శరవేగంతో సాగే పట్టణీకరణ, ఉద్యోగభద్రత జీవన వ్యయం పెరగటం వృత్తిలో నానాటికి అధికమవుతున్న పోటీ, సామాజిక మాధ్యమాలను అతిగాచూడడం, ఫోన్‌లో అధిక సమయం గడపటం, ఆన్‌లైన్ వేదింపులు మానసిక వ్యాదులకు మూలకారణమన్నారు. చర్చలో న్యాయవాది అవధానుల హరి, ఏ.వి.సాయిరామ్ తదితరులు ప్రసంగించారు.

## అభివృద్ధి పథమే 'కూటమి' ప్రభుత్వ నినాదం: ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

మాచర్ల, డిసెంబరు 27 ప్రభాతవార్త: అభివృద్ధి పథమే కూటమి ప్రభుత్వ నినాదమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మాచర్ల మండల పరిధిలోని నాగులవరం, కొప్పునూరు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రూ.8 లక్షల తో నిర్మించిన మినీ గోకులం






షెడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం గ్రామాల్లోని మౌలిక సదుపాయాల మెరుగుకు పాటుపడుతుందన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ వెలగపూడి లక్ష్మణదత్తు జయంతి

మాచర్ల, డిసెంబరు 27 ప్రభాతవార్త: కేసీపీ సంస్థల ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ వెలగపూడి లక్ష్మణదత్తు 88వ జయంతి వేడుకలు స్థానిక సిమెంటు కార్మాగారంలో ఘనంగా నిర్వహించారు. లక్ష్మణదత్తు జన్మదినాన్ని నాణ్యతా దినోత్సవంగా నిర్వహించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ



సందర్భంగా నరసరావుపేట డా॥ అంజిరెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితంగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఉద్యోగులకు విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఉద్యోగులకు స్వీట్లు పంచిపెట్టారు. నాణ్యతా దినోత్సవం మీద పోటీలు పెట్టారు. పోటీల్లో గెలుపొందిన వారికి సీనియర్ జనరల్ మేనేజరు వి.వెంకటరమణ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఓడీలు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మండల న్యాయసేవా కమిటీ ఆధ్వర్యంలో ఎన్విరాన్‌మెంటల్ డే

మాచర్ల, డిసెంబరు 27 ప్రభాతవార్త: మండల న్యాయసేవా కమిటి ఆధ్వర్యంలో ఎన్విరాన్‌మెంటల్‌డే కార్యక్రమాన్ని స్థానిక శ్రీసత్యసాయి హైస్కూల్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్రీనివాస్ కల్యాణ్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. విద్యార్థి దశ నుంచే తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పర్యావరణాన్ని కాపాడి భావితరాలకు మంచి వాతావరణాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్స్ ఎన్.అనిల్‌కుమార్, జక్కా శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ రమాదేవి, ఏజీపీ గంగుల శ్రీనివాసరావు, మాజీ ఏజీపీ జీవీ, మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు, శ్రీరామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## బున్నీనగర్ లెప్రసీ వ్యాధిగ్రస్తులకు త్వరలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు : ఆర్డీఓ

యడ్లపాడు, డిసెంబర్ 27, ప్రభాతవార్త : మండల పరిధిలోని బున్నీనగర్ లెప్రసీ వ్యాధిగ్రస్తులకు వీలైనంత త్వరలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని నరసరావుపేట ఆర్డీవో మధులత తెలిపారు. శనివారం మండల పరిధిలోని వంకాయలపాడు, చెంఘీస్ఖానపేట గ్రామాలలోని రెవెన్యూ ప్రాంతాల్లో ఆమె పర్యటించారు. ముందుగా బోయపాలెం గ్రామంలోని ఏపీ ఐఐసీ భూములను పరిశీలించి అక్కడినుండి బున్నీనగర్‌లోని లెప్రసీ కాలనీకి వెళ్లి స్థానికులతో క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ పక్కనే ఉన్న 498, 499, 500



సర్వే నంబర్లలో భూములను పరిశీలించారు. అక్కడ నుంచి బున్నీనగర్ వాసులతో కలసి కాలనీ సమీపంలోని ప్రభుత్వ భూముల వద్దకు వెళ్లారు. అక్కడ భారీగా గ్రావెల్ తవ్వకాలు చేసిన ప్రాంతాన్ని పరిశీలించి అధికారులపై ఆగ్రహం వ్యక్తపరిచారు. ఎంత కాలం నుంచి ఇక్కడ క్వారీయింగ్ జరుగుతుందని ప్రశ్నించారు. అక్కడ ఉన్న జేసీబీలను పోలీస్ స్టేషన్‌కు అప్పగించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 150ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని, ఆయా భూములు ప్రస్తుత స్థితిగతులను తెలుసుకునే ప్రక్రియలో భాగంగా రావటం జరిగిందన్నారు. అలాగే లెప్రసీకాలనీవాసులు గ్రీవెన్స్‌లో పెట్టుకున్న అర్జీలోని సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలనకు కలెక్టర్ ఆదేశాల మేరకు రావటం జరిగిందన్నారు. టెక్స్‌టైల్ పార్కు కోసం బోయపాలెంలో కేటాయించిన ప్రభుత్వ భూములు ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్నాయన్నారు. త్వరలోనే కోర్టు కేసును ఉపసంహరించుకునేలా చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తామన్నారు. బున్నీనగర్‌లో ఉన్న కుష్టువ్యాధిగ్రస్తులు గ్రీవెన్స్‌లో రాసుకున్న సమస్యలను పరిష్కారించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామన్నారు. ప్రధానంగా తాగునీరు, డ్రైనేజీ, హెల్త్ చెకప్‌లకు అవసరమైన గది ఏర్పాటు సంబంధించిన అంశాలను పరిశీలిస్తున్నామన్నారు. ఆర్డీవో వెంట తహశీల్దార్ విజయశ్రీ, మండల సర్వేయర్ సురేంద్రనాథ్, ఆర్ఐ సుబ్బారావు, వీఆర్వోలు, పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు.

## శ్రీ మహావిష్ణువు అలంకరణలో వడ్డవల్లి శ్రీవారు



సత్తెనపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త: సత్తెనపల్లి వడ్డవల్లి లో కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న శ్రీ రామాలయం, వేంకటేశ్వర స్వామి వార్ల దేవాలయం లో ధనుర్మాసం లో భాగంగా కల్యాణ శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి ప్రతి శనివారం ప్రత్యేక అలంకరణలో భాగంగా శ్రీమహావిష్ణువు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు... స్వామివారి ని దర్శనం చేసుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# పల్నాడు జిల్లా వార్త



## రైతుల ప్రయోజనాలే నూతన పాలకవర్గం పరమావధి కావాలి : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త: రాష్ట్ర మిర్చి రైతుల ప్రయోజనాలు, క్రయవిక్రయాల్లో వారు ఎదుర్కొనే సమస్యల పరిష్కారమే ప్రధానాంశంగా గుంటూరు మిర్చియార్డ్ నూతన కార్యవర్గం నిబద్ధతతో పనిచేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. మిర్చి క్రయవిక్రయాల్లో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, కూటమిప్రభుత్వానికి రైతాంగంలో మంచిపేరు వచ్చేలా పనిచేయాలని ప్రత్తిపాటి నూతన ఛైర్మన్ కు సూచించారు. గుంటూరు మిర్చియార్డ్ నూతన ఛైర్మన్ గా నియమితులైన కుర్రా అప్పారావు శనివారం మాజీమంత్రి ప్రత్తిపాటిని కలిసి, మర్యాదపూర్వకంగా ఆయనతో సమావేశమయ్యారు. స్థానిక క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన అప్పారావును సన్మానించి, అభినందించిన ప్రత్తిపాటి, రైతుల ప్రయోజనాలే లక్ష్యంగాయార్డ్‌కార్యకలాపాలుకొనసాగించాలని సూచించారు. గత ప్రభుత్వంలో రైతుల యార్డుకు




వెళ్లడానికే భయపడ్డారు.. గత ప్రభుత్వంలో ఎన్నో అవకతవకలు, అవినీతి వ్యవహారాలకు కేంద్ర బిందువుగా మారిన మిర్చియార్డుకు వెళ్లడానికే రైతులు భయపడ్డారని, తమ పంటఉత్పత్తుల్ని అమ్ముకోవడానికి కూడా కమీషన్లు చెల్లించాల్సి న దుస్థితి ఎదుర్కొన్నారని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. పాదర్శక, ప్రజారంజక పాలన సాగిస్తున్న కూటమిప్రభుత్వంలో ఎలాంటి మోసాలు, సమస్యలు లేకుండా రైతుల్లో చెరగని ముద్రపడేలా నూతన పాలకవర్గం తమ పనితీరుతో మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని ప్రత్తిపాటి సూచించారు ప్రతి రైతూ గర్వంగా ఇది మా యార్డ్.. మా ప్రభుత్వం అనుకునేలా నూతన పాలకవర్గం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలని, అన్నదాత ప్రయోజనాలే పరమావధిగా కొత్త పాలక వర్గం వినూత్నసంస్కరణలు చేపట్టాలని సూచించారు. గతంలో మన్నవ సుబ్బారావు హాయాంలో రైతులకు ఉపయోగపడేలా, కొన్ని మంచి నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. కూటమిప్రభుత్వ ఆశీస్సులతో ఆసియాలోనే అతిపెద్దదైన గుంటూరు మిర్చియార్డ్ నూతన ఛైర్మన్ గా వివాదరహితుడు, రైతుపక్షపాతి అయిన కుర్రా అప్పారావు నియామకానికి కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లకు, ఉమ్మడి గుంటూరు జిల్లా కూటమి నాయకత్వానికి ఈ సందర్భంగా ప్రత్తిపాటి, కుర్రా అప్పారావు కృతజ్ఞతలు తెలియచేశారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు , జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు ముద్దన నాగేశ్వరరావు, కొండ్రుగుంటూ శ్రీను, గంగా శ్రీనివాసరావు, శివరామకృష్ణ, పిల్లి కోటేశ్వరరావు , టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం వచ్చాకే వైద్యరంగం మెరుగుపడింది


చిలకలూరిపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త: కూటమిప్రభుత్వం ఏర్పడ్డాకే ప్రజలకు ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని, వైద్యరంగం మెరుగుపడిందని, చిలకలూరిపేట ఏరియా ఆసుపత్రి ఇతర నియోజకవర్గాల ప్రజలకు కూడా నాణ్యమైన వైద్యసేవలు అందిస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన స్థానిక 100 పడకల ఆసుపత్రి అభివృద్ధి కమిటీ 6వ సలహా సమావేశంలో పాల్గొని అభివృద్ధి పనులపై సమీక్షించారు.



సకాలంలో అభివృద్ధి పనులు పూర్తికాకుంటే కాంట్రాక్ట్ రద్దు చేస్తాం.. సమావేశానంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ.. అన్ని విభాగాల్లో సరిపడా వైద్యసిబ్బంది ఉన్నారని, అవసరమైన పరికరాల్ని కూడా సమకూర్చామని, పేదలకు ఉత్తమమైన వైద్యసేవలు అందించాలని ఆదేశించడం జరిగిందన్నారు. కూటమిప్రభుత్వం ఆసుపత్రి అభివృద్ధికోసం కేటాయించిన రూ.9కోట్ల నిధులకు సంబంధించిన పనుల జాప్యంపై గుత్తేదారుకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. పనులు సకాలంలో పూర్తిచేయాలని, లేకుంటే కాంట్రాక్ట్ రద్దు చేయడానికి కూడా వెనుకాడమని చెప్పినట్టు ప్రత్తిపాటి తెలిపారు. తాత్కాలిక అవసరాలకు కూడా నిధుల కొరత లేదన్న ప్రత్తిపాటి.. గతంలో కంటే ఓపీలు పెరిగాయన్నారు. పేదలకు ఇబ్బంది లేకుండా ఉత్తమమైన వైద్యసేవలు అందించినప్పుడే వైద్యసిబ్బందికి, ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందన్నారు. ప్రహరీ నిర్మాణంతో పాటు, మిగిలిన పనులన్నీ పూర్తయితే ఏరియా ఆసుపత్రి రూపురేఖలే మారిపోతాయన్నారు. చంద్రబాబు ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఎన్టీఆర్ వైద్యసేవ కింద మెరుగైన వైద్యసేవ లు అందించడంతో పాటు, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడేవారికి అడిగిన వెంటనే సీఎంఆర్ఎఫ్, ఎల్.ఓ.సీలు కూడా అందచేస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. అవినీతికి ప్రాధాన్యమిచ్చి.. ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేశారు. గతంలో ఈ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహించిన ఆరోగ్యశాఖమంత్రి అవినీతికి ప్రాధాన్యమిచ్చి, ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేశారని ప్రత్తిపాటి తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలోని ఆసుపత్రిని సర్వహంగులతో తీర్చిదిద్దే అవకాశమున్నా, ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కూటమిప్రభుత్వం వచ్చాకే ఆసుపత్రి అభివృద్ధి, వైద్యసిబ్బంది పనితీరు మెరుగుపడిందన్నారు. గత ప్రభుత్వం తమకు కమీషన్లు రావనే ఎలాంటి సమావేశాలు నిర్వహించలేదన్నారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టీడీపీ నాయకులు మురకొండ మల్లిబాబు, హాస్పిటల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు డాక్టర్ ముప్పాల హనుమంతరావు, శ్రావణి, ఆసుపత్రి సూపరిడెంట్ శ్రీనివాసరావు, డాక్టర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో 4ఫేజ్ రీసర్వే గ్రామసభ, ర్యాలీ

సత్తెనపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త: సత్తెనపల్లి మండలం కట్టమూరు, లక్కరాజు గార్లపాడు గ్రామాల్లో 4ఫేజ్ రీ సర్వే లో భాగంగా గ్రామసభ మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. సత్తెనపల్లి తహశీల్దార్ , రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్ లు, గ్రామ



రెవెన్యూ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 'దరువూరి', తదితరులకు ఎమ్మెల్యే కన్నా అభినందన

సత్తెనపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త: సత్తెనపల్లి రఘురామ్ నగర్‌లోని స్థానిక ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కార్యాలయంలో ఎమ్మెల్యే కన్నా ఇటీవల జిల్లా టిడిపి కార్యవర్గంలో నియమితులైన వారికి అభినందనలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కమిటీలో నూతనంగా నియమింపబడిన



జిల్లా పార్టీ ఉపాధ్యక్షునిగా దరువూరి నాగేశ్వరరావు , జిల్లా అధికార ప్రతినిధి గా పూజుల వెంకట కోటయ్య , జిల్లా కార్యనిర్వహక కార్యదర్శులుగా గొర్రెపాటి సుశీల ,అట్లూరి పుల్లమ్మ ,, జిల్లా కార్యదర్శి గా సయ్యద్ మాబు తదితరులను ఈసందర్భంగా ఎమ్మెల్యే కన్నా అభినందించారు.

## పార్టీలో, పాలనలో మహిళల భాగస్వామ్యం.. ప్రగతికి.. ప్రజా సంక్షేమానికి దోహదం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ పదవులు, ప్రభుత్వ విభాగాల నియామకాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యత.. రాష్ట్ర ప్రగతికి, ప్రజా సంక్షేమానికి ఎనలేని దోహదం చేస్తుందని, తెలుగు మహిళల



శక్తియుక్తులు ప్రపంచానికి తెలిసేలా చేసిన నాయకుడు చంద్రబాబు అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. శనివారం తనతో మర్యాదపూర్వకంగా సమావేశమైన నరసరావుపేట లోక్ సభ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శిగా ఇటీవల నియమితురాలైన శ్రీమతి అమరా రమాదేవి, పట్టణంలోని మూడు అన్నా క్యాంటీన్లకు కొత్తగా నియమింపబడిన ఛైర్మన్లు శ్రీమతి పాములపాటి శివమ్మ, శ్రీమతి రాయని హరిత, శ్రీమతి కనమర్లపూడి లక్ష్మీ తిరుమల లను, ప్రత్తిపాటి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అధిష్టానం.. ప్రభుత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని మహిళా నాయకులు నిలబెట్టుకోవాలని, ప్రజాసేవతో పాటు.. సమస్యల పరిష్కారం.. అనంతరం ఇటీవల పదవులు పొందిన తెలుగు మహిళా నాయకులకు నియోజకవర్గ వర్గ మహిళా అధ్యక్షురాలు అద్దంకి అనిత, ప్రధాన కార్యదర్శి గుదే అంజలి, అంగన్వాడీ నియోజకవర్గ ఎస్.హెచ్.జి నల్లమోతు ఉదయ లక్ష్మీ, పట్టణ అధ్యక్షురాలు కునాల ప్రమీల లను అభినందించి, సన్మానించారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, గంగా శ్రీనివాసరావు, మురకొండ మల్లిబాబు, తెలుగు మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కందిమళ్ల నాగేశ్వరరావుకు ప్రత్తిపాటి పరామర్శ

చిలకలూరిపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ నాయకులు కందిమళ్ళ రఘురామారావు సోదరుడు కందిమళ్ళ నాగేశ్వరరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా, శనివారం గుంటూరు పట్టణంలోని వారి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకొని, వారిని పరామర్శించిన శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు.



## 'శివారు ప్రాంతాల్లోని బ్రిడ్జిలను సుందరంగా తీర్చిదిద్దాలి'

చిలకలూరిపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శనివారం చిలకలూరిపేట మున్సిపల్ కమీషనర్ ని మర్యాద పూర్వకంగా కార్యాలయంలో కలవడం జరిగింది. పట్టణ రహదారులు,ప్రధాన కూడళ్లు పరిశుభ్రంగా ఉన్నాయి. కానీ శివారు ప్రాంతాల్లో, వోగేరు వాగుకు ఇరువైపులా,గణపువరం వంతెన,ఒంగోలు బ్రిడ్జి,పసుమర్రు వంతెన, బ్రహ్మంగారి గుడి వద్ద వంతెన ల వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలు మరియు పట్టణంలో నుండి వచ్చే మురుగు నీరు వాగులో ప్రవహించే నీటిలో కలిసి కలుషితం అవుతుంది. దీంతో ప్రజలకు, జంతువులకు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున తగు చర్యలు తీసుకోవాలని వ్యర్థాలను మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలించి పట్టణాన్ని సుందరంగా ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబుకు వినతి పత్రం అందజేసిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఖండ కార్యవాహ చంద్రపట్ల సీతారామాంనేయులు సహకార్యవాహ వెలంపల్లి శ్రీరాములు, పోలూరు శ్యాం మోహన రావు,పర్యావరణ ప్రముఖ్ కూనిశెట్టి ప్రసాద్,కబళా సురేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## గర్భాశయ క్యాన్సర్‌పై అవగాహన

చిలకలూరిపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త: రోటరీ క్లబ్ మరియు ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో ఈరోజు మురికిపూడి జిల్లా ప్రజా పరిషత్ స్కూల్ నందు గర్భాశయ



ముఖద్వార క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం జరిపి 9 నుంచి 14 సంవత్సరాల బాలికలకు ఎంతో విలువైన వ్యాక్సిన్ వేయించడానికి అనుమతి పత్రాలు తీసుకోవడం జరిగింది స్కూల్ హెచ్ఎం ధనలక్ష్మి గారు సహకారంతో కార్యక్రమం జయప్రదంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ జయలక్ష్మి,పాస్ట్ ప్రెసిడెంట్ మారెళ్ళ ఇందిరా కార్యదర్శులుగా ఉన్నారు

## యలగాల శ్రీనివాసరావుకు ఘననివాళి



చిలకలూరిపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణం లోని, 8వ వార్డు యాదవుల బజార్ లో తెలుగుదేశం పార్టీ నాయకులు యలగాల శ్రీనివాసరావు పెద్దకర్మ కార్యక్రమానికి హాజరై, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు.

## సుబానికి పరామర్శ

చిలకలూరిపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని, మద్దినగర్ కి చెందిన జింకలపాలెం సుభాని ( హాఫిసాబ్ ) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా, శనివారం పట్టణంలోని వారి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకొని, వారిని పరామర్శించిన , శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుతదితరులు



## బాల్య వివాహాల నిషేధ చట్టంపై అవగాహన

చిలకలూరిపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త: ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ కే. నరేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు, ఈరోజు భారతరత్న ఇందిరాగాంధీ మున్సిపల్ హై స్కూల్ (బి.ఆర్.ఐ.జి), చిలకలూరిపేట నందు చదివే విద్యార్థినులకు "బాల్య వివాహాల నిషేధ చట్టం. 2006" పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సు చిలకలూరిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి. వీ. హెచ్. ఎస్. ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సదస్సులో బాలికలకు 18 ఏళ్ల వయస్సు నిండకుండా, బాలురకు 21 ఏళ్ల వయసు నిండకుండా వివాహాలు జరిపిస్తే చట్టప్రకారం నేరంగా పరిగణించబడుతుందని, ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నప్పుడు బాలబాలికలు చట్టం ప్రకారం రక్షణలు పొందవచ్చని, ఇలాంటి సందర్భంలో తల్లిదండ్రులు, వివాహము నిర్వహించిన వారు, బంధువులు మరియు సహకరించిన వారు అందరూ నేరస్తులుగా పరిగణించబడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోతుల వెంకట్, రామాంజనేయులు, భాను ప్రసాద్, సిడిపిఓ శాంత కుమారి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు గేరా నాగేశ్వరరావు ,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే 'ప్రజాదర్బార్'

సత్తెనపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కార వేదిక( ప్రజా దర్బార్) కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణకు ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించిన కన్నా ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు. గృహ,పెన్షన్, వైద్యం,పలు సమస్యలు తీసుకొచ్చారని, సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అందరి సమస్యలు పరిష్కరిస్తామని, ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు .

## ఉయ్యూరు శ్రీనివాస్‌రెడ్డికి ఘన నివాళి

ముప్పాళ్ల: ముప్పాళ్ళ మండలం చాగంటి వారి పాలెం గ్రామానికి చెందిన ఉయ్యూరు శ్రీనివాస్ రెడ్డి ఇటీవల పరమపదించారు. దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి, డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. రెండ్డేదుల వెంకటేశ్వర్ రెడ్డి, మధిర వెంకటేశ్వర రెడ్డి, మధిర రామకృష్ణ రెడ్డి, మధిర శ్రీనివాస్ రెడ్డి, మధిర హర్షవర్ధన్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.



8exHMNWJQE 8 VJA_8exHMNWJQE.qxd 27/Dec/25 11:28 PM Page 1



## సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించాలి

### సింగరేణి డైరెక్టర్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చిన హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్27:** తక్షణమే మెడికల్ బోర్డు పెట్టి మానవతా దృక్పథంతో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించాలని బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల సమస్యలపై డైరెక్టర్ గౌతమ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తక్షణమే మెడికల్ బోర్డు పెట్టి సింగరేణి కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వండి లేదంటే వారందరితో ప్రజా భవన్ ముట్టడి చేస్తాం మని హెచ్చరించారు. డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను సింగరేణి డైరెక్టర్‌కు దృష్టికి తీసుకెళ్లామని, గతంలో చంద్రబాబు డిపెండెంట్ ఉద్యోగాలను రద్దు చేస్తే ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చాక డిపెండెంట్ ఉద్యోగాలను కెసిఆర్ పునరుద్ధరించారని పేర్కొన్నారు. 40 వేల సింగరేణి ఉద్యోగుల్లో 20 వేల మంది డిపెండెంట్ ఉద్యోగులే.. వారిని నియమించి ఉద్యోగులను, సంస్థను కాపాడింది కెసిఆర్ అని చెప్పారు. నెలకు రెండు సార్లు మెడికల్ బోర్డు, అలియాస్ పేర్లను కన్సిడర్ చేస్తాం అంటూ హామీలను ఇచ్చి రెండేళ్లలో రెండు సార్లు మెడికల్ బోర్డు పెట్టారు, కార్మికులపై పగపట్టినట్టు రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. కాళ్ళు లేని వారిని, కండ్లు కనిపించని వారిని, గుండెకు బైపాస్ సర్జరీ అయినా వారిని కూడా ఉద్యోగం చెయ్యాలని ఇబ్బంది పెడుతున్నారు ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. కార్మిక కంటక ప్రభుత్వం, కార్మికులను గోసపెట్టుకునే ప్రభుత్వం, మానవత్వం లేని ప్రభుత్వం అని విమర్శలు చేశారు. తక్షణమే మెడికల్ బోర్డు పెట్టి మానవతా దృక్పథంతో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి హయాంలో సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్ర జరుగుతుంది. కరంట్‌కు బొగ్గును తీసుకోని బిల్లులు చెల్లించడం లేదు. సింగరేణి అప్పుల పాలయ్యే పరిస్థితి ఉందన్నారు. జీతాలకు డబ్బులు లేక ఓడి తీసుకుని జీతాలు ఇచ్చే పరిస్థితి. రేవంత్ వచ్చాక రూ.50,000 కోట్ల అప్పుల్లో సింగరేణి ఉందన్నారు. ఆర్థిక మంత్రిగా ఉండి సింగరేణి గొంతు కోయడం తగునా భట్టి విక్రమార్క, నీ సోకుల కోసం ఫుట్ బాల్ ఆడటం కోసం సింగరేణి సొమ్ము కోట్ల రూపాయలను ఎలా ఖర్చు చేస్తారు. నీ అయ్య సొమ్మా అది రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. రేపు బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఫుట్ బాల్ మ్యాచ్ కోసం వాడిన రూ.కోట్ల పై ఎంక్వయిరీ వేసి కారకులను బొక్కలో వేయిస్తాం హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో సింగరేణికి ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలనీ డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఏడవ గ్యారంటీ ప్రజాస్వామ్యం అన్నారు. ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తున్నారు. ఉక్కు పాదంతో అణిచివేస్తున్నారు.. వారికి ధర్నా చేసే హక్కు లేదా, దరఖాస్తు ఇచ్చే హక్కు లేదా? ఇదేనా మీరు ఇస్తానన్న ఏడవ గ్యారంటీ. జర్నలిస్టులకు కేసీఆర్ 26,000 అక్రిడేషన్ కార్డులు ఇచ్చారు. రిపోర్టింగ్ జర్నలిస్టులకు, డెస్క్ జర్నలిస్టులకు అనే తేడా లేకుండా అక్రిడేషన్ కార్డులు ఇచ్చారు. మేము అధికారంలోకి వస్తే ఇండ్లు ఇస్తాం, ఇంటి స్థలాలను ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి అక్రిడేషన్ కార్డులను 10 వేలకు తగ్గించడం దుర్మార్గం. బిఆర్ఎస్ పార్టీ పక్షాన దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. సోషల్ మీడియా, యూట్యూబ్ జర్నలిస్టులను టెర్రరిస్టులుగా పోల్చడం దారుణం. జర్నలిస్టుల పోరాటానికి బిఆర్ఎస్ పూర్తి మద్దతు తెలుపుతుంది. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో జర్నలిస్టుల తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు.

# హైదరాబాద్‌లో 15 శాతం తగ్గిన నేరాలు

### పెరిగిన శిక్షల శాతం.. ఈ యేడాది పండగలు, వేడుకలు, ప్రశాంతం

### నగరంలో శాంతి భద్రతలు భేష్

### రాజకీయ నేతల ఆరోపణలు నిరాధారం

### వార్షిక మీడియా సమావేశంలో సిటీ కొత్వాల్ సజ్జనార్ వెల్లడి

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** జంట నగరాలలో 2025లో నేరాలు 15 శాతం తగ్గాయని, ఇదే సమయంలో నేరగాళ్ల పట్టివేత, శిక్షల శాతం కూడా పెరిగిందని సిటీ కొత్వాల్ సజ్జన్నార్ తెలిపారు. ఈ యేడాది పండగలతో పాటు వేడుకలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సాఫీగా జరిగిందని, శాంతి భద్రతలు కూడా సవ్యంగానే వున్నాయని, నేరాలను కూడా కట్టడి చేశామని, ఈ విషయంలో రాజకీయ నేతలు చేస్తున్న విమర్శలు నిరాధారమని ఆయన కొట్టివేశారు. బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో శనివారంనాడు సిటీ పోలీసు విభాగం 2025 వార్షిక నివేదికను కమిషనర్ తొలిసారిగా డిజిటల్‌గా విడుదల చేసి అనంతరం మ్యానువల్‌గా కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటీ పోలీసు విభా గానికి ఈ ఏడాది అన్ని విభాగాల్లో బాగా కలిసి వచ్చిందని మొత్తం మీద అన్ని రకాల నేరాలు 15 శాతం తగ్గాయని, సైబర్ నేరాలు ఎనిమిది శాతం తగ్గాయని, ప్రజల్లో నేరాలపై అవగాహన కలిగినందుకు ఇది సాధ్యపడిందని ఆయన అన్నారు. అయితే పలురకాల సైబర్ నేరాలు ఇప్పటికీ ఆందోళన కలిగించే విధంగానే వున్నాయని ఆయన తెలిపారు. ఇందుకు అనేక కారణాలు వున్నాయని, ఇందులో ప్రజలు మరింత చైతన్యం కావాలని, లేనిదా నికి ఆశపడవద్దని ఆయన కోరారు. సైబర్ నేరాలలో దోపిడికి గురయ్యే సొమ్మును రాబట్టడం అంత సులభం కాదని ఆయన తెలిపారు. సైబర్ నేర గాళ్లు ప్రపంచ వ్యాప్తంగా ఏదో ఒకచోట వుండి ఇక్కడ నేరాలకు పాల్పడుతున్నందున అనేకసార్లు వారిని పట్టుకోవడం కూడా కష్టమవుతుందని ఆయన తెలిపారు. ఈ నేరాల నివారణకు ప్రజలు చైతన్యం కావడంతో పాటు పోలీసుల సూచనలను పాటించడం మంచిదని ఆయన తెలిపారు. సైబర్ నేరాల కట్టడికి సైబర్ సెక్యూరిటీ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని మరింత పటిష్టం చేశామని, ఈ క్రమంలోనే అనేక మంది నేరగాళ్లను అరెస్టు చేయడంతో పాటు బాధితులు పోగొట్టుకున్న సొమ్మును చాలా వరకు జప్తు చేయగలిగామని సజ్జన్నార్ తెలిపారు. సిటీలో ఆస్తుల చోరీల కేసులు చాలా వరకు తగ్గాయని, దీంతో పాటు వీటి రికవరీ (జప్తు చేయడం) కూడా పెరిగిందని కమిషనర్ తెలిపారు. నేరగాళ్ల పట్టివేత చాలావరకు పెరిగిందని, వీరికి శిక్షలు పడడం కూడా గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది పెరిగిందని, 2025లో శిక్షల శాతం రికార్డు స్థాయిలో 67గా వుందని ఆయన తెలిపారు. పోలీసుల సమిష్టి కృషికి ఇది ఒక నిదర్శనమని ఆయన తెలిసారు. ఈ ఏడాది సిటీ పోలీసు విభాగం అనేక అంశాలలో మంచి పురోగతిని సాధించిందని కమిషనర్ వెల్లడించారు. అన్ని పండగలు, వేడుకలతో పాటు ఉత్సవాలతో పాటు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా నిర్వహించడంలో పోలీసులు విజయం సాధించారని ఆయన తెలిపారు. శాంతి భద్రతల పరంగా కూడా సిటీ పోలీసు విభాగా నికి మెరుగ్గానే సాగిందని ఆయన అన్నారు. దేశ వ్యాప్తంగా నేరాల నివారణ, భద్రత విషయంలో హైదరాబాద్‌కు మంచి ర్యాంకు వుందని ఆయన వెల్లడించారు. మాదక ద్రవ్యాల విషయంలో సిటీ పోలీసు విభాగం మంచి ఫలితాలను సాధించిందని, నార్కోటిక్ బ్యూరోతో సమన్వయంగా వుంటూ అనేక మంది నేరగాళ్లను అరెస్టు చేయడంతో పాటు పెద్ద మొత్తంలో డ్రగ్స్‌ను జప్తు చేశామని కమిషనర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహితంగా చూడాలన్న సర్కారు సంకల్పాన్ని నెరవేర్చేందుకు సిటీ పోలీసు విభాగం తమ వంతు కృషి చేస్తుందని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో మాదకద్రవ్యాలు అమ్మేవారు ఎంతటి వారైనా ఊచలు లెక్కపెట్టవలసిందేనని ఆయన హెచ్చరించారు. జంట నగరాలలో రోడ్డు ప్రమాదాలు ఈ ఏడాది తగ్గాయని, మృతుల సంఖ్య కూడా తక్కువగానే వుందని ఆయన తెలిపారు. వచ్చే ఏడాది నగర వ్యాప్తంగా సిసి కెమెరాల ఏర్పాటు, వాటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన వెల్లడించారు. ఇప్పుడు 5.42 లక్షల సిసి కెమెరాలు వుండగా వీటి సంఖ్యను మరింత పెంచడంతో పాటు నిర్వహణ విషయంలో చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. సైబర్ నేరగాళ్లతో పాటు డ్రగ్స్ స్మగ్లర్ల భరతం పడతామని, ఇందుకోసం నిరంతరం నిఘా వుంటుందని ఆయన పేర్కొన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీ లేదని, వచ్చే ఏడాది డ్రోన్ల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తామని కమిషనర్ తెలిపారు. టెక్నాలజీని వాడి నేరాల నివారణకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా వుంచాలని, మైనర్లు డ్రైవింగ్ చేయకుండా చూడాలని ఆయన కోరారు. కాగా ఈ ఏడాది 31వ తేదీ రాత్రి సమయంలో జంట నగరాలలో నిర్వహించే నూతన సంవత్సర వేడుకలు అన్ని వర్గాల వారు ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎక్కడా అతి చేయరాదని కమిషనర్ కోరారు. అర్థరాత్రి ఒంటి గంటకు అన్నిచోట్ల వేడుకలు ముగించాలని, ఇందుకోసం అరగంట ముందు నుంచే నిర్వాహకులు సన్నాహాలు చేయాలని ఆయన సూచించారు. ఆయా ప్రాంతాల పోలీసులు 15 నిమిషాల ముందే వేడుకలు జరిగేచోట వుండి అంతా సాఫీగా ముగిసేలా సహకరిస్తారని ఆయన తెలిపారు. వేడుకల్లో ఎక్కడా డ్రగ్స్ వుండరాదని, ఒకవేళ వుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ విషయంలో నిర్వాహకుల కచ్చితంగా వ్యవహరించకుంటే వారిపైనా చర్యలు వుంటాయని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో క్రైం అండ్ సిట్ అదనపు పోలీసు కమిషనర్ శ్రీనివాస్, సిసిఎస్ జాయింట్ పోలీసు కమిషనర్ శ్వేత, ఆయా విభాగాల డిసిపిలు ఇతర అధికారులు పాల్గొన్నారు.




## అద్వాని కాళ్లదగ్గర కూర్చున్న వ్యక్తి నేడు ప్రధాని కాగలిగారు!

### బిజెపి ఆర్ఎస్ఎస్‌లను ప్రశంసిస్తూనే దిగ్విజయ్ సెటైర్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు దిగ్విజయ్ సింగ్ బీజేపీ, ఆరెస్సెస్‌లనుప్రశంసిస్తూచేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపడంతో ఆయన వెంటనే యూటర్న్ తీసుకున్నారు. తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని, తాను కేవలం వారి సంస్థాగత బలాన్ని మాత్రమే మెచ్చుకున్నానని వివరణ ఇచ్చారు. అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీతో కలిసి ఉన్న 1996 నాటి ఫొటోను దిగ్విజయ్ సింగ్ ఎక్స్‌లో పంచుకున్నారు. "ఆరెస్సెస్ స్వయంసేవకులు, జనసంఘ్ కార్యకర్తలు ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి స్థాయికి ఎదగడం వారి సంస్థాగత శక్తికి నిదర్శనం అద్వానీ కాళ్ల వద్ద కూర్చున్న నేత ఇవాళ ప్రధానిగా ఉన్నారని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. క్షేత్రస్థాయి కార్యకర్తలను అగ్ర నాయకత్వ స్థానాలకు ప్రోత్సహించడాన్ని ఆయన పరోక్షంగా ప్రశంసించారు. అయితే, ఈ పోస్టుపై తీవ్ర విమర్శలు రావడంతో ఆయన మీడియా ముందు స్పందించారు. నేను సంస్థాగత నిర్మాణాన్ని సమర్థిస్తాను. కానీ, ఆర్ఎస్ఎస్, ప్రధాని మోదీలకు వ్యతిరేకిని. నేను వారి సంస్థాగత బలాన్ని మాత్రమే పొగిడాను. బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలను ఎల్లప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉన్నానని స్పష్టం చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం జరుగుతున్న సమయంలోనే దిగ్విజయ్ ఈ ట్వీట్ చేయడం గమనార్హం. తన పోస్టుకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలను ట్యాగ్ చేయడంతో ఇది పార్టీ నాయకత్వానికి పంపిన అంతర్గత సందేశమా అనే ఊహాగానాలకు తెరలేపింది. ఈ వివాదంపై కాంగ్రెస్ ఎంపీ కుమారి సెల్జా స్పందిస్తూఎవరూ ఎవరినీ పొగడలేదని, తప్పుడు ప్రచారం చేయవద్దని అన్నారు. మరోవైపు బీజేపీ అధికార ప్రతినిధి సీఆర్ కేశవన్ ఈ అంశంపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌లో నియంతృత్వ పోకడలు ఉన్నాయంటూ దిగ్విజయ్ చేసిన వ్యాఖ్యలపై రాహుల్ ధైర్యంగా స్పందిస్తారా అని ప్రశ్నించారు. ఆరెస్సెస్‌లో సాధారణ కార్యకర్తగా పనిచేసి, అద్వానీ వంటి నాయకుడి పాదాల వద్ద నేలపై కూర్చున్న నరేంద్ర మోదీ ఆ తర్వాత ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా ఎదిగారని కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టారు. గుజరాత్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో అద్వానీ కుర్చీలో కూర్చుని ఉండగా, నరేంద్ర మోదీ ఆయన కాళ్ల వద్ద కూర్చున్నప్పటి ఒకప్పటి ఫొటోను ఆయన పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధాని నరేంద్ర మోదీని ప్రశంసిస్తుండటం కాంగ్రెస్ పార్టీకి ఆగ్రహం తెప్పిస్తోంది. ఇప్పుడు థరూర్ బాటలో దిగ్విజయ్ సింగ్ బీజేపీ, ఆరెస్సెస్‌పై ప్రశంసలు కురిపించడం గమనార్హం. నేను ఇటీవల ఒక ఫొటోను చూశాను. అది చాలా ఆసక్తికరంగా ఉంది.

## కెనడాలో భారత మహిళలకోసం ' వన్‌స్టాప్ సెంటర్ ఫర్ వుమన్'

**టొరాంటో, డిసెంబరు 22:** కెనడాలోని భారతీయ మహిళలకు సెక్యూరిటీ, భరోసా కల్పించే దిశగా టొరంటోలోని భారత కాన్సులేట్ జనరల్ ఒక గొప్ప అడుగు వేసింది. ఆపదలో ఉన్న భారతీయ మహిళలకు అండగా నిలిచేందుకు వన్ స్టాప్ సెంటర్ ఫర్ వుమెన్ (ఓఎస్‌సీడబ్ల్యూ)ను ప్రారంభించింది. కెనడాలో నివసిస్తున్న భారతీయ మహిళలు ఎదుర్కొనే గృహ హింస, కుటుంబ వివాదాలు, వేధింపులు, చట్టపరమైన సవాళ్లను పరిష్కరించడమే లక్ష్యంగా ఈ వన్ స్టాప్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఇటీవల టొరంటోలో ఒక భారతీయ మహిళ హత్యకు గురైన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ సేవలను మరింత వేగవంతం చేసింది. బాధిత మహిళలకు చాలా సదుపాయాలు అందుబాటులో ఉంటాయి. మానసిక ఒత్తిడిలో ఉన్న మహిళలకు తక్షణమే కౌన్సిలింగ్ ఇస్తారు. వారికి నైతికంగా మద్దతు ఇస్తారు. కెనడా స్థానిక చట్టాలకు లోబడి న్యాయ సలహాలు, సహాయం చేస్తారు. స్వచ్ఛంద సంస్థల (ఎన్జీఓల) సమన్వయంతో కెనడాలో ఉన్న భారతీయులకు సామాజిక మద్దతును కల్పిస్తారు. భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం కెనడాలో అత్యంత అవసరమైన వారికి నియమిత పద్ధతిలో ఆర్థిక తోడ్పాటును అందిస్తారు.

ఈ వన్ స్టాప్ సెంటర్ ఫర్ వుమెన్ పూర్తిగా ఒక మహిళా అడ్మినిస్ట్రేటర్ పర్యవేక్షణలో పనిచేస్తుంది.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో ఛార్జిషీట్ దాఖలు

### ఛార్జిషీట్‌లో 23 మంది నిందితులు

### ఎ-1గా థియేటర్ యాజమాన్యం, ఎ-11గా అల్లు అర్జున్

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి పోలీసులు నాంపల్లి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఇందులో ఎ1గా సంధ్య థియేటర్ యాజమాన్యం, ఎ 11గా అల్లు అర్జున్ పేరును పొందుపరిచారు. మొత్తం 23 మంది పేర్లను పోలీసులు ఛార్జిషీట్‌లో నమోదు చేయగా ఇందులో ఎనిమిది మంది అల్లు అర్జున్ భద్రతను పర్యవేక్షించే బౌన్సర్లున్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై ఏడాది తరువాత పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. గత ఏడాది డిసెంబరు ఐదవ తేదీన అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 విడుదల కాగా అంతకు ఒకరోజు ముందు నాలుగవ తేదీన పలుచోట్ల ప్రీమియర్ షోలు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా జంట నగరాలలో వున్న పురాతన థియేటర్ సంధ్యలో రాత్రి 9.30 గంటల సమయంలో పుష్ప 2 బెనిఫిట్ షో వేశారు. అభిమానులతో కలిసి సినిమా చూసేందుకు అల్లు అర్జున్ థియేటర్‌కు వచ్చాడు. ఈ సమయంలో అల్లు అర్జున్ అభిమానులు భారీగా తరలిరావడంతో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. బెనిఫిట్ షోకు అల్లు అర్జున్‌ను రావద్దని పోలీసులు కోరగా ఆయన రావడం వివాదానికి దారితీసింది. అల్లు అర్జున్ థియేటర్‌కు వచ్చిన సమయంలో థియేటర్ వద్ద తోపులాట జరిగి, తొక్కిసలాటకు దారితీయడంతో కొందరు కిందపడి గాయపడ్డారు. వీరిలో రేవతి (36) అనే మహిళ మరణించగా ఆమె కుమారుడు ఏడేళ్ల శ్రీతేజ్ తీవ్రంగా గాయపడి ఇప్పటికీ చికిత్స పొందుతన్నాడు. దీనిపై చిక్కడపల్లి పోలీసులు సంధ్య థియేటర్ యాజమాన్యంతో పాటు అందులో పనిచేసే అధికారులు, అల్లు అర్జున్, ఆయన వ్యక్తిగత భద్రతా సిబ్బందిపై కేసు నమోదు చేశారు. థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటన జరిగిందని, పోలీసుల సూచనలను బేఖాతరు చేయడం వల్ల ఒక మహిళ చనిపోయిందని పోలీసులు నమోదు చేసిన కేసులో వెల్లడించారు. ఈ కేసులో అల్లు అర్జున్ సహా అందరిని అరెస్టు చేసి జైలుకు తరలించారు. సంధ్య థియేటర్ యాజమాన్యం సహా అందరిని అరెస్టు చేయడం ఎలా వున్నా అల్లు అర్జున్‌ను అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించడం అప్పట్లో సంచలనం రేపింది. ఒకరోజు జైల్లో వున్న అల్లు అర్జున్ మరుసటి రోజున బెయిలుపై విడుదలయ్యారు. దీని తరువాత తొక్కిసలాటలో తన తప్పేమిలేదని అల్లు అర్జున్ మీడియా తో మాట్లాడుతూ చెప్పగా పోలీసులు మొత్తం ఘటనపై వీడియోలు చూపుతూ, అల్లు అర్జున్ తప్పిదం వుందని వెల్లడించారు. దీని తరువాత రెండు నెలల అనంతరం సినీ పెద్దలు ఈ కేసుకు సంబంధించి దిగివచ్చి తొక్కిసలాట ఘటనలో మరణించిన మహిళ కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వడం తో పాటు ఆమె కుమారుడికి వైద్యం చేయించేందుకు ముందుకు రావడంతో వివాదం కొంత సద్దుమణిగింది. ఈ కేసులో పదుల సంఖ్యలో సాక్షులను విచారించిన పోలీసులు ఏడాది తరువాత శనివారం నాడు నాంపల్లి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. మొత్తం 23 మందిపై ఛార్జిషీట్ దాఖలు చేయగా ఇందులో ఎనిమిది మంది అల్లు అర్జున్ బౌన్సర్లు వున్నారు. కాగా ఈ కేసుకు సంబంధించి త్వరలో సాక్షుల విచారణ మొదలుకానుంది.

### సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై విచారణ పూర్తయ్యింది: సజ్జనార్

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన ఏడాది క్రితం నాటి సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై చిక్కడపల్లి పోలీసులు కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన వెంటనే దీనిపై సిటీ కొత్వాల్ సజ్జన్నార్ ఎక్స్ వేదికగా కీలక పోస్ట్ చేశారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై విచారణ పూర్తయిందని ఆయన ఈ పోస్ట్‌లో తెలిపారు.

## ధనం మొత్తం ఢిల్లీకి - అప్పులన్నీ తెలంగాణకు

### కెసిఆర్ బయటకురాగానే కాంగ్రెస్ నేతల్లో వణుకు: కెటిఆర్

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ధనాన్ని మొత్తం ఢిల్లీకి తీసుకెల్లి అప్పులు మాత్రం తెలంగాణపై మోపుతున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంనరతి, ఎమ్మెల్యే కె.తారకరామారావు అన్నారు. శనివారం మహబూబాబాద్‌లోని పిఎస్ఆర్ గార్డెన్‌లో జిల్లా పార్టీ అధ్యక్షురాలు కవిత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై బిఆర్ఎస్‌పార్టీ నూతన సర్పంచ్, ఉపసర్పంచ్‌లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచకపడ్డారు. తాను మాట్లాడినట్లు నేను మాట్లాడలేనని సంస్కారం అడ్డొస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాదించిన నాయకుడు, రాష్ట్రానికి ప్రజల చేత ఎన్నుకోబడిన ముఖ్యమంత్రి కేసీఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. నీకు ఒక్క భాష వస్తే నేను మూడు భాషలల్లో తిట్టగలనని నాకు మా తల్లిదండ్రులు సంస్కారాన్ని నేర్పించారన్నారు. రేవంత్ తాను ముఖ్యమంత్రి అని మరిచిపోయారని తన భాషను మార్చుకోవాలని హితవుపలికారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలు దుర్భరంగా తయారైయ్యాయని, పంచాయతీ ట్రాక్టర్‌లలో పెట్రోలు పోయడానికి కూడా గతిలేదని గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాంగ్రెస్ సర్పంచ్‌ల కంటే బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లు అభివృద్ధి చేసి చూపించాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నదే రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అని అన్నారు. రాబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి, మున్సిపాలిటి ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తమ తడాకా చూపించాలని పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అనేక స్థానాలను కైవసం చేస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా 45శాతం మేరకు బిఆర్ఎస్ విజయం సాదించిందన్నారు. ప్రజల్లో మార్పు వచ్చిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ప్రజల్లో తిరుగూటు ప్రారంభమైందన్నారు. బిఆర్ఎస్ హాయంలో రైతుబందు 73వేల కోట్ల నగదు 70లక్షల ఖాతాల్లో జమ అయ్యాయని నేడు అట్టి పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ హయాంలో రైతుబంధు వస్తదో రాదోనని రైతులు ఎదురుచూడాల్సి వస్తుందన్నారు. మహబూబాబాద్, డోర్నకల్ ప్రజలు గత ఎన్నికల్లో పోతే మా ఒక్క సీటు పోతుందని అధికారంలో మాత్రం కేసీఆర్ ఉంటాడని అనుకున్నారని అందరూ అదేరీతిలో ఆలోచించడం వలన కేసీఆర్ ముఖ్యమంత్రి ఎలా అవుతాడని అర్దంకాలేదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ హాయంలో 3400తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గిరిజనుల రిజర్వేషన్‌ను 6నుండి 10శాతానికి పెంచామని గుర్తుచేశారు. 420హామిలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రజల అరచేతిలో వైకుంఠం చూపించి గద్దెనెక్కారని అన్నారు. బిఆర్ఎస్ సర్పంచ్‌లు ఎలాంటి ప్రలోభాలకు తలొంచ్చద్దని మీకు వచ్చే నిధులు నేరుగా కేంద్రం నుండి మీ పంచాయతీ ఖాతాల్లో జమ అవుతాయని సూచించారు. మానుకోట మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి తండ్రి శేషారెడ్డి ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి ఆయన తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి పరామర్శించారు. అనంతరం మాజీ మంత్రి నూకల రాంచందర్‌రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచందర్, మాజీ మంత్రులు దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, శంకర్‌నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాలు, పట్టణాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార శాఖ మంత్రి :పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** గ్రామాలు, పట్టణాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ రామచందర్‌నాయక్, ఎమ్మెల్యే మురళినాయక్, ఎంపి పొరిక బలరాంనాయక్, ఖమ్మం ఎంపి రఘురాంరెడ్డి, కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ లతో కలసి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన నూకల రాంచంద్రారెడ్డి స్మారక కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం అన్నారు. నూకల రామచంద్రారెడ్డి విద్యార్థి దశ నుండి అనేక పోరాటాలు చేసి అంచెలంచెలుగా ఎదిగి ఉన్నతస్థాయికి ఎదిగారన్నారు. వారి రాజకీయ ప్రస్తానంలో రాజకీయాలంటే ఇలా కూడా చేయెచ్చనేది ఈ రోజు వేదిక మీద ఉన్న ప్రముఖులందరూ గుర్తుచేసుకోవడం చాలా గొప్ప విషయమన్నారు. చట్టం భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలని రెవెన్యూ చట్టంలో అనేక సంస్కరణలు తీసుకరావడమే కాకుండా గిరిజన ప్రాంతమైన ఈప్రాంతలో లంబాడి సొదరులకు ఉపయోగపడే చట్టాలతో పాటు లంబాడిలను ఎస్టీజాబితాలో కావాలని ఆనాటి కెబినెట్‌లో కొట్లాడి ఒప్పించాడని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, సహచర మంత్రులతో సంప్రదించి నూకల రాంచంద్రారెడ్డి పేరు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయేలా చేస్తానని అన్నారు. వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మురళినాయక్, దివంగత నూకల రాంచంద్రారెడ్డి మనువరాలు రాధికరెడ్డి, మాజీ ఎంపి వినోద్‌కుమార్, మాజీ ఎంపి సీతారాంనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఖమ్మం ఎంపి రఘురాంరెడ్డి, ప్రభుత్వ విప్ రాంచందర్‌నాయక్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్, భరత్ చందర్‌రెడ్డి, మాజీ ఎంపి సురేందర్‌రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్యలు రాంచంద్రారెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గణేష్, మున్సిపల్ కమిషనర్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అంతరిక్షంలోకి చైనా ఎలుకలు!

వెళ్లొచ్చాక తొమ్మిది పిల్లలను ప్రసవించిన ఎలుక

**బీజింగ్, డిసెంబరు 27:** చైనా అంతరిక్ష పరిశోధనలో ఒక ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. చైనా స్పేస్ స్టేషన్‌కు వెళ్లివచ్చిన నాలుగు ఎలుకల్లో ఒకటి, భూమి మీదకు తిరిగొచ్చాక ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ (సిఎఎస్) శనివారం ప్రకటించింది. వివరాల్లోకి వెళితే రెండు మగ, రెండు ఆడ ఎలుకలను గత అక్టోబర్ 31న షెంజౌ21 వ్యోమనౌక ద్వారా చైనా స్పేస్ స్టేషన్‌కు పంపారు. అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదేశంలో వాటిని ఉంచి, నవంబర్ 14న తిరిగి భూమికి తీసుకొచ్చారు. భూమికి చేరిన తర్వాత వాటిలో ఒక ఆడ ఎలుక గర్భం దాల్చి ఈ నెల 10న తొమ్మిది పిల్లలను ప్రసవించింది. వాటిలో ఆరు పిల్లలు ఆరోగ్యంగా జీవించి ఉన్నాయి. తల్లి ఎలుక పిల్లలకు పాలిస్తోందని, అవి చురుకుగా ఉన్నాయని పరిశోధకులు తెలిపారు. స్వల్పకాలిక అంతరిక్ష ప్రయాణం ఎలుకల పునరుత్పత్తి సామర్థ్యంపై ఎలాంటి ప్రభావం చూపలేదని ఈ ప్రయోగం రుజువు చేసింది. అంతరిక్ష వాతావరణం క్షీరదాల ప్రారంభ అభివృద్ధి దశలను ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకోవడానికి ఈ ప్రయోగం ద్వారా అమూల్యమైన నమూనాలు లభించాయని సిఎఎస్ పరిశోధకురాలు వాంగ్ హాంగ్‌మీ తెలిపారు. క్షీరదాలపై చైనా అంతరిక్షంలో శాస్త్రీయ ప్రయోగాలు చేయడం ఇదే మొదటి సారి. మనుషులతో జన్యుపరమైన పోలికలు, చిన్న పరిమాణం, వేగవంతమైన పునరుత్పత్తి చక్రం వంటి కారణాల వల్ల ఈ ప్రయోగానికి ఎలుకలను ఎంచుకున్నారు. స్పేస్ స్టేషన్‌లో ఎలుకల కోసం భూమిపై ఉన్నట్లే పగలు, రాత్రి సమయాలను అనుసరించి లైటింగ్ వ్యవస్థ, ప్రత్యేకమైన ఆహారం, వ్యర్థాలను తొలగించేందుకు ఏర్పాట్లు చేశారు. గురుత్వాకర్షణ లేని వాతావరణం జీవుల ప్రవర్తనపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకోవడం ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశం. గతంలో చైనా జీబ్రా ఫిష్, ఫ్రూట్ ఫ్లైస్ వంటి జీవులపై అంతరిక్షంలో ప్రయోగాలు నిర్వహించింది.



## నేడు కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవం

**మహబూబాబాద్ టౌన్,డిసెంబర్27,ప్రభాతవార్త:** నేడు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాకేంద్రంలోని నర్సంపేట బైపాస్ నందు కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని టిపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి ఎమ్మెల్యే మురళినాయక్, ఎంపి బలరాంనాయక్, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు భూక్య ఉమామురళి నాయక్, మాజీ అధ్యక్షులు భరత్‌చందర్ రెడ్డిలు పాల్గొననున్నట్లు తెలిపారు.

28-12Pg5F 9_28-12Pg5F.qxd 27/Dec/25 10:15 PM Page 1



# పాక్‌లో భారీగా మేధో వలసలు

## ఆర్థిక వ్యవస్థపై దీర్ఘకాలిక ముప్పు తప్పదంటున్న నిపుణులు



**ఇస్లామాబాద్, డిసెంబరు 27:** దాయాది దేశం పాకిస్థాన్ అతిపెద్ద మేధో వలసను ఎదుర్కొంటోంది. దేశంలో కుదేలవుతున్న ఆర్థిక పరిస్థితులు,రాజకీయ అస్థిరత, భవిష్యత్తుపై నమ్మకం కోల్పోవడం వల్ల చదువుకున్న యువత భారీ సంఖ్యలో దేశాన్ని విడిచిపెడుతోంది. రెండేళ్లలోనే వేల సంఖ్యలో డాక్టర్లు, ఇంజినీర్లు, అకౌంటెంట్లు పాకిస్థాన్‌ను వదిలి విదేశాలకు వెళ్లిపోయారు. గత 24 నెలల్లో పాకిస్థాన్ నుంచి సుమారు 5వేల మంది డాక్టర్లు, 11 వేల మంది ఇంజినీర్లు, 13 వేల మంది అకౌంటెంట్లు ఇతర దేశాలకు వలస వెళ్లారు. ఇది కేవలం గణాంకాలపరమైన నష్టం మాత్రమే కాదు దేశ భవిష్యత్తును నడిపించాల్సిన మేధస్సు బయటకు వెళ్లిపోతున్న దారుణ స్థితికి ప్రతీక. ఈ వలసతో ముఖ్యంగా ఆరోగ్య, ఇంజినీరింగ్, ఫైనాన్స్ వంటి కీలక రంగాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. ఈ పరిస్థితిపై పాకిస్థాన్ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌పై విమర్శల వర్షం కురుస్తోంది. ఇటీవల ఆయన ఈ భారీ వలసలను బ్రెయిన్ డ్రెయిన్ కాదు, బ్రెయిన్ గైన్ అంటూ సమర్థించేందుకు ప్రయత్నించారు. చదువుకున్న యువత దేశంలో అవకాశాలు లేక బయటకు వెళ్లిపోతుంటే, దాన్ని లాభంగా చెప్పడం ప్రజలను మరింత ఆగ్రహానికి గురి చేసింది. మాజీ సెనేటర్ ముస్తఫా నవాజ్ ఖోఖర్ మాట్లాడుతూ రాజకీయ వ్యవస్థను సరిచేయకపోతే ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకోదని ఆయన హెచ్చరించారు. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఫ్రీలాన్సింగ్ హబ్‌గా గుర్తింపు పొందిన పాకిస్థాన్ తరచూ జరిగే ఇంటర్నెట్ షట్‌డౌన్‌ల వల్ల ఏకంగా 1.62 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసిందని తెలిపారు. దీనివల్ల దాదాపు 23.7 లక్షల ఫ్రీలాన్సింగ్ ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డాయని ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్ బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ అండ్ ఓవర్సీస్ ఎంప్లాయ్‌మెంట్ విడుదల చేసిన తాజా డేటా ఈ పరిస్థితిని మరింత ఆందోళనకరంగా చూపిస్తోంది. 2024లో 7,27,381 మంది విదేశీ ఉద్యోగాల కోసం నమోదు చేసుకోగా ఈ ఏడాది నవంబర్ నాటికే 6,87,246 మంది ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఒకప్పుడు గల్ఫ్ దేశాలకు కూలీ పనుల కోసం వెళ్లే వారు ఎక్కువగా ఉండేవారు. డిగ్రీలు, వృత్తి నైపుణ్యాలు ఉన్న వైట్ కాలర్ ఉద్యోగులు కూడా పెద్ద సంఖ్యలో దేశాన్ని వదిలి వెళ్లిపోతున్నారు. డాక్టర్లతో పాటు నర్సుల వలస కూడా ప్రమాదకర స్థాయికి చేరింది. 2011 నుంచి 2024 మధ్య కాలంలో నర్సుల వలస ఏకంగా 2,144 శాతం పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈ ఏడాది కూడా అదే ధోరణి కొనసాగుతోంది.చదువుకున్న వర్గం దేశం విడిచిపెడుతుండటంతో షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ ఏడాది ఇప్పటివరకు 66,154 మంది ప్రయాణికులను వివిధ కారణాలతో విమానాశ్రయాల్లోనే నిలిపివేసినట్లు తెలుస్తోంది. ఈ వలసలు దేశ ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్యసేవలు, సాంకేతిక పురోగతిపై దీర్ఘకాల ప్రభావం చూపించే ప్రమాదం ఉంది. పరిస్థితిని సరిచేయాలంటే రాజకీయ స్థిరత్వం, ఆర్థిక సంస్కరణలు, యువతకు అవకాశాలు కల్పించడం అత్యవసరం. లేదంటే దేశం తన అత్యంత విలువైన సంపద అయిన మానవ వనరులను పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



## ఉపాధి హామీ రద్దుచేసి పేదల కడుపుకొట్టిన మోడీ

### మల్లిఖార్జున్ ఖర్గే

**న్యూఢిల్లీ,డిసెంబరు 27:** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేదల కడుపు కొట్టిందని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఆరోపించారు. దీనిపై దేశవ్యాప్త ప్రజా ఉద్యమానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో శనివారం జరిగిన సీడబ్ల్యూసీ సమావేశానికి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ సీనియర్ నేత శశిథరూర్ సహా పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో ఉందని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ)ను రద్దు చేసి పేదల కడుపు కొట్టారని ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి పేదల కంటే కార్పొరేట్ సంస్థలకే ప్రాధాన్యత ఇస్తుందని విమర్శించారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏను ఆయన వ్యవసాయ చట్టాలతో పోల్చారు. నాడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకున్నట్లుగా, ఉపాధి హామీ చట్టం రద్దుకు వ్యతిరేకంగా కూడా ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, పౌరుల హక్కులకు తీవ్రమైన ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించడానికి నాటి యూపీఏ ప్రభుత్వం ముందుచూపుతో గ్రామీణ ఉపాధి పథకాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు.



## ఉపాధి హామీ పథకం పేదల పని హక్కు

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడంపై రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. దీనిని పేద ప్రజలపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. ఎంజి నరేగా కేవలం ఒక పథకం మాత్రమే కాదు పేద ప్రజల పని హక్కు అని పేర్కొన్నారు. సంబంధిత మంత్రులను సంప్రదించకుండా, ప్రధాని నరేంద్రమోడీ సొంతంగా ఈ నిర్ణయం తీసుకున్నారని దేశంలో పాలన వన్ మ్యాన్ షోగా మారిపోయిందనడానికి ఇదే ఉదాహరణ అని ఆరోపించారు. మోడీ ఏది కోరుకుంటే దేశంలో అదే అమలవుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఇటువంటి నియంతృత్వ చర్యలకు వ్యతిరేకంగా పోరాడడానికి ముందుకు రావాలని ప్రతిపక్ష నేతలకు పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి పొందిన ఈ పథకాన్ని ఎలా మారుస్తారని ప్రశ్నించారు. ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగాలు ఇవ్వకుండా యువత భవిష్యత్‌ను నాశనంచేసిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు గ్రామీణప్రజలకు కూడా ఉపాధి లేకుండా చేస్తోందని మండిపడ్డారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలకు ఆర్థిక భరోసాని ఇస్తూ అన్నం పెట్టిన పథకాన్ని ఆపితే వారు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. దేశంలోని వ్యవస్థలపై కేంద్రం తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలపై ప్రజల తరఫున కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందన్నారు. ఈ పథకం రద్దుకు వ్యతిరేకంగా జనవరి 5 నుంచి 'ఎంజినరేగా బచావో అభియాన్' పేరుతో దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని రాహుల్ ప్రకటించారు.

## మ్యాచ్ ప్రారంభంలోనే అసిస్టెంట్ కోచ్ ఆకస్మిక మృతి



**ఢాకా, డిసెంబరు 27:** బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఢాకా క్యాపిటల్స్ జట్టు అసిస్టెంట్ కోచ్ మహబూబ్ అలీ జకీ (59) హఠాన్మరణం చెందాడు. ఇవాళ సిల్హెట్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రాజ్‌షాహీ వారియర్స్‌తో మ్యాచ్ ప్రారంభానికి కొద్ది నిమిషాల ముందు ఈ దురదృష్టకర ఘటన జరిగింది. మ్యాచ్‌కు ముందు జట్టు ప్రాక్టీస్ చేస్తుండగా, జకీ మైదానంలో అకస్మాత్తుగా కుప్పకూలిపోయాడు. అప్రమత్తమైన జట్టు సిబ్బంది, వైద్యులు అతడికి సీపీఆర్ చేసి, అంబులెన్స్‌లో సమీపంలోని అల్ హరమైన్ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే మహబూబ్ అలీ జకీ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ ఘటనతో మైదానంలో ఉన్నవారంతా దిగ్భ్రాంతికి గురయ్యారు. జకీకి ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని, అతడి ఆకస్మిక మరణం తమను తీవ్రంగా కలచివేసిందని జట్టు అధికారులు తెలిపారు. జకీ మృతికి సంతాపంగా మ్యాచ్‌కు ముందు ఆటగాళ్లు, అధికారులు ఒక నిమిషం మౌనం పాటించారు. అనంతరం మ్యాచ్ యథావిధిగా కొనసాగింది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఈ ఘటనపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. దేశ క్రికెట్‌కు, ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్ల అభివృద్ధికి జకీ చేసిన సేవలు మరువలేనివని కొనియాడింది. ఒకప్పుడు ఫాస్ట్ బౌలర్‌గా రాణించిన జకీ, కొమిల్లా జిల్లాకు, దేశంలో ప్రముఖ క్లబ్ అయిన అబాహనీ లిమిటెడ్‌కు ప్రాతినిధ్యం వహించాడు.

## థాయిలాండ్ కాంబోడియాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం

**చాంతబురి(థాయ్‌లాండ్), డిసెంబరు 27:** థాయిలాండ్, కంబోడియా దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. రెండు దేశాలకు చెందిన రక్షణ మంత్రులు శనివారం ఈ ఒప్పందంపై సంయుక్త ప్రకటన చేశారు. కంబోడియా రక్షణ మంత్రి టీ సేహ, థాయిలాండ్ మంత్రి నట్టఫోన్ నర్కఫనిట్ కాల్పుల విమరణ ఒప్పందంపై సంతకాలు చేశారు. థాయ్‌లోని చాంతబురి ప్రావిన్సులో ఇద్దరు మంత్రుల మీటింగ్ జరిగింది. సైనిక బలగాల కదలికలపై రెండుదేశాలు తక్షణ ఆంక్షలు విధించాయి. బోర్డర్ వద్ద ఉన్న సాధారణ పౌరులు స్వంత ఇండ్లకు చేరుకునే అవకాశం కల్పించారు. గత కొన్నాళ్ల నుంచి థాయ్, కంబోడియా బోర్డర్ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. బోర్డర్ కాల్పుల్లో సుమారు 41 మంది మరణించారు.

## 20 సూత్రాల శాంతిప్రణాళికపై రిఫరెండమ్‌కు జెలెన్‌స్కీ పిలుపు



**క్యీవ్, డిసెంబరు 27:** ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ ఒక సాహసోపేతమైన ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. తన 20సూత్రాల శాంతి ప్రణాళిక పై దేశవ్యాప్తంగా ప్రజాభిప్రాయ సేకరణ (రెఫరెండం) నిర్వహించడానికి తాను సిద్ధమని, అయితే దీనికి రష్యా కనీసం 60 రోజుల పాటు కాల్పుల విరమణకు అంగీకరించాలని షరతు విధించారు. అమెరికా మీడియా సంస్థ యాక్సియోస్‌కి ఇచ్చిన ఫోన్ ఇంటర్వ్యూలో జెలెన్‌స్కీ ఈ విషయాలను వెల్లడించారు. శాంతి ఒప్పందంలో భాగంగా ప్రాంతీయ సరిహద్దులు లేదా భూభాగాలకు సంబంధించిన నిర్ణయాలు సంక్లిష్టంగా మారితే, దానిపై తుది నిర్ణయాన్ని ఉక్రెయిన్ ప్రజలకే వదిలేస్తానని జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. ఇది చాలా కష్టమైన నిర్ణయం. అందుకే మొత్తం 20 పాయింట్ల ప్రణాళికను ప్రజల ముందు ఉంచడం సరైన మార్గమని నేను భావిస్తున్నాను. కానీ, బాంబు దాడులు జరుగుతున్నప్పుడు ప్రజలు ఓటు వేయలేరు. అందుకే ఎన్నికల నిర్వహణ, భద్రత, ఇతర సాంకేతిక కారణాల దృష్ట్యా 60 రోజుల విరామం అత్యవసరమని ఆయన వివరించారు. ఆదివారం ఫ్లోరిడాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరగనున్న భేటీపై జెలెన్‌స్కీ భారీ ఆశలు పెట్టుకున్నారు. ఈ భేటీలో యుద్ధం ముగింపునకు ఒక స్పష్టమైన రోడ్ మ్యాప్ వస్తుందని ఆయన భావిస్తున్నారు. ప్రస్తుతం అమెరికా ఉక్రెయిన్ మధ్య ఐదు కీలక పత్రాలపై ఒప్పందం కుదిరిందని, భద్రతా హామీల కాల పరిమితిని 15 ఏళ్ల నుంచి మరింత పెంచాలని తాను కోరుతున్నట్లు జెలెన్‌స్కీ తెలిపారు. మరోవైపు రష్యా కూడా ప్రజాభిప్రాయ సేకరణ కోసంకాల్పులవిరమణ అవసరమని గుర్తిస్తున్నప్పటికీ, 60రోజుల గడువు చాలాఎక్కువని భావిస్తున్నట్లు సమాచారం. గడువును తగ్గించాలని రష్యా కోరుతుండగా, క్షేత్రస్థాయిలో ఏర్పాట్లకు రెండు నెలలు చాలా తక్కువ సమయమని ఉక్రెయిన్ వాదిస్తోంది. ఈ ప్రతిపా దనలపై నేడు ట్రంప్, జెలెన్‌స్కీ, యూరోపియన్ నేతల మధ్య కాన్ఫరెన్స్ కాల్ జరిగే అవకాశం ఉంది.

## బంగ్లా పేసర్‌ను ఐపిఎల్‌లో ఆడిస్తే పిచ్‌లు తవ్వేస్తాం..

### ఉజ్జయినిలో హిందూ మతపెద్దల హెచ్చరికలు

**ఉజ్జయిని, డిసెంబరు 27:** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల ప్రభావం ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)పై పడింది. బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను ఐపీఎల్‌లో ఆడనిస్తే, మ్యాచ్‌లు జరిగే స్టేడియంలోకి దూసుకెళ్లి పిచ్‌లను ధ్వంసం చేస్తామని ఉజ్జయినికి చెందిన పలువురు మత పెద్దలు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. బంగ్లాదేశ్‌లో ఇద్దరు హిందువులను దైవదూషణ ఆరోపణలతో దారుణంగా హత్య చేసిన ఘటనలపై భారత్‌లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈక్రమంలోనే ఉజ్జయినిలోని రిన్‌ముక్తేశ్వర్ మహాదేవ్ ఆలయ ప్రధాన పూజారి మహావీర్ నాథ్ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువులను వేధిస్తున్నా, అక్కడి ఆటగాళ్లను భారత్‌లో ఆడనివ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. అవసరమైతే తమ నాగ సాధువులు స్టేడియంలపై దాడి చేసి మ్యాచ్‌లను అడ్డుకుంటారని స్పష్టం చేశారు. ఇతర పీఠాధిపతులు కూడా ఇదే విధమైన హెచ్చరికలు చేశారు. ఇటీవల జరిగిన ఐపీఎల్ వేలంలో ముస్తాఫిజుర్ రెహమాన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) రూ.9.20 కోట్లకు కొనుగోలు చేసింది. బంగ్లాదేశ్ నుంచి వేలంలో అమ్ముడైన ఏకైక ఆటగాడు అతడే కావడం గమనార్హం. ఈ పరిణామంపై సోషల్ మీడియాలో కేకేఆర్‌ను బాయ్‌కాట్ చేయాలంటూ ప్రచారం ఊపందుకుంది.



ఈ నెల18న బంగ్లాదేశ్‌లోని మైమెన్‌సింగ్ జిల్లాలో దీపు చంద్రదాస్ అనే హిందూ యువకుడిని, 24న రాజ్‌బరీ జిల్లాలో అమృత్ మోండల్ అనే మరో హిందూ వ్యక్తిని మూకదాడుల్లో హత్య చేశారు. ఈ దాడులను ఖండించిన బాగేశ్వర్ ధామ్ పీఠాధిపతి ధీరేంద్ర శా తదితరులు ఉన్నారు.

## బంగ్లాలో ఉద్రికత్తలు..రాక్‌స్టార్ కాన్సర్ట్‌పై మూక దాడి



**ఢాకా, డిసెంబరు 26:** బంగ్లాదేశ్‌లో ప్రముఖ రాక్‌స్టార్ కాన్సర్ట్‌పై మూక దాడి జరిగింది. షో ప్రారంభానికి ముందే కొంతమది ఆందోళనకారులు వేదిక వద్దకు దూసుకువచ్చారు. ఉద్రిక్తతల నేపథ్యంలో నిర్వాహకులు షోను రద్దు చేశారు. ఈ దాడిలో 20 మంది గాయపడినట్లు తెలుస్తోంది. ఫరీదాపూర్‌లో ఓ పాఠశాల 185వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా బంగ్లాదేశ్‌కు చెందిన ప్రముఖ గాయకుడు జేమ్స్ కాన్సర్ట్‌ను ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థులతో సహా వేలాది మంది ఇందులో పాల్గొనేందుకు వచ్చారు. అయితే ఈ కాన్సర్ట్ ప్రారంభానికి ముందు ఉన్నట్టుండి ఆందోళనకారులు వేదిక వద్దకు దూసుకొచ్చారు. భద్రతా సిబ్బంది వారిని ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ సాధ్యం కాలేదు. కాన్సర్ట్‌కు వచ్చిన వారిపై ఆందోళనకారులు రాళ్లు, ఇటుకలతో దాడి చేశారు. దీంతో పలువురు పాఠశాల విద్యార్థులు గాయపడ్డారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అక్కడికి చేరుకొని నిరసనకారులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. భద్రతా కారణాల రీత్యా కాన్సర్ట్‌ను రద్దు చేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఆందోళనకారుల దాడి నుంచి గాయకుడు జేమ్స్ త్రుటిలో తప్పించుకున్నారు. ఉద్రిక్తతలు మొదలవగానే భద్రతా సిబ్బంది ఆయనను అక్కడి నంచి తరలించారు. జేమ్స్, ఆయన సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి.

## అత్యధికంగా భారతీయులను బహిష్కరించిన సౌదీ అరేబియా



**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** ఇటీవల అమెరికా నుంచి పెద్దఎత్తున భారతీయుల బహిష్కరణలు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. అయితే ఈ యేడాది అత్యధికంగా భారతీయులను స్వదేశానికి డిపోర్ట్ చేసింది సౌదీ అరేబియా! ఈ మేంకు కేంద్ర విదేశీ వ్యవహారాలశాఖ రాజ్యసభకు సమర్పించిన నివేదికతో ఈ విషయం వెల్లడైంది. ఈ డేటాను ఇటీవల అందించగా ఈ సమాచారం తాజాగా బయటకొచ్చింది. 2025లో దాదాపు 24,600 మంది భారతీయులను 81 దేశాలు స్వదేశానికి పంపించాయి. **నివేదికలో కీలక వివరాలు ఇవే:** ఈ యేడాది సౌదీఅరేబియాన 11వేల మందికిపైగా భారతీ యులను వెనక్కి పంపించింది. అమెరికా 3, 800 మందిని భారత్‌కు డిపోర్టుచేసింది. వీరిలో ప్రైవేటు ఉద్యోగులు,విద్యార్థులు కూడా ఉన్నారు. మయన్మార్ 1,591, మలేసియా 1,483, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 1,469 మంది భారతీయులను స్వదేశానికి పంపించాయి. సైబర్ ముఠాల్లో చిక్కుకున్న కేసులకు సంబంధించి మయన్మార్ అనేక మందిని భారత్‌కు పంపించింది. వీరిలో ఎక్కువమంది తెలుగువారు ఉన్నట్లు సమాచారం. వీసా కాలపరిమితి తీరడం లేదా అనుమతుల్లేకుండా ఉద్యోగాలు చేయడం వంటి కారణాలతో గల్ఫ్ దేశాలు ఎక్కువమంది భారతీయులను డిపోర్టు చేశాయి. ఈ బహిష్కరణల్లో విద్యార్థులే ఎక్కువ మంది ఉన్నారు. ఈ యేడాది యుకె 170మంది, ఆస్ట్రేలియా 114 మంది, రష్యా 82 మంది, అమెరికా 45మంది భారతీయ విద్యార్థులను స్వదేశానికి పంపించాయి. అమెరికా గత ఐదేళ్లలో ఈసారే అత్యధిక బహిష్కరణలు చోటుచేసుకున్నాయి. ఎక్కువగా వాషింగ్టన్ డిసి నుంచి 3,414 మంది భారతీ యులను డిపోర్టు చేసింది. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమ వలసలపై కఠిన చర్యల నేపథ్యంలో భారతీయులను అగ్రరాజ్యం స్వదేశానికి పంపించిన సంగతి తెలిసిందే. ప్రత్యేక సైనిక విమానాల్లో డిపోర్ట్ చేసింది. ఆ సమయంలో వలసదారుల చేతులు, కాళ్లను బం ధించి తరలించడంపై తీవ్ర వివాదం రాజుకుంది.



## కొత్తసంవత్సర వేడుకలవేళ ఢిల్లీలో ఆపరేషన్ అఘాత్..

## 285 మంది అరెస్టు, మరో 500 మంది అదుపులోకి

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:**కొత్త సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ, దేశ రాజధాని ఢిల్లీలో పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. శాంతిభద్రతలను పర్యవేక్షించేందుకు, నేరాలను అరికట్టేందుకు సౌత్‌ఈస్ట్ జిల్లా పోలీసులు 'ఆపరేషన్ ఆఘాత్ 3.0' పేరుతో శుక్రవారం రాత్రి మెరుపు దాడులు నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా వందల మందిని అరెస్ట్ చేయడంతో పాటు, పలువురిని ముందుజాగ్రత్త చర్యగా అదుపులోకి తీసుకున్నారు. ఈ ఆపరేషన్ వివరాలను సౌత్‌ఈస్ట్ డీసీపీ హేమంత్ తివారీ శనివారం మీడియాకు వెల్లడించారు. ఏఎన్ఐ కథనం ప్రకారం, డీసీపీ మాట్లాడుతూ ఎక్సైజ్ చట్టం, ఎన్డీపీఎస్ చట్టం, గ్యాంబ్లింగ్ చట్టం కింద 285 మంది నిందితులను అరెస్ట్ చేశాం. ముందు జాగ్రత్త చర్యగా 504 మందిని అదుపులోకి తీసుకున్నాం. వీరితో పాటు, నేర చరిత్ర ఉన్న 116 మందిని కూడా పట్టుకున్నామని తెలిపారు. ఆపరేషన్‌లో స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలను కూడా డీసీపీ తివారీ వివరించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా 10 మంది ప్రాపర్టీ అఫెండర్లను, ఐదుగురు ఆటోలిఫ్టర్లను అరెస్టు చేశాం. వారి నుంచి 21 నాటు తుపాకులు, 20 బుల్లెట్లు, 27 కత్తులను స్వాధీనం చేసుకున్నాం. మొత్తం 12,258 క్వార్టర్ల అక్రమ మద్యం, 6.01 కిలోల గంజాయిని సీజ్ చేశాం. జూదగాళ్ల నుంచి రూ.2,30,990 నగదు, 310 మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నాం. 231 ద్విచక్ర వాహనాలు, ఒక ఫోర్‌వీలర్‌ను స్వాధీనం చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు. న్యూ ఇయర్ వేడుకల సమయంలో ప్రజలకు భద్రత కల్పించేందుకు, నేర కార్యకలాపాలను ముందుగానే నిరోధించేందుకు ఈ ఆపరేషన్ చేపట్టినట్లు పోలీసు అధికారులు స్పష్టం చేశారు. జిల్లాలోని నేర ప్రభావిత ప్రాంతాల్లో స్థానిక నిఘా వర్గాల సమాచారంతో రాత్రంతా ఏకకాలంలో దాడులు, వాహన తనిఖీలు నిర్వహించారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి ఆపరేషన్లు కొనసాగుతాయని, ప్రజా భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని సీనియర్‌పోలీస్ అధికారులు తెలిపారు.

## పహల్గావ్‌కు పోటెత్తిన సందర్శకులు



**పహల్గాంవ్(జమ్ముకశ్మీర్), డిసెంబరు27:** జమ్మూ కశ్మీర్‌లోని సుందరమైన పహల్గామ్‌కు పర్యాటకులు లెక్కకుమించి తరలివస్తున్నారు. కొత్త సంవత్సర వేడుకలను జరుపుకోవడానికి శనివారం నుంచే నుంచి పెద్ద సంఖ్యలో సందర్శకులు ఇక్కడికి చేరుకుంటున్నారు. ఉగ్రదాడి జరిగిన తర్వాత పర్యాటకులు పూర్తిగా నిలిచిపోయిన పనహల్గాంవ్ మళ్లీ కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా కళకళలాడుతోంది.గత ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించడంతో కశ్మీర్‌లో పర్యాటక రంగం తీవ్రంగా దెబ్బతింది. వేలాది మంది పర్యాటకులు తమ పర్యటనలను రద్దు చేసుకున్నారు. అయితే, ఇప్పుడు పరిస్థితి మెరుగుపడటంతో నగర జీవితానికి దూరంగా ప్రశాంతంగా గడపాలనుకునే వారు పహల్గామ్‌ను ఎంచుకుంటున్నారు. భద్రతా ఏర్పాట్లపై పర్యాటకులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. హర్యానాకు చెందిన ఓ పర్యాటకురాలు మాట్లాడుతూ, నేను నా భర్తతో కలిసి మొదటిసారి కశ్మీర్‌కు వచ్చాను. ఇది నిజంగా చాలా అందంగా ఉంది. ఇక్కడి భద్రతా ఏర్పాట్లు చాలా బాగున్నాయి. మరో పర్యాటకుడు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కొత్తసంవత్సర వేడుకల కోసం కళాశాల విద్యార్థులబృందం కూడా పహల్గామ్‌కు చేరుకుంది. ఇప్పుడు పరిస్థితులు చాలా మెరుగుపడ్డాయి.ఇంతకుముందు శ్రీనగర్ వెళ్లాను, ఇప్పుడు పహల్గామ్‌లో ఉన్నాను. ఇంకా మంచు కురవనప్పటికీ రాబోయే రెండు మూడు రోజుల్లో కురుస్తుందని ఆశిస్తున్నాం. స్థానిక ప్రజలు చాలా సహాయంచేస్తున్నారు" అని ఓ విద్యార్థి చెప్పాడు.

# సంక్షిప్తంగా..

## పన్వేల్ ఫామ్‌హౌస్‌లో సల్మాన్ జన్మదిన వేడుకలు



**ముంబయి, డిసెంబరు 27:** బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ 60వ జన్మదినం ఈ సందర్భంగా తన పన్వేల్ ఫామ్‌హౌస్‌లో కుటుంబ సభ్యులు, అత్యంత సన్ని హితుల మధ్య పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకకు సినీ, క్రీడా రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై సందడి చేశారు. సల్మాన్ తల్లిదండ్రులు సలీం ఖాన్, సల్మాఖాన్ వేడుక ప్రాంగణం వద్ద కనిపించారు. సోదరులు అర్బాజ్ ఖాన్ తన భార్య షురాఖాన్,వారి నవజాత శిశువుతో కలిసి హాజరుకాగా, సోహైల్‌ఖాన్ కూడా పాల్గొన్నారు. సోదరీమణు లు అర్పితా ఖాన్‌శర్మ, అల్వీరాఖాన్ అగ్నిహోత్రి తమ కుటుంబాలతో కలిసి ఈ వేడుకలో పాలుపం చుకున్నారు. ఈ పార్టీకి నటులు సంజయ్ దత్, ఆదిత్య రాయ్ కపూర్, క్రికెటర్ ఎంఎస్ ధోనీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## వెచ్చదనానికి మంటరాజేసి నిద్రించిన కుటుంబం..నలుగురు మృతి




**పాట్నా, డిసెంబరు 27:** చలికాలం నేపథ్యంలో గదిలో వెచ్చదనం కోసం మంట రాజేసి ఒక కుటుంబం నిద్రించింది. విషవాయులు వెలువడడంతో ఒక వృద్ధురాలు,ముగ్గురు పిల్లలు మరణించారు.మరో నలుగురిపరిస్థితి విషమంగా ఉన్నది. బీహార్‌లోని చాప్రాజిల్లాలో ఈ సంఘటన జరిగింది.చాప్రాకు చెందిన ఒక కుటుంబం గురువారంరాత్రి వేళ గదిలో వెచ్చదనంకోసం బొగ్గుల కుంపటి వెలిగించారు. తలు పులు, కిటికీలు మూసేశారు. ఎనిమిది మంది కుటుంబ సభ్యులు ఆ గదిలో నిద్రించారు. కాగా, బొగ్గుల కుంపటి మండటంతో ఆగదిలో ఆక్సిజన్ స్థాయిలు పడిపోయాయి. విషపూరిత కార్బన్ మోనాక్సైడ్ పేరుకుపోయింది. దీంతో ఆ గదిలో ఎనిమిదిమంది స్పృహకోల్పోయారు. శుక్రవారం తెల్లవారు జామున కింది అంతస్తులో నివసించే బంధువులు పైకివెళ్లి చూశారు.ఆగదిలో ఉన్న వారిపరిస్థితి చూసి ఆందోళన చెందారు.



## ట్రయల్ రన్‌లోనే కుప్పకూలిన రోప్‌వే..

**పాట్నా, డిసెంబరు 27:** బీహార్‌లో కొత్తగా నిర్మించిన రోప్‌ఎ ట్రయల్ రన్‌లోనే కుప్పకూలిపోయింది. అక్కడున్న కార్మికులు ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు. ఈప్రమాదంతో రోప్‌వే నిర్మాణం నాణ్యతపై ఆరోపణలు వెల్లువెత్తాయి. బీహార్‌లోని రోహ్తాస్ జిల్లాలో కొత్తగా రోప్‌వే నిర్మించారు. రోహ్తాస్ బ్లాక్ నుంచి రోహ్తాస్ గఢ్‌కోట, రోహితేశ్వర్ ధామ్ వరకు రోప్‌వే ఏర్పాటు చేశారు. నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. దీంతో రోప్‌వే ప్రారంభించే ముందు ట్రయల్ రన్ నిర్వహించారు. అయితే ఒక కేబుల్ చిక్కుకుపోవడంతో ఆరోప్‌వే కూలిపోయింది. ట్రయల్ రన్‌కోసం వినియోగించిన నాలుగు ట్రాలీలు చాలాఎత్తునుంచి కిందపడి ధ్వంసమయ్యాయి.అయితే అందులో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు అక్కడ పని చేస్తున్న కార్మికులు కూడా ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు.

## సొంతకుటుంబాన్నే బెదరించిన భారత్ యువకుడి అరెస్టు



**టెక్సాస్, డిసెంబరు 27:**అమెరికాలో భారతసంతతికి చెందిన 22ఏళ్ల విద్యార్థిని పోలీసులు అరెస్ట్ చేశారు. సొంత కుటుంబ సభ్యులనే బెదిరించడంతో పాటు ఇంటికి నిప్పు పెట్టడానికి ప్రయత్నించాడన్న తీవ్ర ఆరోపణలపై అతడిని అదుపులోకి తీసుకున్నారు. టెక్సాస్ రాష్ట్రంలోని ఫ్రిస్కో నగరంలో ఈఘటన చోటుచేసుకుంది. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో చదువుతున్న మనోజ్ సాయిలెల్ల సోమవారం అరెస్ట్ అయ్యాడు. కొన్ని రోజులుగా మనోజ్ మానసిక ఆందోళనతో ఉన్నాడని,తమను బెదిరిస్తున్నాడని అతని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతకుముందు అతను తాము నివసిస్తున్న ఇంటికి నిప్పు పెట్టేందుకు కూడా ప్రయత్నించాడని వారు ఆరోపించారు.

## కర్ణాటకలో 400కిపైగా ముస్లిం ఇళ్లు కూల్చివేత



**బెంగళూరు, డిసెంబరు 27:** కర్ణాటకలో 200కుపైగా ఇళ్లను అధికారులు కూల్చివేయడంతో సుమారు 400 ముస్లిం కుటుంబాల ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఉత్తరాది రాష్ట్రాల బుల్డోజర్ చర్యను ఇక్కడ అమలు చేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఈనెల 22న తెల్లవారుజామున 4 గంటల సమయంలో బెంగళూరు శివారు కోగిలు గ్రామంలోని ఫకీర్ కాలనీ, వాసిం లేఅవుట్‌లోని సుమారు 200కు పైగా ఇళ్లను అధికారులు కూల్చివేశారు. బెంగళూరు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ నిర్వహించిన ఈ డ్రైవ్‌లో నాలుగు జేసీబీలు వినియోగించారు. 150 మందికి పైగా పోలీసు సిబ్బందిని మోహరించారు. ఉర్దూ ప్రభుత్వ స్కూల్‌కు ఆనుకుని ఉన్న సరస్సు ప్రాంతంలోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇళ్లు నిర్మించుకున్నారని కర్ణాటక ప్రభుత్వం ఆరోపించింది. ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది.

# 11 గ్రామాలు విలీనం చేస్తే నగర పరిధి పెరుగుతుంది : ప్రత్తిపాడు ఎమ్మెల్యే

**వట్టిచెరుకూరు రూరల్ డిసెంబర్ 27, ప్రభాతవార్త :** గుంటూరు రూరల్ మండలంలోని 11 గ్రామాలను కార్పొరేషన్ లో విలీనం చేస్తే కార్పొరేషన్ పరిధి పెరుగుతుందని ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు అన్నారు. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం కౌన్సిల్ సమావేశం



జరిగింది. ఈ సమావేశంలో శాసనసభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సమక్షంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాడు నియోజకవర్గం, గుంటూరు రూరల్ మండలం పరిధిలోని గ్రామాలలో గ్రామసభల ద్వారా ఆమోదం పొందిన 11 గ్రామాలను గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్లో విలీనం చేసి తద్వారా గ్రేటర్ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్గా, మిలీనియం సిటీగా రూపాంతరం చెందుటకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. గ్రేటర్ గుంటూరుగా మారటానికి జొన్నలగడ్డ, వెంగళాయపాలెం, దాసుపాలెం, లాలుపురం, చల్లవారిపాలెం, మల్లవరం, చిన్నపలకలూరు, తురకపాలెం,తొకవారిపాలెం, గొల్లవారిపాలెం, ఓబుల్నాయుడుపాలెం వంటి 11 గ్రామాలను విలీనం చేస్తే గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మొత్తానికి అభివృద్ధికి బాటలు వేసినట్లువుతుందని వివరించారు. విలీనం చేయాలనే గ్రామాలు ఇప్పటికే సాంకేతికంగా అభివృద్ధి చెందాయని, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్లోని 25వేల మంది నిరుపేదలకు నివేసిన స్థలాలు ఇవ్వటం కోసం కార్పొరేషన్ పరిధిలో స్థలంలేక ప్రతిపాడు నియోజకవర్గం వట్టిచెరుకూరు మండలంలోని కొర్నెపాడు గ్రామంలో 400 ఎకరాల స్థలాన్ని తీసుకొని కేటాయించడం జరిగిందని గుర్తుచేశారు. దీనితోపాటు కార్పొరేషన్ పరిధిలో స్థలము లేక గుంటూరు రూరల్ మండలంలోని వెంగళాయపాలెం గ్రామంలో 60 ఎకరాల భూమిని సేకరించి ఆరువేల టిట్కో గృహాల సముదాయాలను నిర్మించి కార్పొరేషన్ పరిధిలోని పేదలకు కేటాయించడం జరిగిందని తెలిపారు.ఇప్పటికే విలీనం చేయాలన్న గ్రామాలలో మౌలిక వసతులు సమృద్ధిగా వున్నాయని ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారికి ప్రక్కనే ఇఎస్ఐ ఆసుపత్రికి కేంద్రం అనుమతి ఇచ్చిందని, గ్రేటర్ గుంటూరుగా చేస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి భారీగా నిధులు వస్తాయన్నారు. నగరంలో 11 గ్రామాలు విలీనం చేస్తే నగర విస్తృతి పెరుగుతుందని, అభివృద్ధికి బాటలు వేయడానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేసుకోవచ్చని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని విలీన గ్రామాల సమస్యలను కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే గట్టిగా వినిపించారు.

# మా భూములు మాకు ఇప్పించి న్యాయం చేయాలి

## నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్

**మంగళగిరి, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** మేమంతా పేదవాళ్లమని మా భూములు మాకు ఇప్పించి న్యాయం చేయాలని, తాము ముక్తిమహమ్మద్ వారసులం కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం పెదవడ్లపూడి గ్రామంలో బాధితులు మీడియాతో మాట్లాడుతూ జిల్లా హైకోర్టులో మాకు



అనుకూలంగా తీర్పు వచ్చిందని దాని ఆధారంగా మా భూములను మాకు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ మీడియాతో మాట్లాడుతూ ముక్తి మహమ్మద్ బంధువులు వారసులకు చెందిన భూములకు సంబంధించిన వివరాలను అడగుల్లో ఎక్కించుకొని ఆ గ్రామానికి చెందిన ఐదుగురు రైతులు ఆక్రమించుకున్నారని ఆయన ఆరోపించారు. నిజమైన భూమి భూమి వారసులైన ముక్తి మహమ్మద్ కుటుంబ సభ్యులకు, చినకాకాని గ్రామానికి చెందిన రైతులకు 1.50 కోట్ల రూపాయలు అడ్వాన్స్ కి ఇచ్చారని జలీల్ పేర్కొన్నారు. అయితే దస్తావేజులు ఫోర్జరీ చేశారని మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద రూరల్ పోలీసులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తనను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించారని ఆయన ఆరోపించారు. నాపై ఆరు సెక్షన్ కింద కేసులు బనాయించారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముస్లిం మైనార్టీ చెందిన పేదవారి భూములకు న్యాయం చేయాలని టిడిపి పార్టీ ఆఫీసులకు వెళ్లడం జరిగిందని ఆయన చెప్పారు. తాను నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులుగా ఉండి ఐదు రాష్ట్రాల్లో పోటీ చేశామన్నారు. కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లకు ఈ భూములపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి మా ముస్లిం మైనారిటీలకు న్యాయం చేయాలని జలీల్ కోరారు. ముస్లిం మైనార్టీ రైతులకు న్యాయం చేయాలనికోరుతూ రాష్ట్రపతి, కేంద్రంలోని ప్రధానమంత్రి, హోం మంత్రి, పలువురు మంత్రులను కలసి వినతి పత్రాలు అందజేస్తామని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఆమనుల్లా,షిజా ఉద్దీన్, నాగూర్ మీరా, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఉత్సాహంతో ఘనంగా ముగిసిన ఆర్‌వీఆర్‌జెసి ఇంజనీరింగ్ కళాశాల కొలరిడో"2025" నేషనల్ ఫెస్ట్

**గుంటూరు విద్య డిసెంబర్ 27 (ప్రభాతవార్త) :** స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన "కొలరిడో-2025" నేషనల్ ఫెస్ట్ ఉత్సాహభరితంగా శనివారం నాడు ఘనంగా ముగిసింది. దేశ నలుమూలల నుంచి వచ్చిన సుమారు 25 వేల మంది విద్యార్థులతో కళాశాల ప్రాంగణం రెండు రోజుల పాటు పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.




సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థుల నృత్యాలు, పాటలు, నాటికలు ప్రేక్షకులను అలరించాయి. స్టేజ్‌పై కళ సందడి ఉత్సాహభరితంగా సాగాయి. టెక్నికల్ విభాగంలో వినూత్న ఆలోచనలు, సృజనాత్మక ఇన్నోవేషన్‌లతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. కోడింగ్ ఛాలెంజ్‌లు, ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్లలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. క్రీడా విభాగంలో మైదానాల్లో ఉత్కంఠభరితంగా సాగిన క్రీడా పోటీలు రసవత్తరంగా ముందుకు సాగాయి. మెహెందీ, చిత్రలేఖనం, రంగోలి వంటి కార్యక్రమాలు రంగుల సంబరాన్ని నింపాయి. ఈ ఫెస్ట్‌లో పాల్గొన్న తెలుగు సినీ తారలతో వేదిక సందడిగా మారింది. ప్రముఖ హాస్యనటుడు పకళ శంకర్ అందించిన స్క్రిప్ట్ ప్రేక్షకులలో నవ్వుల జల్లు కురిపించింది. వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను న్యాయనిర్ణేతలు కేటాయించారు. అతిథుల చేతుల మీదుగా మొత్తం రూ.5 లక్షల విలువైన నగదు బహుమతులు, మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. యువతలోని సృజనాత్మక ఆలోచనలు, సాంకేతిక నైపుణ్యాలే దేశ భవిష్యత్తును నిర్దేశిస్తాయని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. తరగతి గదిలోని విద్యతో పాటు ఇలాంటి జాతీయ స్థాయి ఉత్సవాలు నాయకత్వ లక్షణాలు, పోటీతత్వ కలయిక, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని తెలిపారు. వివిధ ప్రాంతాల సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, ఆధునిక సాంకేతిక ఆవిష్కరణలతో విద్యార్థులు చేసిన ప్రదర్శనలు కొత్త అనుభూతిని కలిగించిందని కాకుండా, తోటి విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని కళాశాల సెక్రెటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాస రావు, కల్చరల్ కమిటీ ఇంచార్జి కన్వీనర్ రంగరాయ చౌదరి, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సహస్ర ప్రతిష్టాపాచార్యులు శ్రీనివాస్ శర్మ శివైక్యం

**చెరుకుపల్లి ,డిసెంబర్ 27, ప్రభాతవార్త :** శతాధిక ఆలయాల ప్రతిష్టాపన ఆచార్యులు ...ఆగమ పరీక్ష అధికారి... శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు స్వర్ణ వెంకట శ్రీనివాస శర్మ శనివారం మధ్యాహ్నం శివైక్యం పొందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ శనివారం పరమపదించారు. వందకు పైగా ఆలయాలను ప్రతిష్టించడమే కాకుండా పలు బ్రాహ్మణ సంఘాలకు ప్రతినిధిగా వ్యవహరించారు. గత 25 సంవత్సరాలుగా గోవాడ బాల కోటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులుగా విధులు నిర్వహిస్తున్నారు. శ్రీనివాస శర్మకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. శ్రీనివాస శర్మ మృతి పట్ల బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షులు రావూరి ఆంజనేయులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేస్తూ వారికి ధైర్యం చెప్పారు. బ్రాహ్మణ పరిషత్ తరపున తమవంతుగా తగిన సహాయ సహకారాలను అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ వి ఎస్ శర్మ, అగ్నిహోత్రం రంగనాథచార్యులు ,ఆలయ ఉప ప్రధాన అర్చకులు చావాలి శ్రీధర్ శర్మ ,మల్లెల కృష్ణమూర్తి ,అచ్యుత మణి, పలువురు పాల్గొన్నారు.



# వివిఐటియూలో ఎలక్ట్రానిక్ పరికరాలలో ఉష్ణ నియంత్రణ పై సదస్సు


**గుంటూరు విద్యా డిసెంబర్ 27 ప్రభాతవార్త:** వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ నందు మెకానికల్ మరియు ఈ.సి.ఈ విభాగం ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ పరికరాలలో ఉష్ణ నియంత్రణ పై సదస్సు నిర్వహించినట్లు వివిఐటి యూ ప్రొఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా ఎన్.ఐ.టి వరంగల్ ప్రొఫెసర్ , స్టుడెంట్ వెల్ఫేర్ డీన్ డా॥ కె. కిరణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ పరికరాలు సురక్షితంగా,సమర్థవంతంగా ఎక్కువ కాలం పనిచేయటానికి వాటి ద్వారా ఉత్పత్తి అయ్యే వేడిని నియంత్రించవలసిన అవసరం ఉందని అన్నారు. అధిక ఆపరేటింగ్ వేగం మరియు వోల్టేజీ



హెచ్చు తగ్గుల కారణంగా ఎలక్ట్రానిక్ పరికరాలలో వేడి వస్తుందని దానిద్వారా పనితీరు నెమ్మదిస్తుంది, జీవితకాలం తగ్గుతుందని వివరించారు. శీతలీకరణ, హీట్ సింక్, థర్మల్ పేస్ట్, ప్యాడ్ లద్వారా ఉష్ణ నిర్వహణ చేయవచ్చని పేర్కొన్నారు. ఉష్ణ నిర్మహణ ద్వారా ఎలక్ట్రానిక్ పరికరాలలో శాశ్వత నష్టం లేదా వైఫల్యాలను నివారించ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిఐటియూ రిజిస్ట్రార్ డా++వై. మల్లికార్జున రెడ్డి, డైరెక్టర్ డా+ రావెల నవీన్, ఈ.సీ.ఈ విభాగాధిపతి డా॥ ఎమ్.వై. భానుమూర్తి, మెకానికల్ విభాగాధిపతి డా॥ టి.శ్రీనివాసరావు, ఆధ్యాపకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ లో కేసి హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు విద్య డిసెంబరు 27 ప్రభాతవార్త:** ఈనెల 23, 24 తారీఖులలో విజయవాడలోని మురళి రిసార్ట్స్ నందు జరిగిన స్టేట్ లెవెల్ సైన్స్ ఫెయిర్ లో పాల్గొని, సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ కు సెలెక్ట్ అయిన చేబ్రోలు మండలం కొత్త రెడ్డిపాలెం కె. సి. హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చూపారు. జి. చందు సాయి, ఎస్ విజయ్ (9 వ తరగతి) గైడ్ టీచర్ శివ శంకర రెడ్డి స్కూల్ అసిస్టెంట్ గణితం , లను తన కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ సలీం భాషా



అభినందించారు. ఈ సందర్భంగా డీఈవో సెలెక్ట్ అయిన ప్రాజెక్ట్ "స్మార్ట్ డస్ట్ బిన్" గురించి వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తమ ప్రాజెక్టును మరింత మెరుగుపరచుకొని సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో కూడా చక్కటి ప్రతిభ కనబరిచి మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని విద్యార్థులకు గైడ్ టీచర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి షేక్ గౌసుల్ మీరా, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులు దెబ్బతీసే నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలి : సిపిఎం డిమాండ్

**పెదనందిపాడు డిసెంబర్ 27 (ప్రభాతవార్త) :** కార్మిక హక్కులను కాలరాచే నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు కోరారు. శనివారం సాయంత్రం పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో సిపిఎం పార్టీ మండల సమావేశం కొత్త వెంకటశివరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పాశం రామారావు మాట్లాడుతూ కార్మికులు అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడులను తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాచారన్నారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానం తెచ్చారని చెప్పారు. కనీస వేతనాలను అమలు చేయడం లేదన్నారు. కార్మిక హక్కులను పెట్టుబడి దారులకు తాకట్టుపెట్టారన్నారు. అదే విధంగా రాష్ట్రంలో భూములను కార్పొరేట్లకు కారు చౌకగా



కట్టబెడుతున్నారన్నారు. సాగు భూములను, మూడు పంటలు పండే నాణ్యమైన పొలాలను రైతుల సమ్మతం లేకుండా తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డు భూములను పేద ముస్లింల ప్రయోజనం కోసం వినియోగించకుండా, కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారన్నారు. ఓట్ల తొలగింపుల కోసం సర్ చట్టం తీసుకువచ్చి బీహార్ తదితర రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాల రాస్తుందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుందని తెలిపారు. ఏ పంటకు కూడా గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సక్రమంగా కొనుగోలు చేయడం లేదన్నారు. 75 కేజీల 1,792 రూపాయలు మద్దతు రేటు ఇచ్చినా, 1,300 రూపాయలు లోపు రైతులు అమ్ముకోవాల్సి వస్తుందని తెలిపారు. పత్తి కొనుగోలు కూడా సక్రమంగా జరగటంలేదని నాణ్యత ప్రమాణాలు పేరుతో తిప్పి పంపిస్తున్నారన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కౌలు రైతులకు పెట్టుబడి సాయం ఇస్తామని కూటమి ప్రభుత్వ హామీ ఇచ్చిన ఇంతవరకు అమలు జరగలేదు అన్నారు. సాగు చేసే రైతులకు, కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయాలని కోరారు. రైతు సేవా కేంద్రాలలో ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పెదనందిపాడు మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, సభ్యులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, నల్లమోతు రాజేంద్ర, ఫణిదపు భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# భూ రీ సర్వే వల్ల భూ వివాదాలకు చెక్ : తహశీల్దార్ సిద్ధార్థ

**కొల్లిపర, డిసెంబర్ 27 (ప్రభాతవార్త) :** భూ రీ సర్వే వల్ల చాలా కాలంగా నలుగుతున్న భూ వివాదాలకు తెరపడనున్నట్లు తహశీల్దార్ గుమ్మడి సిద్దార్థ అన్నారు. శనివారం మండల పరిధిలోని తూములూరు, శివలూరు గ్రామాల్లో రెవెన్యూ అధికారులు భూ రీ సర్వేపై గ్రామసభలు నిర్వహించి తదనంతరం ర్యాలీ నిర్వహించి సర్వే చేయడం వలన కలిగే ఉపయోగాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిద్దార్థ మాట్లాడుతూ




జనవరి 2వ తేది నుంచ తూములూరు, శివలూరు, వల్లభాపురం గ్రామాల్లో భూ రీ సర్వే ఉంటుందని రైతులు అందుకు సహకరించాలన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న భూ రీ సర్వేపై రైతులు ఎటువంటి అపోహలుపడవద్దని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి భూ సరిహద్దులను ఖచ్చితంగా గుర్తించవచ్చునన్నారు. రైతులకు భూమిపై పూర్తి హక్కు కల్పించడంతో పాటు టైటిల్ గ్యారెంటీ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణాభాయ్, ఉప సర్పంచ్ ఆరుమళ్ళ శివారెడ్డి, ఆర్ఐ వంశీకృష్ణ, మండల సర్వేయర్ హరికృష్ణ, నాయకులు మర్రెడ్డి బ్రహ్మారెడ్డి, అడపా నారాయణరెడ్డి, తదితరులు ఉన్నారు.

# మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా "సంకల్పం"

**తెనాలి టౌన్ డిసెంబర్27(ప్రభాతవార్త):** గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఉత్తర్వుల మేరకు తెనాలి రూరల్ మండలం పరిధిలో మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు"సంకల్పం" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెనాలి డీఎస్పీ జనార్ధన రావు, తెనాలి రూరల్ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్ మరియు తాలూకా సబ్ ఇన్స్పెక్టర్ కే.ఆనంద్ వెల్లడించారు.శనివారం తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జగడగుంటపాలెం గ్రామంలో గల ఐటిఐ కాలేజ్ లో తెనాలి పోలీసు వారి ఆధ్వర్యంలో "సంకల్పం" కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని కాలేజీల విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే ప్రమాదాలు, దుష్ప్రభావాలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఇటీవలి కాలంలో కొంతమంది కాలేజీ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు ఆకర్షితులవుతూ, వాటికి బానిసలై తమ భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నారని, కొన్నిసార్లు కేసుల్లో కూడా ఇరుక్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి విద్యార్థుల్లో మార్పు తీసుకురావడం,మాదక ద్రవ్యాల అన్నివిధమైన అనర్థాలు వారికి తెలియజేయడం, సరైన దిశలో నడిపించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. మాదక ద్రవ్యాలకు బానిసలైనవారిని గుర్తించి, వారిని డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్లకు పంపించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. "సంకల్పం" కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించబడనుందని, మొదటి దశలో మండలం లోని అన్ని కళాశాలల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు.రెండవ దశలో విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వారి పిల్లల్లో కనిపించే ప్రవర్తనా మార్పులు, అనుమానాస్పద లక్షణాలు, మాదక ద్రవ్యాల నుంచి దూరం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలను గురించి వివరించారు.

అంతేకాకుండా తెనాలి పోలీసు వారు ఇప్పటికే జిల్లా యస్.పి వకుల్ జిందాల్ ఉత్తర్వుల మేరకు అన్ని కాలేజీల్లో విద్యార్థులతో కలిపి ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేసి, పలు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, ఈ "సంకల్పం" కార్యక్రమంతో అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేస్తామని తెలిపారు.

విద్యార్థులు చేత డ్రగ్స్ లేని సమాజానికి దారి చూపుతామని సంకల్పం ప్రోగ్రామ్ యొక్క ప్రమాణం చేయించారు.ఈకార్యక్రమంలో డిఎస్పి జనార్ధన్ రావు,రూరల్ ఇన్స్పెక్టర్ నాయిబ్ రసూల్, రూరల్ యస్ఐ కే.ఆనంద్ మరియు పోలీస్ సిబ్బంది, కాలేజీ స్టూడెంట్స్ మరియు యాజమాన్యం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కొండపాటూరు పోలేరమ్మ దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్‌గా పొన్నం వీరయ్య చౌదరి

**కాకుమాను డిసెంబర్ 27(ప్రభాతవార్త ):** .. ట్రస్టు బోర్డు సభ్యులుగా పొంగులూరి విజయబాబు, గంటా నాగజ్యోతి, వేటూరి శ్రీనివాసరావు, ముప్వా మాధవి, మామిడి మిన్నిమ్మ, వేటపాలెం శ్రీదేవి, అళహరి రామకృష్ణ, నక్కా సాంబశివరావు, కొండముది హరిబాబు, ముప్వ నాగేశ్వరరావు ,లను ఎమ్మెల్యే బూర్ల.రామాంజినేయులు చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం శనివారం జరిగినట్లు ఈ ఓ జె.శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ పొన్నం. వీరయ్య చౌదరి మాట్లాడుతూ తిరునాళ్ళ సమయం లో భక్తులు రాకపోకలకు చిన్న రోడ్డు వల్ల ఇబ్బందులు కలుగుతుంది అని డబల్ రోడ్డు కావాలి



అని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు.అలానే అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్క భక్తులకు అందుబాటు లో ఉంటానని హామీ ఇచ్చారు... ఎమ్మెల్యే బూర్ల.రామాంజినేయులు మాట్లాడుతూ డబల్ రోడ్డు వచ్చే లా చూస్తాను అని అలానే స్వయంభుగ వెలిసిన అమ్మవారి తిరునాళ్ ను రాష్ట్ర లో ప్రముఖ తిరునాళ్ళ గా ప్రకటన తీసుకువచ్చే విధంగా ప్రయత్నిస్తాను అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల గ్రామ తెదేపా నాయకులు మరియు ఇ ఓ జక్క. శ్రీనివాసరావు ప్రభుత్వ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాన్ని ఆపాలి : ప్రజా సంఘాల నాయకుల డిమాండ

**పెదనందిపాడు డిసెంబర్ 27 (ప్రభాతవార్త) :** జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాన్ని విడనాడాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. శనివారం పెదనందిపాడు లోని ఎంపీడీవో కార్యాలయం వద్ద



ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి, ఎంపీడీవో గుంటి లక్ష్మీదేవి కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో జాతిపిత మహాత్మా గాంధీ పేరు తీసివేసి, చట్టంలో ఉన్న అనేక అంశాలను సవరణ చేస్తూ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) 2025 చట్టం తీసుకువచ్చిందని తెలిపారు. దీనిలో పని కోరే ప్రతి గ్రామీణ కుటుంబానికి చట్టబద్ధమైన ఉపాధి హక్కును నిరాకరిస్తున్నదని తెలిపారు. పనిని బట్టి నిధులు కాకుండా, నిధులను బట్టి పని సవరణ చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కేటాయించే నిధులు స్వేచ్ఛగా వినియోగించే, నిర్ణయించే అధికారం పోతుందని, విబి గ్రామ్ జీ చట్టం ప్రకారం కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 నిధులు కేటాయింపులు చేయాలని తెలిపారు. అంతకుముందు కేంద్రం 90 రాష్ట్రం 10 నిధులు కేటాయింపులు జరిగేవి అన్నారు. దీనివల్ల రాష్ట్రాలపై తీవ్ర భారం పడుతుందని తెలిపారు. అలాగే కొత్త చట్టం ప్రకారం వ్యవసాయ పనులు ఉన్న రోజులలో 60 రోజులపాటు ఉపాధి పనులు నిలిపివేయాలని ఆదేశించారు. దీనివల్ల భూమిలేని కూలీలు తక్కువ వేతనాలకు భూస్వాముల వద్ద పనిచేయాల్సి వస్తుంది అన్నారు. కాబట్టి 2025 కొత్త చట్టాన్ని రద్దుచేసి 2005 చట్టాన్ని అమలు చేసి, రెండు వందల రోజులు పనులు కల్పించాలని, కనీస వేతనం 700 రూపాయలు ఇవ్వాలని, బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, పంట కాలువలు , భూ అభివృద్ధి పనులు, భూగర్భ జలాలు పెరిగే పనులు చేయించాలని కోరారు. పని దినాలను 100 రోజుల నుండి 200 రోజులకు పెంచాలని కోరారు. వ్యక్తిగత హక్కు ఆధారంగా ఉపాధి కల్పించాలని, వేతనాలను ఆలస్యం లేకుండా చెల్లించాలని, పర్యవేక్షణ మరియు ప్రణాళిక కోసం గ్రామ సభలకు పూర్తి అధికారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దొప్పల పూడి రమేష్ బాబు, రైతు సంఘం నాయకులు కొత్త వెంకటశివరావు,నల్లమోతు రాజేంద్ర, ముద్దన వెంకటేశ్వర్లు, పెన్షనర్స్ సంఘం నాయకులు జంపని రామారావు, మహిళా సంఘం నాయకులు ఫణిదపు భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు సమస్యలు తెలుసుకోవడం కోసమే గ్రామసభ ముఖ్య ఉద్దేశ్యం : ఎస్ఆర్‌పి విజయభాస్కర్

**కొల్లిపర, డిసెంబర్ 27 (ప్రభాతవార్త) :** ఉపాధి హామీ పనులపై ప్రజల నుంచి సమస్యలు తెలుసుకోవడం కోసమే గ్రామసభ ముఖ్య ఉద్దేశ్యమని ఎస్ఆర్‌పి విజయభాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రం కొల్లిపర గ్రామ పంచాయితీ కార్యాలయంలో 2024-2025సంవత్సరానికి సంబంధించిన పనులపై సామాజిక తనిఖీలో భాగంగా ఎన్ఆర్ఇజిఎస్ అధికారులు సర్పంచ్ పిల్లి రాధిక అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీలో సేకరించిన పనుల వివరలను సభలో చదివి వినిపించారు. ఉపాధి హామీ



పనులపై కూలీలను గ్రామస్తులను సమస్యలు అడగటంతో కూలీలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఉపాధి హామీ పనులు చేసి మూడు నెలలు అయినప్పటికీ ఇంత వరకు నగదు జమ కాలేదని వారి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఆర్‌పి విజయభాస్కర్ మాట్లాడుతూ మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామంలో ఎటువంటి సమస్యలున్నా తెలియజేయాలని ప్రజలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌పి రాఘవ, పంచాయితీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివంగతులు కాసుల పురుషోత్తమ కవికి పూర్ణకుంభ పురస్కారం ప్రకటన

**గుంటూరు విద్య డిసెంబర్ 27 ప్రభాత వార్త :** చల్లపల్లి రాజా ఆస్థాన పండితుడు దివంగతులు కాసుల పురుషోత్తమ కవికి పూర్ణకుంభ పురస్కారం లభించింది. గుంటూరులో జరిగే మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 3, 4 తేదీల్లో జరగనున్నాయి. ఈ సభలలో కాసుల పురుషోత్తమ కవి కుటుంబం తరఫున ఆయన ఐదో తరానికి చెందిన ప్రముఖ మిమిక్రీ కళాకారుడు కాసుల



కృష్ణంరాజు స్వీకరించనున్నారు. ఆ మేరకు కార్యక్రమ ఆహ్వాన కమిటీ అధ్యక్షుడు గజల్ శ్రీనివాసు నుంచి కాసుల కృష్ణంరాజుకు ఆహ్వాన పత్రం అందింది. ఆంధ్ర నాటక శతకంతో శ్రీకాకుళం ఆంధ్ర మహావిష్ణువు వైభవాన్ని కాసుల పురుషోత్తమ కవి చాటారు. ప్రాచీన కవిత్వంతో తెలుగు భాష వికాసానికి తెలుగు సంస్కృతికి కాసుల పురుషోత్తమ కవి చేసిన కృషికి గాను ఈ పురస్కారం ఆయన మరణాంతరం ప్రకటించబడటం ఆయన భాష సేవకు తగిన గుర్తింపును నిర్వాహకులు ఇచ్చినట్లయింది. శ్రీకాకుళేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలోని కాసుల పురుషోత్తమ కవి విగ్రహాన్ని సందర్శించిన అనంతరం కాసుల కృష్ణంరాజు మాట్లాడుతూ కాసుల పురుషోత్తమ కవికి పూర్ణకుంభ పురస్కారం ప్రకటించడం, తాను అందుకోనుండడం ఆనందంగా ఉందన్నారు. మిమిక్రీ ఆర్టిస్టుగా, ఈవెంట్ మేనేజర్ గా 17 వేలకు పైగా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అంతటి గొప్ప కవి తమ కుటుంబానికి చెందినవారు కావడం మాకు మా కుటుంబ సభ్యులకు ఐదో తరం వారసుల మైన మాకు గర్వకారణం అన్నారు.

# పౌరాణిక పద్యాలతో ఆకట్టుకున్న సత్యహరిశ్చంద్ర మరియు గయోపాఖ్యానం

**గుంటూరు కల్చరల్,డిసెంబరు 27,ప్రభాతవార్త :** స్థానిక గోరంట్ల కమ్యూనిటీ హాల్లో సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడ వారి సౌజన్యంతో స్వాతి కళా నాట్యమండలి అధ్యక్షుల నిర్వహణ లో శనివారం ప్రదర్శితమైన గయోపాఖ్యానం



లోని యుద్ధ ఘట్టం పౌరాణిక పద్యాలతో కళాకారులు అభిమానులను అలరించారు. కృష్ణుడిగా జాంగా బోడియ్య,అర్జునుడిగా మునిస్వామి అభినయించా రు.అనంతరం సత్యహరిశ్చంద్ర పూర్తి నాటకాన్ని ప్రదర్శించారు.విశ్వామిత్రగా ఎర్రాకుల బుల్లియ్య, హరిశ్చంద్రులుగా ఆర్.శ్రీనివాసరావు, కంభంపాటి శివరామశర్మ,అరిశెట్టి శ్రీనివాసరావు ,కంచెర్ల వెంకటేశ్వర్లు,నక్షత్రకుడిగా అబ్దుల్ రహీం, దేవదాసు,ప్రసాదరాయ,చంద్రమతిగా ఎస్ వీరమణి,సత్యకీర్తిగా దర్శిశ్రీను,మాతంగి గా సాయి సుధా పౌరాణిక పద్యాలతో నాటిక ప్రదర్శించి చక్కటి సందేశాన్ని అందించారు.వీరికి హార్మో నియంపై పి.సురేష్,క్లారినెట్‌పై వెంకట్రావు ,డోలక్‌పై శ్రీను సంగీత సహకారాన్ని అందించారు. గోరంట్ల గ్రామ పెద్దలు అభిమానులు కళాకారులనుఅభినందించారు.తొలుత వి.రామారావు ,కె.సురేష్ జానపద సంగీత ప్రదర్శన జరిగింది.

# అయ్యప్ప శరణుఘోషతో నవ కలశ పంచామృతాలతో అభిషేకాలు

**గుంటూరు కల్చరల్,డిసెంబరు 27,ప్రభాతవార్త :** స్థానిక మల్లారెడ్డి నగర్‌లోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయం పాలకమండలి చైర్మన్ 40రోజులుగా నిర్వహిస్తున్న అయ్యప్ప 15వ మండల పూజామహోత్సవాలు శనివారం విశేషాభిషేకార్చనలు,చండీహోమం,మెట్ల పూజతో ముగిసాయి.తొలుత ఉదయం నవ కలశారాధన, అయ్యప్ప శరణుఘోషతో నవ కలశ,పంచా మృతాలతో అభిషేకాలు అనంతరం చండిహోమం మహాపూర్ణాహుతి,మధ్యాహ్నం వేలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరి గాయి. సాయంత్రం విజయ వాడ నుంచి వచ్చిన జె.రాము గురు స్వామిచే శబరిమల తరహాలో 18మెట్ల పూజ కనుల పండువగా సాగింది.కొత్తమాసు సత్యనారాయణ గురుస్వామిచే అయ్యప్ప స్వామికి 11 అభిషేకాలు జరిగాయి.అయ్యప్ప ఇతర మాలాధారులను మార్కాపురం శ్రీను అయ్యప్ప భజన పాటలతో అలరించారు.అయ్యప్ప స్వామికి పుష్పాభిషేకం ,హరివరాసనం అనంతరం అయ్యప్పలకు భక్తులకు,భిక్షా కార్యక్రమంతో ఉత్సవాలు ముగిసాయి.కార్యక్రమాలను అన్నదాన కమిటీ చైర్మన్ గుంటూరు వేమారెడ్డి,సభ్యులు పర్యవేక్షించారు.

# తాడేపల్లి నులకపేటలో ఆధునిక హంగులతో షాదీఖానా ప్రారంభం

## -ప్రారంభించిన రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల సలహాదారు మహ్మద్ షరీఫ్

**తాడేపల్లి,డిసెంబరు 27,ప్రభాతవార్త :** తాడేపల్లి పట్టణంలోని నులకపేటలో ఆధునిక హంగులతో నిర్మించిన షాదీఖానాను రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల సలహాదారు మహ్మద్ షరీఫ్ మత పెద్దలతో కలసి ప్రారంభించారు.ఎన్నికల్లో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ఆయన స్ఫూర్తితో విపిఆర్ ఫౌండేషన్ (వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఫౌండేషన్) సహకారంతో షాదీఖానాను నిర్మించారు.తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు అధ్యక్షతన కార్యక్రమంలో మహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ముస్లీం నాయకులు తమ ప్రాంతానికి షాదీఖానా కావాలని అడిగిన వెంటనే ముస్లీంలకు సౌకర్యంగా ఉండేలా షాదీఖానాను నిర్మించేందుకు మంత్రి నారా లోకేష్ కు అభినందనలు తెలిపారు.నులకపేట అంటే బడుగు బలహీన వర్గాల ప్రజలు అధికంగా ఉండే ప్రాంతమని పేర్కొన్నారు.నులకపేటలో సుమారుగా 5వేల మంది ముస్లీం జనాభా ఉండగా 6మసీదులు ఉన్నాయన్నారు.మంత్రి లోకేష్ అన్ని వర్గాలకు సమప్రాధాన్యం కల్పిస్తూ,అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ 175నియోజకవర్గాల్లో మంగళగిరిని అగ్రగామిగా నిలబెడుతున్నారన్నారు.కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ,ఎంపిపి షేక్ జబీన్,తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా ఏసు,మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మహ్మద్ ఇబ్రహీం,వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ అక్రమ్,రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ జి.నాగేశ్వరరావు,ఎస్ కె చాంద్ భాషా,మంగళగిరి మార్కెట్ యార్డు డైరెక్టర్ షేక్ మస్తానయ్య,మొలబంటి వెంకటేష్,విజయ్,ఫజిల్,షేక్ నాగుల్‌మీరా,బెజ్జం రామకృష్ణ,షేక్ మస్తాన్ వలి,షేక్ తాళ్ళూరు శ్రీను,షేక్ ఇలియాజ్,ఈమని శివనాగేశ్వరరావు,షేక్ బాజీ,షేక్ బబ్లు,షేక్ నూర్జహాన్,ఆన్నెం కుసుమ,కాటాబత్తుల నిర్మల,బక్క లావణ్య,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు షాక్‌కు గురై ట్రాక్టర్ డ్రైవర్ మృతి

**-విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణమంటున్న బాధితులు**
**-రెండున్నర గంటల పాటు రాస్తారోకో**
**-నిలిచిపోయిన వాహనాలు**

**వేమూరు డిసెంబర్ 28 (ప్రభాతవార్త) :** విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం వేమూరులో చోటు చేసుకుంది. దీంతో ఆగ్రహించిన బాధిత కుటుంబాలు స్థానిక తహశీల్దార్ ఆఫీస్ ముందు రోడ్డుపై బైఠాయించి అధికారు నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలైందని ఆందోళనకు దిగారు. దాదాపు రెండున్నర గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. వివరాల ప్రకారం వేమూరు గ్రామం బేతేలు పురానికి చెందిన అట్లూరి సునీల్ (22)ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ట్రాక్టర్‌పై పొలానికి యూరియా వేసుకెళ్ళే యూరియా కట్టలు దింపుతుండగా



కిందకి మరో మహిళకు గాయాలయ్యాయి. వెంటనే వేమూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్ళగా సునీల్ మృతి చెందినట్లు వైద్యాధికారులు నిర్ధారించారు. దీంతో ఆగ్రహించిన బేతులుపురం గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిండు ప్రాణం బలైదంటూ తహశీల్దార్ కార్యాలయం రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. మృతుడు సునీల్ భార్య నిండు గర్భిణీ ఆమెను రోడ్డుపై కూర్చోపెట్టి బేతేలుపురం వాసులు ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న వేమూరు ఎస్సై శ్రీనివాసరావు ఆందోళనకారులతో మాట్లాడి సముదాయించే ప్రయత్నం చేశారు. విద్యుత్‌శాఖ అధికారులు రావాలంటూ చేతేలుపురం వాసులు పట్టుపట్టారు. గతంలో రెండు సార్లు విద్యుత్ లైను క్రిందకి వేలాడుతున్నాయని ప్రమాదభరితంగా మారాయని ఫిర్యాదు చేసినా విద్యుత్‌శాఖ అధికారులు పట్టించుకోలేదని బాధితులు ఆగ్రహించారు. ఈ నేపథ్యంలో ఎస్సై శ్రీనివాసరావు స్థానిక విద్యుత్‌శాఖ ఏఈని పిలిపించి మాట్లాడించారు. ప్రభుత్వ పరంగా ఐదు లక్షల పరిహారం అందిస్తామని హామీ ఇవ్వగా అందుకు అంగీకరించని బాధ్యత కుటుబాలు ఆందోళన విరమించేందుకు నిరాకరించారు. అనంతరం రామాంజనేయలు సంఘటనా స్థలానికి చేరుకుని



ఆందోళన కారులతో మాట్లాడి డిపార్టుమెంట్ పరంగా మరి కొంత ఆర్థిక సహాయం చేయించే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో రెండున్నర గంటల తర్వాత బాధితులు ఆందోళన విరమించారు. రెండున్నర గంటల పాటు రాస్తారోకో కారణంగా తెనాలి కొల్లూరు రహదారిపై వాహనాలు బారులు తీరాయి. దీంతో ప్రయాణికులు అనేక ఇక్కట్లకు గురయ్యారు. కుమారుడి మృతుని తట్టుకోలేక తండ్రి వెంకయ్య పక్కనే ఉన్న రైల్వే ట్రాక్ వద్దకు వెళ్ళి రైలు క్రిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. అనంతరం ఎస్సై శ్రీనివాసరావు మృతదేహాన్ని పోస్టుమార్టం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం ఉన్నట్లు వివరించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా

**-ఎమ్మెల్యే ఆనందబాబు**

**వేమూరు డిసెంబర్ 28 (ప్రభాతవార్త) :** అనారోగ్య కారణాల వల్ల బాధపడుతూ సొంతగా వైద్యం చేసుకున్న వారికి ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు. శనివారం స్థానిక నియోజకవర్గ పార్టీ



కార్యాలయంలో అమృతలూరు, వేమూరు, కొల్లూరు మండలాలకు చెందిన 22మందికి రూ.8,47,706ల సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేశారు. వేమూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 6.30కోట్లపైగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ నిధులను ఏ ఒక్కరికి అందించలేదని గుర్తు చేశారు. పార్టీలకు, కులాలకు అతీతంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, తూనుగుంట్ల సాయిబాబా, గాజుల వెంకటసుబ్బయ్య, మైనేని మురళీకృష్ణ, యార్డు వైస్ ఛైర్మన్ అమ్మిశెట్టి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**-తహశీల్దార్ కళ్యెం శ్రీనివాసశర్మ**

**చేబ్రోలు(పొన్నూరు), డిసెంబర్ 27,ప్రభాతవార్త:** పదో తరగతి విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తహశీల్దార్ కళ్యెం శ్రీనివాసశర్మ సూచించారు. మండల కేంద్రమైన చేబ్రోలులోని సూర్యదేవర ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. పాఠశాలలో విద్యాశాఖ



ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న వంద రోజుల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం వందరోజుల ప్రణాళిక పూర్తిస్థాయిలో అమలవుతుందా..?లేదా..? అనే విషయాలను పరిశీలించారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను వేర్వేరుగా వివరాలు అడిగి తెలుసుకొన్నారు. చదువుల్లో వెనుకబడి ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధపెట్టి రైజింగ్ స్టార్ల నుంచి షైనింగ్ స్టార్లుగా మార్చేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు తయారు చేసి వడ్డిస్తున్నారా...?లేదా అనే విషయాలనుకూడా స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు అన్నాన్ని వడ్డించారు. మధ్యాహ్న భోజన పథకంలో పదార్థాలు ఎలా ఉన్నాయన్న విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు.

## మున్నంగి గ్రామంలో పల్లెనిద్ర


**కొల్లిపర, డిసెంబర్ 27 (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని మున్నంగి గ్రామంలో శనివారం కొల్లిపర పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ ఆదేశాల మేరకు తెనాలి డీఎస్పీ బి.జనార్దనరావు, తెనాలి రూరల్ సిఐ షేక్ నాయబ్‌రసూల్ సూచనలతో



కొల్లిపర ఎస్సై ఎస్.సి.ప్రసాద్ తన సిబ్బందితో శనివారం రాత్రి మున్నంగిలో గ్రామస్తుల సమక్షంలో బసచేసి శాంతి భద్రతల గురించి గ్రామ పెద్దలతో చర్చించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ సమాజం చట్టం అమలు మధ్య అంతరాన్ని తగ్గించే ప్రయత్నంలో జిల్లా పోలీసులు రాత్రులు జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ మార్గదర్శక త్వంలో పల్లె నిద్ర అనే గ్రామ బస కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వారు స్థానిక సమస్యలను అర్థం చేసుకుని వివిధ నేరాలపై సైబర్ నేరాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ చొరవ గ్రామీణ ప్రజలకు పోలీసింగ్ పట్ల నమ్మకాన్ని కలిగిస్తుందని వారి సహకారంతో పోలీసులు నేరాలను ముందుగానే గురి_ంచడంలో సహాయపడ తుందన్నారు. కొల్లిపర పోలీస్ స్టేషన్ పరిధిలోని మున్నంగి గ్రామంలో ఎస్సై ప్రసాద్ ఈ కార్యక్రమాన్ని కార్యక్రమానికి నాయకత్వం వహించారు. గ్రామస్తులతో వారి సమస్యలను చర్చించి సామాజిక వ్యతిరేక కార్యకలాపాలను నివారించారు. ఈ సమావేశంలో సిసి కెమెరాల అవసరాన్ని ప్రజలకు తెలియ జేశారు. అంతే కాకుండా భద్రతను పెంచడానికి గ్రామస్తులు తమ ఇళ్ళు, వ్యాపార సంస్థలు, దేవాలయాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీసులకు నివేదించబడి ఏమైనా సమస్యలను త్వరగా పరిష్కరిస్తామన్నారు. సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించడంతో పాటు అనుమానస్పద కార్యకలాపాలను పోలీసులకు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని గ్రామస్తులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై ప్రసాదరావు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## సుమేధాలో పాఠ్యాంశాల ఆధారితంగా ప్రయోగాల కార్యశాల

**గుంటూరు విద్య డిసెంబర్ 27 ప్రభాతవార్త :** సుమేధ హై స్కూల్లో పాఠ్యాంశాల ఆధారితంగా ప్రయోగాల కార్యశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి సుగుణ సైన్స్




అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో సీఈవో డాక్టర్ చివుకుల సాంబశివరావు ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు చదువుతున్న సుమేధా హై స్కూల్ విద్యార్థులకు నిర్వహించారు. సింపుల్ సర్క్యూటివ్, సిరీస్ అండ్ పార్లర్ కనెక్షన్, ఎలక్ట్రిసిటీ పాసు లిక్విడ్స్, వాటర్ అలారం, హిస్టల్ ప్రిన్సిపుల్ ఆధారంగా హైడ్రాలిక్ జాకులు విద్యార్థులు వారి సొంతంగా తయారు చేశారు. తయారుచేసిన వాటిని తిరిగి వారి వెంట తీసుకువెళ్లే అవకాశాన్ని సుమేధ హై స్కూల్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి వర్క్ షాపులు వలన విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి మరింతగా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాంబాబు భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపుతో దీర్ఘకాలిక వ్యాధులు గుర్తించవచ్చు

**-మండల వైద్యాధికారి నేహ**

**కొల్లిపర, డిసెంబర్ 27 (ప్రభాతవార్త) :** గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం వలన దీర్ఘకాలిక రోగాలను గుర్తించవచ్చునని మండల వైద్యాధికారిణి నేహ అన్నారు. శనివారం మండల కేంద్రం కొల్లిపర శివారు గుడిబండి వారిపాలెంలో వైద్యాధికారులు ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ క్యాంపును నిర్వహించారు. వైద్యాధికారులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి తగిన సూచనలు,



సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా నేహ మాట్లాడుతూ ప్రతి నెలా నిర్వహించు ఎఫ్‌పిసి క్యాంపులో మంచంలో ఉన్న వారికి కూడా ఇంటికి వెళ్ళి వైద్య సదుపాయం కల్పించనున్నట్లు చెప్పారు. బిపి, షుగర్ వ్యాధి గ్రస్తులు ప్రతి నెలా వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులు వైద్యుల సలహాలు తప్పని సరిగా పాటి ంచాలన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి కళ్యాణి, ఎఎన్ఎం అనిత, డిఇఒ బొమ్ము కోటిరెడ్డి, ఆశా కార్యకర్తలు ప్రేమకుమారి, వాణి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేత

**చెరుకుపల్లి ,డిసెంబర్ 27, ప్రభాతవార్త :** మండలంలోని చెరుకుపల్లి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి టవర్ లైన్ నిర్మాణం కారణంగా నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి పోతురాజు శనివారం తెలిపారు. ఇందులో భాగంగా నడింపల్లి , పొన్నపల్లి, మతివారిపాలెం ,ఆరేపల్లి గ్రామాలకు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ,మండల కేంద్రమైన చెరుకుపల్లిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులు సహకరించాలని ఆయన తెలిపారు.

# గుంటూరు కార్పొరేషన్‌లో గ్రామాల విలీనం పైనే సుదీర్ఘ చర్చ

5వ పేజీ తరువాయి

ఒక ప్రత్తిపాడు నియోజకవర్గంలో 11 గ్రామాలను విలీనం చేస్తే జనాభా కలిసిన ప్రభుత్వాల నుంచి ప్రయోజనం ఉండదని చెబుతున్నారని, శాసనసభ్యుల సూచనల మేరకు ఈ 11 గ్రామాలతో పాటు గుంటూరు తూర్పు,పశ్చిమ నియోజకవర్గం సంబంధించి మరో ఏడు గ్రామాలు, పెదకాకాని నుంచి అదనంగా మరో పంచాయతీ మొత్తం కలిపి 18 పంచాయతీ గ్రామాలు విలీనం చేయాలనే ప్రతిపాదన ముందుకొచ్చిన నేపథ్యంలో ఈ కౌన్సిల్ నుంచి చేసిన తీర్మానాన్ని ప్రభుత్వ అనుమతి కోసం జిల్లా కలెక్టర్కు నివేదిక సమర్పించాలని కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. ఇకపోతే శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణంపై రచ్చ రచ్చ జరిగింది. ముందస్తు ఇటువంటి అనుమతులు తీసుకోకుండా ప్రజల అంగీకారం పూర్తిస్థాయిలో తెలపకుండా పాత బ్రిడ్జిని రెండువైపులా ఎందుకు కూల్చి వేశారని వైసిపి సభ్యులు, టిడిపి సభ్యులు ప్రశ్నలు వర్షం కురిపించారు. రైల్వే ట్రాక్లు పైన ఉన్న బ్రిడ్జిని ఆపేసి కూల్చడం ఏమిటని, రైల్వే శాఖ అనుమతులు తీసుకోకుండా అధికారులు చేస్తున్న పనులతో ట్రాఫిక్ సుడిగుండంలో ఇరుక్కొని నగర ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్లై ఓవర్ కట్టాల్సిన ఈ ప్రాంతంలో తిరిగి శంకర్ విలాస్ ఆర్ఓబి బ్రిడ్జి కంటే కొంచెం పెంచి మాత్రమే కడుతున్నారని ఇది నగర ప్రజలను మోసం చేయటమేనని వైసీపీకి చెందిన డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, కార్పొరేటర్ అచ్చాల వెంకటరెడ్డిలతో పాటు పలువురు టిడిపి కార్పొరేటర్లు ధ్వజమెత్తారు. స్పష్టమైన నిర్ణయాలు, స్థానిక ప్రజల నుంచి ఆమోదం తీసుకోకుండా ఈ పనులు చేపట్టడం వల్ల స్థానిక ప్రజలు కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని సవ ముందు వివరించారు. దీనిపై స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ ల్యాండ్ ఎక్విజేషన్ యాక్ట్ ప్రకారం డబ్బు చెల్లించమని వారి కోర్టుకు వెళ్లారని, కోర్టు అదే రకంగా డైరెక్షన్ ఇచ్చిందని, అయితే అంతకంటే ఎక్కువ టిడిఆర్ బాండ్స్ ఇవ్వటం వల్ల, స్ట్రక్చర్ కాంపౌండ్ అమోంట్ తో బాధితులకు అధికంగా నష్టపరిహార కింద డబ్బు వస్తుందని అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. ఇది ఆర్ అండ్ బి అధికారులు పనులు చేపడుతున్నారని కార్పొరేషన్ కు సంబంధం లేదని, కేవలం రోడ్డు విస్తరణ పనులతో పాటు, కొద్ది పనులు కోసం మాత్రమే కార్పొరేషన్ డబ్బు చెల్లించడం జరుగుతుందని వివరించారు. దీనిపై వైసీపీ నాయకులు మాట్లాడుతూ ఈ బ్రిడ్జి కి సంబంధించిన అన్ని డిపిఆర్ లు ఆర్ అండ్ బి అధికారుల నుంచి తీసుకొని ఇవ్వాలని, వాటిని ఎందుకు బహిర్గతం చేయడం లేదని, అదేవిధంగా రైల్వే అధికారుల అనుమతి ఇస్తే ఆ పత్రాలను బయటకి అర్థం చేయాలని, ఒక శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వాటికి సంబంధించిన అన్ని పత్రాలను సభ్యులకు అందించాలని కమిషనర్ కు నగర మేయర్ ఆదేశాలు జారీ చేశారు. ఇకపోతే నగరంలో ట్రాఫిక్ సమస్య నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిర్ణయాలు తీసుకోవాలని పార్టీలకతీతంగా సభ్యులు కోరారు. గతంలో శంకరుల వద్ద ఆర్ఓబి 45 మీటర్లు ఉంటే ప్రస్తుతం నూతనంగా నిర్మించే ఆరోబి 950 మీటర్లు పొడవు ఉందని ఆర్ఓబికి, ఫ్లైఓవర్ కి తేడా ముందు తెలుసుకోవాలన వైసీపీ కార్పొరేటర్లకు టిడిపి కార్పొరేటర్ వేములపల్లి శ్రీరాం ప్రసాద్ చురకలంటించారు. ఈ ప్రభుత్వం లో జరిగే మంచి పనులను, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఢిల్లీలో కూర్చొని గుంటూరు నగరాభివృద్ధికి తన సొంత ఖర్చులు పెట్టుకొని కేంద్రం నుంచి నిధులు తెస్తే అభివృద్ధిని అడ్డుకోవడం మంచి పద్ధతి కాదని వెల్లడించారు. అభివృద్ధి పనులకు తాము వ్యతిరేకం కాదని చేసే పనులు ఒక ట్రాన్స్పరెన్సీగా చేయమని కోరడం జరుగుతుందని వైసీపీ కార్పొరేటర్లు బదులిచ్చారు. ఈ కౌన్సిల్లో వీటిపై వాదోపవాదాలు జరిగాక చివరకు గుంటూరు కార్పొరేషన్ లో 18 పంచాయితీ గ్రామాలను విలీనం చేసేందుకు ఆమోదం తెలిపి జిల్లా కలెక్టర్ కు ప్రభుత్వ నిర్ణయం కోసం నివేదిక సమర్పించాలని నగరం మేయర్ ఆదేశాలు జారీ చేశారు.

**దేశంలోని టాప్ 34 సిటీలలో గుంటూరు కార్పొరేషన్ కు స్థానం దక్కాలి : మేయర్ కోవెలమూడి రవీం**

గుంటూరు కార్పొరేషన్ పరిధిని విస్తరించి దేశంలో ఉన్న టాప్ 34 సిటీలలో కార్పొరేషన్ కు స్థానం దక్కాలన్నదే ప్రతి ఒక్కరి అభిప్రాయమని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. ఇందులో భాగంగానే కార్పొరేషన్ లో భాగమైన ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు తన నియోజకవర్గంలో ఉన్న 11 రెవిన్యూ గ్రామపంచాయతీలను ఒక మంచి ఉద్దేశంతో కలపాలని ప్రతిపాదన చేశారని తెలిపారు. గతంలో గుంటూరు కార్పొరేషన్ లో 8 గ్రామాలను కలిపిన సమయంలో ఆయన జిల్లా కలెక్టర్ గా ఉండి ఆయా గ్రామాలను కలపడం జరిగిందన్నారు. అదే ఉద్దేశంతో మరో 11 గ్రామాలను కలిపి గ్రేటర్ గుంటూరు గా చేయాలని, గుంటూరుకు మంచి పేరు తీసుకుని రావాలని చేసిన ఈ ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరు స్వాగతించాలని సూచించారు. ఇక ట్రాఫిక్ సమస్యకు వస్తే అనేక మందితో పాటు తాము ఇబ్బందులు పడుతున్నామని ఒక అభివృద్ధి జరిగే సమయంలో కొన్ని సమస్యలు అనేవి తప్పవని దీనిపై ఎవరు అపోహలు పడొద్దు అని సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**గ్రామాలను విలీనం చేయటం వల్ల మహానగరం,గ్రేటర్ గుంటూరు గా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది : ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు**

గుంటూరు కార్పొరేషన్ లో 11 గ్రామాలను విలీనం చేయాలని కౌన్సిల్ ముందు చర్చకు ఉంచడం జరిగిందని ఇందులో ఎటువంటి స్వార్థం లేదని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు కౌన్సిల్లో వెల్లడించారు. గ్రామాలను విలీనం చేయటం వల్ల గుంటూరు కార్పొరేషన్ మహానగరంగా లేదంటే గ్రేటర్ గుంటూరు గా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే అవకాశం ఉంటుందని వెల్లడించారు. ఇప్పటికే గుంటూరు కార్పొరేషన్ పరిధిలో గతంలో విలీనమైన గ్రామాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా లేదని, స్థలాల కొరత ఏర్పడిందని, ఈ గ్రామాలు విలీనం చేయటం వల్ల కార్పొరేషన్కు ఒక్క రూపాయి నష్టం లేదని, కార్పొరేషన్ కు ప్రయోజనాలే ఎక్కువ ఉన్నాయని వివరించారు. మద్రాస్ హైవే కి ఆనుకొని ఉన్న గ్రామాలని, ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉంటుందని, ముఖ్యంగా 17వేల ఎకరాల భూమి వస్తుందని, ప్రభుత్వ భూమి కూడా ఉందని పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అవకాశాలు కూడా ఉన్నాయని వెల్లడించారు. ఈ పంచాయతీలు కార్పొరేషన్ లో విలీనం చేయాలని అధికారికంగా ప్రతిపాదనలు ఇచ్చినది కూడా కమిషనర్ కు సమర్పించడం జరిగిందన్నారు. రియల్ ఎస్టేట్ రంగం బాగుపడి కార్పొరేషన్ కు ఆదాయం పెరుగుతుందని తద్వారా అభివృద్ధి పనులు చేసుకోవచ్చని తెలిపారు. గుంటూరు నగరం నే కాకుండా బొంబాయి సిటీ తదితర ప్రాంతాలలో కూడా ఏదో ఒక సమస్య లేకుండా లేదని, అదేవిధంగా ఈ గ్రామాలు విలీనం అయితే సమస్యలను అధిగమించుకుంటూ వెళ్లి అభివృద్ధి చేసుకోవటమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకి న్యాయం జరగటం లేదని కొంతమంది సభ్యులు చెప్పడం అవగాహన రాహిత్యానికి నిదర్శనం అన్నారు. ఎటువంటి అవగాహన లేకుండా మాట్లాడవద్దని, ఆ అర్హత లేదని, ఇక్కడ కేవలం వారి అభిప్రాయాలు తెలపటం మాత్రమేనని, ముందు పంచాయతీల నుంచి ఆమోదం తెలుపుతూ నివేదిక ఇవ్వటం జరిగిందని ఆ తర్వాత మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్ శాఖ ప్రక్రియ పూర్తయ్యాక గవర్నమెంట్ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం డిస్టిక్ పంచాయతీ అధికారి అనుమతితో విలీనం జరుగుతుందని వివరించారు.

**విలీనం చేస్తే గ్రామాలలో ప్రజలకు న్యాయం చేయగలుగుతాము : ఎమ్మెల్యే నసీర్**

ప్రస్తుతం ఉన్న కార్పొరేషన్ లోనే ప్రజలకు తాగునీరు అందించలేకపోతున్నారని, సిబ్బంది కొరత ఉందని గత 20 ఏళ్ల క్రితం కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలలో సౌకర్యాలు అందించలేని పరిస్థితిలో ప్రస్తుతం ఎక్కడో దూరంగా ఉన్న గ్రామాలను విలీనం చేస్తే ఇబ్బందులు వస్తాయని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరుకు ఆనుకొని ఉన్న గ్రామాలను కూడా విలీనం చేస్తే బాగుంటుందని సూచించారు. ఎమ్మెల్యే రామాంజనేయులు చెప్పిన సమాధానంతో ఏకీభవించి ఆమోదానికి అంగీకారం తెలిపారు.

**నా నియోజకవర్గంలో గ్రామాలను కూడా విలీనం చేయండి: గల్లా మాధవి**

ప్రత్తిపాడు నియోజకవర్గంలో 11 గ్రామాలతో పాటు నా నియోజకవర్గ పరిధిని ఆనుకొని ఉన్న ఆరు గ్రామాలను విలీనం చేస్తే బాగుంటుందని తన అభిప్రాయాన్ని వెల్లడించారని తెలిపారు. అదేవిధంగా గ్రామాల విలీనానికి తనకు ఎటువంటి అభ్యంతరం లేదని చెప్పిందని తెలిపారు.

**గ్రామాల విలీనానికి వ్యతిరేకం కాదు : ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసు రత్నం**

తాము గ్రామాల విలీనానికి వ్యతిరేకం కాదని పార్టీలకతీతంగా గుంటూరు నగరాభివృద్ధికి ప్రతి ఒక్కరు కలిసి పనిచేయటానికి సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసు రత్నం తెలిపారు. అయితే గుంటూరు కార్పొరేషన్ కి ఆనుకొని ఉన్న గ్రామాలను వదిలేసి ఎక్కడో దూరంగా ఉన్న వాటిని కలపాలనుకోవడం, కాకుండా అన్నిటిని ఒకేసారి కలిపి ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

**ప్రభుత్వాల నుంచి వచ్చే అవకాశాలతో కార్పొరేషన్ మరింత అభివృద్ధి చెందుతుంది : కమిషనర్ పులి శ్రీనివాసులు**

గ్రామాల విలీనం అయితే పెరిగే విస్తరణ వల్ల, జనాభా పెరుగుదల వల్ల కార్పొరేషన్కు ప్రత్యేక గుర్తింపుతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే అవకాశాలు, నిధుల విడుదల తో కార్పొరేషన్ మరింత అభివృద్ధి చెందటమే కాకుండా గ్రేటర్ గుంటూరు, మహా నగరాలుగా రూపాంతరం చెంది అవకాశాలుంటాయన్నారు. అయితే ఇక్కడ కేవలం ప్రభుత్వం నుంచి వచ్చిన జీవోల ప్రకారం ప్రతిపాదనలు పంపడం మాత్రమేనని, ఈ ప్రతిపాదనలు కలెక్టర్కు పంపటం, అంతిమ నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుందని వెల్లడించారు. ఇకపోతే బ్రిడ్జి నిర్మాణం పనులంతా ఆర్ అండ్ బి శాఖ అధికారులు చూస్తున్నారని, కార్పొరేషన్ పరంగా కేవలం రోడ్డు విస్తరణ, ఆ పనులు పూర్తయ్యాక డ్రైల నిర్మాణం కోసం కొంత నిధులు కేటాయించడమేనని, ఆ నిధులు కూడా ప్రభుత్వం ఇవ్వాలని కోరడం జరుగుతుందని వివరించారు. ఇకపోతే ట్రాఫిక్ సమస్య అనేది ఎక్కడా లేదని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేవని కౌన్సిల్ వేదికగా సమాధానం ఇచ్చారు. నగరంలో అభివృద్ధి పనులు వేగవంతంగా చేపడతామని, నిబంధనలు అతిక్రమించి నిధులు ఇవ్వటం జరగదని స్పష్టం చేశారు.

# శరీర దారుఢ్యానికి క్రీడలు దోహదం

**-మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు**


**పొన్నూరు, డిసెంబర్ 27,ప్రభాతవార్త:** శరీర దారుఢ్యానికి, శరీర సౌష్టవానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు అన్నారు. స్థానిక పాత పొన్నూరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూత్



ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభమైంది. పాత పొన్నూరులో కమ్యూనిటీ హాలులో జరుగుతున్న వాలీబాల్ పోటీలను మునిసిపల్ కమిషనర్, అర్బన్ ఎస్సై లక్ష్మి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పెద్ద ఎత్తున నగదు పారితోషికాలను అందించడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు. క్రీడలను ప్రోత్సాహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. క్రీడల్లో రాణించిన యువతకు ప్రభుత్వ ఉద్యోగాలలో కూడా కొద్దిపాటి రిజర్వేషన్ లభించనుందన్నారు. టోర్నమెంట్ కన్వీనర్ వాసిమల్ల రవికిరణ్ మాట్లాడుతూ గత నాలుగేళ్ళ నుంచి ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది దక్షిణ భారతదేశం స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహణకు శ్రీకారం చుట్టామన్నారు. సమాజ హితాన్ని, క్రీడాకారుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకే అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీలు మూడు రోజులపాటు జరుగుతాయన్నారు. ఈ పోటీలను తిలకించేందుకు క్రీడాకారులు, క్రీడాభిమానులు, క్రీడా పోషకులు వచ్చి తమను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు తోటకూర నరేష్, వైసీపి నాయకుడు గేరా సుబ్బయ్య పలువురు పెద్దలు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ ఇండియన్ నావల్ అకాడమీ మధ్య అవగాహనా ఒప్పందం


**పొన్నూరు, డిసెంబర్ 27,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, కేరళ రాష్ట్రం కన్నూర్ జిల్లా ఎఝిమలాలోని ప్రతిష్టాత్మక ఇండియన్ నావల్ అకాడమీ(ఐఎన్ఏ) మధ్య అకడమిక్, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసేలా అవగాహనా ఒప్పందం(ఎంఓయూ) కుదిరిందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా డీన్ ప్రమోషన్స్ అండ్ కొలాబరేషన్స్ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇండియన్ నావల్ అకాడమీ ప్రిన్సిపల్ రియర్ అడ్మిరల్ జి.రాంబాబుకు వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీరావు అవగాహన ఒప్పందనాఇకి సంబందించిన పత్రాలను అందజేశారు. ఈ ఎంఓయూ ద్వారా ఇరు సంస్థల మధ్య ఫ్యాకల్టీ మార్పిడి, విద్యార్థి మార్పిడి కార్యక్రమాలు, సంయుక్త పరిశోధనలు, సెమినార్లు, వర్క్‌షాపులు, అంతర్జాతీయ కాన్ఫరెన్సులు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాములు నిర్వహించనున్నట్లు తెలిపారు. అకడమిక్ సమాచార మార్పిడి, పరిశోధనా పబ్లికేషన్లు, అధ్యయన సామాగ్రి పరస్పర మార్పిడి ద్వారా జ్ఞాన విస్తరణకు ఈఒప్పందం దోహదపడుతుందని చెప్పారు. ఇండియన్ నావల్ అకాడమీ ఫ్యాకల్టీ సభ్యులు విజ్ఞాన్ యూనివర్సిటీలో తరగతులు, షార్ట్ టర్మ్ ప్రొఫెషనల్ కోర్సులు




నిర్వహించడంతోపాటు, పరిశోధనా ప్రాజెక్టులకు మార్గదర్శకత్వం అందించనున్నారని తెలిపారు. అలాగే విజ్ఞాన్ యూనివర్సిటీ అధ్యాపకులు ఐఎన్ఏలో సెమినార్లు, నాణ్యతాభివృద్ధి కార్యక్రమాలు శిక్షణా తరగతుల్లో పాల్గొననున్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్, పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, చాన్స్‌లర్ డాక్టర్ పావులూరు సుబ్బారావు, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి,ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, ఇండియన్ నావల్ అకాడమీ ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఉద్యమించాలి : తెనాలి డిఎస్పీ జనార్ధనరావు

**పొన్నూరు, డిసెంబర్ 27,ప్రభాతవార్త:** కళాశాల విద్యార్థినీ విద్యార్థులు మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని తెనాలి డీఎస్పీ జనార్ధనరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన చేబ్రోలు ఆర్‌వి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో శనివారం మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న జనార్ధనరావు మాట్లాడుతూ యువత క్షణికానందం కోసం మాదక ద్రవ్యాల వైపు మళ్ళి జీవితాలను అంధకారం చేసుకోవద్దని సూచించారు. పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మాదకద్రవ్యాలను వినియోగిస్తున్నా, విక్రయిస్తున్నా గుర్తించినట్లయితే తక్షణమే పోలీసులకు తెలియజేయాలన్నారు. మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ



నడుంబిగించాలన్నారు. మాదక ద్రవ్యాల నిషేధం కోసం విద్యార్థులు,యువత ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు సమాజం, కుటుంబ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తాయన్నారు. పొన్నూరు రూరల్ సిఐ కృష్ణయ్య మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై ప్రత్యేక నిఘా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమాజంలో ప్రస్తుతం అనేక రకాలైన మోసాలు జరుగుతున్నాయని, వీటన్నింటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సదస్సులో చేబ్రోలు ఎస్సైలు వీరనారాయణ, ఈశ్వరరావు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

28-12pg10exL12 VJA_28-12pg10exL.qxd 27/Dec/25 10:47 PM Page 1



ఆట

## షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో..
# సూరజ్‌కు డబుల్ స్వర్ణాలు



**న్యూఢిల్లీ:** జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో సూరజ్ శర్మ సీనియర్, జూనియర్ పురుషుల జాతీయ టైటిళ్లను కైవసం చేసుకుని డబుల్ స్వర్ణాలను సాధించాడు. జూనియర్ ఫైనల్‌లో సూరజ్ మొదట తన అధిక్యాన్ని చాటుకుని 30 హిట్‌లతో బంగారు పతకాన్ని సాధించాడు. తర్వాత సీనియర్ ఫైనల్స్‌లో 31 హిట్‌లతో రెండవ టైటిల్‌ను సాధించాడు. సీనియర్ ఫైనల్‌ను సూరజ్ ఆధిపత్య రీతిలో ప్రారంభించి తన మొదటి 20 లక్ష్యాలలో 19 లక్ష్యాలను చేధించి 31 హిట్‌లతో పోటీని ముగించాడు. డిఫెండింగ్ ఛాంపియన్ పంజాబ్‌కు చెందిన విజయ్‌వీర్ సిద్ధూ కంటే మూడు స్థానాల్లో నిలిచాడు. అతను 28 హిట్‌లతో రజత పతకంతో సరిపెట్టుకున్నాడు. రాజస్థాన్‌కు చెందిన భవేష్ షెఖావత్ మొత్తం 24 హిట్‌లతో కాంస్య పతకాన్ని సాధించాడు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నెలవల్లి ముఖేష్‌పై వరుసగా మూడు షూట్‌ఆఫ్‌లలో పాల్గొన్న తర్వాత అంకుర్ గోయెల్ 14 హిట్‌లతో నాల్గవ స్థానంలో నిలిచాడు. చివరికి ముఖేష్ 12 హిట్‌లతో ఐదవ స్థానంలో నిలిచాడు. హర్యానాకు చెందిన ఆదర్శ్ సింగ్ ఐదు హిట్‌లతో ఆరో స్థానంలో నిలిచాడు.

## వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్:
# గౌతమ్ చేతిలో ముగ్గురు గ్రాండ్ మాస్టర్ల ఓటమి




**న్యూఢిల్లీ:** పపంచ రాపిడ్ ఛాంపియన్‌షిప్-2025ను భారత్ అద్భుతంగా ప్రారంభించింది. ఇందులో గౌతమ్ కృష్ణ ముగ్గురు గ్రాండ్‌మాస్టర్‌లపై ఆధిక్యం సంపాదించాడు. ఖతార్‌లో మొదటి రోజు తర్వాత దొమ్మరాజు గుకేష్, ఎరిగియసి అర్జున్ ఉమ్మడి ఆధిక్యాన్ని పంచుకున్నారు. అర్జున్ వరుసగా నాలుగు విజయాలతో ప్రారంభించగా, ఐదవ మ్యాచ్‌లో నార్వేకు చెందిన అనుభవజ్ఞుడు మాగ్నస్ కార్ల్‌సెన్‌తో డ్రాగా ఆడి 4.5 పాయింట్లతో ఈ రోజును ముగించాడు. అలాగే గుకేష్ తన మొదటి గేమ్‌ను డ్రాగా ఆడాడు. కానీ తర్వాత వరుసగా నాలుగు విజయాల తదుపరి అర్జున్‌తో కలిసి మాగ్నస్, మాక్సిమ్ వాచియర్-లాగ్రేవ్, వ్లాడిస్లావ్-ఆర్టెమివ్ లతో కలిసి ఉమ్మడి ఆధిక్యంలో నిలిచాడు. ఇక తొలి రోజు స్టార్‌గా నిలిచిన భారత ఐఎం గౌతమ్ కృష్ణ, తన మొదటి మూడు గేమ్‌లలో ముగ్గురు గ్రాండ్‌మాస్టర్లు అలెగ్జాండర్ ఇండ్జిక్, అరవింద్ చిదంబరం, టెయిమోర్ రాడ్జాబోవ్‌ను ఓడించాడు. ఆ తర్వాత అతను చివరి రెండు ఆటలలో రెండు డ్రాలు ఆడాడు. వాటిలో ఒకటి నెదర్లాండ్స్‌కు చెందిన అనిష్ గిరితో జరిగిన మ్యాచ్‌తో సహా అజేయంగా నిలిచాడు. దీంతో కృష్ణ ఒక రోజులోనే 60 రేటింగ్ పాయింట్లు పొందాడు. కాగా మహిళల విభాగంలో ద్రోణవల్లి హారిక మొదటి రోజు అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చిన భారతీయురాలిగా నిలిచింది. 4 ఆటలలో 3.5 పాయింట్లు సాధించింది. మరో ఆరుగురు భారత్ క్రీడాకారిణులు ఆర్ వైశాలి, కోనేరు హంపి, దివ్య దేశ్‌ముఖ్, రక్షిత, సవిత శ్రీ, పద్మిని రౌత్ ప్రస్తుతం నాటికి 3/4 పాయింట్లతో టాప్ 30లో ఉన్నారు.

## టాటా ఓపెన్ టూర్..
# అగ్రస్థానానికి సంధు

**న్యూఢిల్లీ:** టాటా ఓపెన్ 2025లో భారత్‌కు చెందిన యువరాజ్ సంధు టాప్ ప్లేస్‌కు చేరుకున్నాడు. గోల్మురిలో జరిగిన ఈవెంట్ పిజిటిఐ సీజన్ ఫైనల్ యొక్క రౌండ్ టూలో ఎనిమిది అండర్ 64లో అద్భుతమైన ప్రదర్శనతో సంధు లీడర్‌బోర్డ్‌లో అగ్రస్థానానికి చేరుకున్నాడు.



బెల్డిహ్‌లో ఆడిన యువరాజ్ (67-64), హాఫ్‌వే దశలో మొత్తం 11అండర్ 131తో మూడు షాట్‌లతో ఆధిక్యంలో ఉండటంతో ఓవర్‌నైట్ టై ఎనిమిదో స్థానం నుండి ఏడు స్థానాలు పైకి ఎగబాకాడు. రౌండ్ వన్ తర్వాత 4 ఆధిక్యంలో ఉన్న సంధు, ముందు 9 స్థానాల్లో వరుసగా మూడు బర్డీలను సేకరించాడు. తదుపరి వరుసగా చిన్న బ్లిప్, తర్వాత వరుసగా ఆరు బర్డీలతో బర్డీ స్ప్రీ చేశాడు. సంధు చేసిన తొమ్మిది బర్డీలలో రెండు టాప్‌క్లాస్ అప్ అండ్ డౌన్స్, 12 నుండి 15 అడుగుల పరిధి నుండి రెండు లాంగ్ మార్పిడులు, రెండు నాలుగు అడుగుల మార్పిడులు ఉన్నాయి. ఈ ఏడాదిలో 6 సార్లు విజేతగా నిలిచిన యువరాజ్, ఇప్పటికే 2025 ఆర్డర్ ఆఫ్ మెరిట్ కిరీటాన్ని గెలుచుకున్నాడు. సంధు ఇప్పుడు రికార్డు స్థాయిలో ఏడవ టైటిల్ కోసం చూస్తున్నాడు. అలాగే మూడవ ఈవెంట్ ఆడుతున్న 21 ఏళ్ల శుభమ్ జగ్లాన్ (68-66), గోల్మురిలో రౌండ్ టూలో ఫోర్ అండర్ 66 సాధించి నాలుగు స్థానాలు ఎగబాకి మొత్తం ఎనిమిది అండర్ 134తో రెండవ స్థానానికి చేరుకున్నాడు.

# ఆటకు దిగ్గజాల వీడ్కోలు


## 2025 క్రీడల్లో ముగిసిన ఒక శకం

## క్రికెట్ నుంచి మల్లయోధులు వరకు షాక్





**న్యూఢిల్లీ:** ఈ ఏడాది 2025 ప్రపంచ క్రీడల్లో ఒక శకం ముగిసింది. క్రికెట్ పిచ్ నుండి కుస్తీ పోటీల వరకూ విభిన్న క్రీడల్లో మైదానంలో తమ అసాధారణ ప్రతిభతో అభిమానులను మంత్రముగ్దులను చేసిన ఎందరో సూపర్ స్టార్‌లు ఈ ఏడాది తమ కెరీర్‌కు వీడ్కోలు పలికారు. టీమిండియా స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ దగ్గర నుండి వివిధ క్రీడలకు సంబంధించి సెరిజయో బుస్కెట్స్, జోర్డీ అల్బా, మార్సెలో, హెమల్స్ లాంటి ప్రపంచ స్థాయి ఆటగాళ్ల వరకూ పలువురు తమ సుదర్ఘీ కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించి షాక్ ఇచ్చారు. భారత టెస్టు జట్టు కెప్టెన్‌గా ఉన్న సమయంలోనే రోహిత్ శర్మ సుదీర్ఘ టెస్టు క్రికెట్ కెరీర్‌కు మే 07న గుడ్ బై చెప్పేశాడు. 2013లో టెస్టు అరంగేట్రం చేసిన రోహిత్ 67 మ్యాచ్‌లలో 4,301 పరుగులు సాధించాడు. టెస్టు కెరీర్‌లో 12 శతకాలు, 18 అర్ధశతకాలు ఉన్నాయి. 2019లో దక్షిణాఫ్రికాపై చేసిన 212 పరుగులు అతని టెస్టు కెరీర్‌లో అత్యుత్తమ ఇన్నింగ్స్‌గా నిలిచింది. కెప్టెన్‌గా 24 టెస్టుల్లో భారత్‌ను నడిపిన రోహిత్, 12 విజయాలు అందించి తనదైన ముద్ర వేశాడు. అలాగే, 2024లో టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత రోహిత్ సైతం ఆ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. ఇక భారత క్రికెట్ చరిత్రలో లెజెండ్ అయిన విరాట్ కోహ్లీ మే 12న టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. 14 ఏళ్ల టెస్టు కెరీర్‌లో 123 మ్యాచ్‌లు ఆడి, 9,230 పరుగులు (సగటు 46.85) సాధించాడు. అతడి నాయకత్వంలో భారత్ జట్టు అద్భుతమైన విజయాలను అందుకుంది. విదేశీ గడ్డపై చిరస్మరణీయ టెస్టు విజయాలు కోహ్లీ సేన సాధించింది. 2024లో టీ20 వరల్డ్ కప్ విజయం అనంతరమే టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. అమెరికాకు చెందిన ప్రొఫెషనల్ రెజ్లింగ్ దిగ్గజం గ్రేట్ జాన్ సీనా ఈ ఏడాది డిసెంబర్‌లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ ఈవెంట్స్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. 2001లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూలో చేరిన సీనా






రికార్డు స్థాయిలో 16 సార్లు వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచాడు. రెండుసార్లు గ్రాండ్ స్లామ్ విజేత అయిన రొమేనియాకు చెందిన సిమోనా హాలెప్ 33 ఏళ్ల వయసులో టెన్నిస్ నుంచి రిటైర్ ప్రకటించింది. 2017లో వరల్డ్ నంబర్ 1 ర్యాంక్‌ను చేరుకున్న హాలెప్ 2018 ఫ్రెంచ్ ఓపెన్, 2019 వింబుల్డన్ టైటిళ్లు గెలిచింది. మొత్తంగా 24 సింగిల్స్ టైటిళ్లు, 40 మిలియన్ డాలర్లకు పైగా ప్రైజ్ మనీతో ఆమె కెరీర్ ముగిసింది. బార్సిలోనా, స్పెయిన్ జట్లకు వెన్నెముకగా దిగ్గజ మిడ్‌ఫీల్డర్ బుస్కెట్స్ (37) ఫుట్‌బాల్‌కు ఈ ఏడాదే వీడ్కోలు పలికాడు. 2010 ప్రపంచకప్ విజేత అయిన ఆయన, తన కెరీర్ ముగింపులో మెస్సీతో కలిసి మయామీ తరపున ఆడాడు. స్పెయిన్ తరఫున 143 మ్యాచ్‌లు ఆడిన అతడు 2010 వరల్డ్ కప్, 2012 యూరో కప్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అలాగే, తన కెరీర్‌లో మొత్తం 700కుపైగా మ్యాచ్‌లు ఆడి 9 లా లిగా టైటిళ్లు, 3 ఛాంపియన్స్ లీగ్‌లు గెలిచాడు.

# 14 యేళ్ల తర్వాత ఆస్ట్రేలియా గడ్డపై ఇంగ్లండ్ గెలుపు

## నాలుగో టెస్టులో 4 వికెట్ల తేడాతో విక్టరీ



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా గడ్డపై ఆ దేశాన్నే ఓడించింది. ఇంగ్లండ్. సుమారు 14 ఏళ్ల విరామం తర్వాత ఆసీస్ పిచ్‌పై టెస్టుల్లో ఇంగ్లండ్ జట్టు విజయం సాధించింది. మెల్‌బోర్న్‌లో శనివారం జరిగిన నాలుగో టెస్టులో ఇంగ్లండ్ 4 వికెట్ల తేడాతో అసాధారణ విక్టరీ నమోదు చేసింది. ఆసీస్, ఇంగ్లండ్ మధ్య జరిగిన పెర్త్ టెస్టులో ఆస్ట్రేలియా విక్టరీ కొట్టగా, ఇవాళ మెల్‌బోర్న్‌లో ఇంగ్లండ్ స్వీట్ విక్టరీ నమోదు చేసింది. హోరాహోరీగా జరిగిన ఈ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో 175 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకున్నది. ఆస్ట్రేలియా బౌలర్లు ఇంగ్లండ్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టారు. టార్గెట్ చిన్నదే అయినా ఇంగ్లండ్ క్రికెటర్లు ఇబ్బందిపడాల్సి వచ్చింది. పేస్ అటాక్‌తో ఆస్ట్రేలియా బౌలర్లు చమటలు పట్టించారు. ఇవాళ రెండో రోజు ఆస్ట్రేలియా తన రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 132 రన్స్ కే ఆలౌటైంది. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రౌడన్ కార్సే 4, స్టోక్స్ 3, టాంగే రెండు వికెట్లు తీసుకున్నారు. వాస్తవానికి యాషెస్ సిరీస్‌ను ఇప్పటికే ఆస్ట్రేలియా సొంతం చేసుకున్నది. కానీ ప్రస్తుతం



ఆధిపత్యాన్ని 3-1కి తగ్గించింది ఇంగ్లండ్. ఆస్ట్రేలియా తన స్వంత గడ్డపై ఓడించేందుకు ఇంగ్లండ్‌కు 15 ఏళ్లు పట్టింది. ఇన్నేళ్లలో ఇంగ్లండ్ 16 టెస్టుల్లో ఓడగా, రెండు మ్యాచ్‌లను డ్రా చేసుకున్నది. రెండు రోజుల్లోనే ముగిసిన పెర్త్ టెస్టులో మొత్తం 847 బంతులు వేయగా, ఇక మెల్‌బోర్న్ టెస్టులో 852 బాల్స్ పడ్డాయి. 2011లో సిడ్నీలో జరిగిన టెస్టులో చివరిసారి ఇంగ్లండ్ విజయం సాధించింది.

## తులం బంగారం
# రూ.1.43 లక్షలు
## కిలో వెండి రూ.2.50 లక్షలు




వాణిజ్యం

**ముంబయి, డిసెంబరు 27:** బంగారం, వెండి ధరలు గణనీయంగా పెరిగాయి. హైదరాబాద్ నగరంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,43 లక్షలు పలికి గరిష్ఠ స్థాయికి చేరుకుంది. 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,31లక్షలుగా ఉంది. వెండి కిలో ధర రూ.2.50 లక్షలకు చేరుకుంది. నెల రోజుల్లోనే వెండి ధర రూ.80వేలకు పైగా పెరగడం గమనార్హం. ప్రస్తుత క్యాలెండర్ సంవత్సరం2025లో పసిడి ధర 70 శాతం పెరిగింది. ఒక క్యాలెండర్ ఏడాదిలో బంగారం ఇంత భారీగా పెరగడం సుమారు 45 ఏళ్ల తర్వాత ఇదే మొదటిసారి అని బులియన్ రంగ నిపుణులుచెపుతున్నారు. భౌగోళిక, రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో 2026 ప్రారంభంలోనూ పసిడి ధరలు మరింత పెరిగే అవకాశముందని అంచనా వేస్తున్నారు. అమెరికాలో ద్రవ్యోల్బణం అంచనాల కంటే తక్కువగా ఉండటంతో, ఫెడరల్ రిజర్వ్ తదుపరి సమీక్షలో వడ్డీ రేట్లను తగ్గిస్తుందనే అంచనాలు పెరుగుతున్నాయి. ఆర్థిక అనిశ్చితులు కొనసాగుతుండటంతో, సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం, వెండి వైపు పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారు.



## టెక్ సిఇఓల్లో టాప్ బిలియనీర్
# జయశ్రీ ఉల్లాల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** ప్రపంచ టెక్ రంగంలో భారత సంతతికి చెందిన అత్యంత సంపన్న ఎగ్జిక్యూటివ్‌లుగా ఉన్న సత్య నాదెళ్ల, సుందర్ పిచాయ్‌లను వెనక్కి నెట్టి అరిస్టా నెట్‌వర్క్స్ ప్రెసిడెంట్, సీఈఓ జయశ్రీ ఉల్లాల్ నిలిచారు. హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2025 ప్రకారం జయశ్రీ ఉల్లాల్ నికర సంపద రూ. 50,170 కోట్లుగా ఉంది. భారత సంతతికి చెందిన అత్యంత సంపన్న ప్రొఫెషనల్ మేనేజర్‌గా ఆమె నిలిచారు. ఇదే జాబితాలో మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల రూ. 9,770 కోట్ల సంపదతో రెండో స్థానంలో ఉండగా, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ రూ. 5,810 కోట్లతో ఏడో స్థానంతో సరిపెట్టుకున్నారు. జయశ్రీ ఉల్లాల్ 2008 నుంచి కంప్యూటర్ నెట్‌వర్కింగ్ సంస్థ అయిన అరిస్టా నెట్‌వర్క్స్‌కు నాయకత్వం వహిస్తున్నారు. ఆమె నేతృత్వంలో ఈ కంపెనీ అద్భుతమైన వృద్ధిని సాధించింది. ఫోర్బ్స్ కథనం ప్రకారం 2024లో కంపెనీ ఆదాయం 7 బిలియన్ డాలర్లకు చేరింది. ఇది అంతకుముందు ఏడాదితో పోలిస్తే దాదాపు 20 శాతం అధికం. కంపెనీ స్టాక్‌లో జయశ్రీకి దాదాపు 3 శాతం వాటా ఉంది. 1961లో లండన్‌లో జన్మించిన జయశ్రీ, తన ఐదో ఏట కుటుంబంతో కలిసి భారత్‌కు వచ్చారు. ఆమె తండ్రి ఒక భౌతిక శాస్త్రవేత్త. ఆయన ఐఐటీల ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. జయశ్రీ న్యూఢిల్లీలోని కాన్వెంట్ ఆఫ్ జీసెస్ అండ్ మేరీలో పాఠశాల విద్యను అభ్యసించారు. అనంతరం తండ్రి ఉద్యోగరీత్యా శాన్‌ఫ్రాన్సిస్కోకు వెళ్లారు. అక్కడ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ, ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. కెరీర్ తొలినాళ్లలో ఏఎండీ, ఫెయిర్‌చైల్డ్ సెమీకండక్టర్ వంటి సంస్థల్లో పనిచేసిన జయశ్రీ, సిస్కోలో చేరాక ఉన్నత స్థాయికి ఎదిగారు. 2008లో కేవలం 30 మంది ఉద్యోగులతో ఉన్న అరిస్టా నెట్‌వర్క్స్‌లో చేరి, దానిని క్లౌడ్ నెట్‌వర్కింగ్ రంగంలో అగ్రగామి సంస్థగా తీర్చిదిద్దారు. ప్రస్తుతం ఆమె శాన్‌ఫ్రాన్సిస్కోలో నివసిస్తున్నారు.

## ఈ యేడాది రూ.1.58 లక్షలకోట్ల
# పెట్టుబడులు విత్‌డ్రా!

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల పెట్టుబడులు ఊపందుకోవడం కార్పొరేట్ సుపరిపాలనతోపాటు కార్పొరేట్ ఫలితాలతో వచ్చే ఏడాది మరింతగా విదేశీ పెట్టుబడులు పెరుగుతాయని మార్కెట్ నిపుణులు అంచనావేస్తున్నారు. డిసెంబరులో ఇప్పటివరకూ 22,100 కోట్లు విక్రయించినప్పటికీ వచ్చే ఏడాది ఎఫ్ఐఐలు మరింతగా రావచ్చని అంచనా. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు ఈ కేలండర్ సంవత్సరంలో రూ.1,58,407 కోట్ల రూపాయలు విలువైన షేర్లు విక్రయించారు. స్థూల ఆర్థికవృద్ధి పటిష్టత వల్ల వచ్చేఏడాది ఈ ఎఫ్ఐఐలు మళ్లీ రివర్స్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని అందువల్ల మరింతగా పెరుగుతాయని జియోజిత్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ వ్యూహకర్త డా.వికెవిజయ్‌కుమార్ అన్నారు. ఎఫ్ఐలల విత్‌డ్రాలో భారత్‌లో ఎఫ్ఐఐలు కొత్తరికార్డు నమోదు చేసాయన్నారు. 2024లో ఎఫ్ఐఐలు ఎక్స్ఛేంజిలద్వారా రూ.1,21,210 కోట్ల షేర్లను ఈక్విటీల్లో విక్రయించారు. నికరంగా పెట్టుబడులు మాత్రం సానుకూలంగా ఉన్నాయి. రూ.1,21,637 కోట్లు పెట్టుబడులుపెట్టారు. అయితే 2025 గణాంకాలు అందుకు విరుద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. 2026 ప్రారంభంనుంచే కూడా ఎఫ్ఐఐలు మళ్లీ పెటుబడులకు ఉపక్రమించే అవకాశం ఉందన్నారు. డాలరుతో రూపాయి మారకం విలువలు వార్షికద్దతిలోచూస్తే ఐదుశాతం క్షీణించింది. వారాంతంలో ముడిచమురుదరలు రికవరీ అవుతున్నాయి. నిరక ఎఫ్‌డిఐలు సుమారు 6.2 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఏడాదిక్రితం 3.3 బిలియన్ డాలర్లుమాత్రమే ఉన్న ఈ పెట్టుబడులు ఏప్రిల్ అక్టోబరుమధ్యకాలంలో 6.2బిలియన్ డాలర్లకు చేరాయి.






## మొబైల్ ఫోన్ల ఉత్పత్తిలో
# భారత్ నం-2

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో భారత్ సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీ దేశంగా భారత్ అవతరించిందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ శనివారం ప్రకటించారు. గత 11 ఏళ్లలో దేశీయంగా ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి ఆరు రెట్లు పెరిగిందని, ఎగుమతులు ఏకంగా ఎనిమిది రెట్లు వృద్ధి చెందాయని ఆయన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు, ముఖ్యంగా ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం ఈ అద్భుత ప్రగతికి చోదకశక్తిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. భారీస్థాయి ఎలక్ట్రానిక్స్ తయారీ కోసం ప్రవేశపెట్టిన పీఎల్ఐ పథకం ద్వారా ఇప్పటివరకు రూ. 13,475 కోట్ల పెట్టుబడులు ఆకర్షించినట్లు మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా దేశంలో సుమారు రూ. 9.8 లక్షల కోట్ల విలువైన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి సాధ్యమైందని, ఇది తయారీ, ఉద్యోగ కల్పన, ఎగుమతులను గణనీయంగా పెంచిందని వివరించారు. కేవలం గత ఐదేళ్లలోనే ఈ రంగంలో 1.3 లక్షలకు పైగా ఉద్యోగాల కల్పన జరిగిందని ఆయన అన్నారు. ఒకప్పుడు ఏడో స్థానంలో ఉన్న ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు, ఇప్పుడు దేశంలో మూడో అతిపెద్ద ఎగుమతి కేటగిరీగా ఎదగడం 'మేక్ ఇన్ ఇండియా విజయానికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం తొలుత పూర్తయిన ఉత్పత్తులపై దృష్టి సారించినప్పటికీ, క్రమంగా విడిభాగాలు, ముడి పదార్థాలు, వాటిని తయారుచేసే యంత్రాల తయారీ సామర్థ్యాన్ని పెంచడంపై కూడా దృష్టి పెట్టిందని అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇందుకోసం ప్రవేశపెట్టిన ఎలక్ట్రానిక్స్ విడిభాగాల మ్యానుఫ్యాక్చరింగ్ స్కీమ్‌కు అద్భుత స్పందన లభించిందని చెప్పారు. ఈ పథకం కింద 249 దరఖాస్తులు రాగా, వాటి ద్వారా రూ. 1.15 లక్షల కోట్ల పెట్టుబడులు, రూ. 10.34 లక్షల కోట్ల ఉత్పత్తి, 1.42 లక్షల ఉద్యోగాలు రానున్నాయని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. భారత ఎలక్ట్రానిక్స్ రంగంలో ఇదే అత్యధిక పెట్టుబడి నిబద్ధత అని, ఇది పరిశ్రమకు ప్రభుత్వంపై ఉన్న విశ్వాసాన్ని సూచిస్తోందని ఆయన అన్నారు. సెమీకండక్టర్ రంగంలోనూ భారత్ వేగంగా పురోగమిస్తోందని మంత్రి తెలిపారు. ఇప్పటికే పది యూనిట్లకు ఆమోదం లభించగా, వాటిలో మూడు పైలట్ లేదా ప్రాథమిక ఉత్పత్తి దశలో ఉన్నాయని చెప్పారు. త్వరలోనే భారత్‌లో తయారైన ఫ్యాబ్‌లు, ఏటీఎంపీలు ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్స్ తయారీదారులకు చిప్స్‌ను సరఫరా చేస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత దశాబ్ద కాలంలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం దేశవ్యాప్తంగా 25 లక్షల ఉద్యోగాలను సృష్టించిందని, ఇదే క్షేత్రస్థాయిలో నిజమైన ఆర్థిక వృద్ధి అని మంత్రి అభివర్ణించారు. పూర్తయిన ఉత్పత్తుల నుంచి విడిభాగాల వరకు ఉత్పత్తి పెరుగుతోంది. ఎగుమతులు దూసుకుపోతున్నాయి. ప్రపంచ కంపెనీలు నమ్మకంతో ఉన్నాయి. భారత కంపెనీలు పోటీ పడుతున్నాయి. ఉద్యోగాలు సృష్టించబడుతున్నాయి. ఇదే మేక్ ఇన్ ఇండియా విజయగాథ అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

# వచ్చే యేడాది ఆర్థికవృద్ధి 7.4% అంచనా!




**న్యూఢిల్లీ,డిసెంబరు 27:** భారత జిడిపి వృద్ధిరేటు 2026 సంవత్సరంలో 7.4శాతం నమోదవుతుందని ఆర్థికనిపుణుల అంచనాలు వెలువడ్డాయి. జిఎస్టీ రేట్‌కట్‌లు, దేశీయంగా పెరుగుతున్న డిమాండ్, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వినియోగ సామర్థ్యం పెరుగుతుండటంతో ఆర్బీఐ వడ్డీరేట్లను స్థిరంగా కొనసాగించే అవకాశం ఉందని, ఫిబ్రవరిలో జరిపే ఎంపిసి సమావేశంలోకూడా ఇదే నమోదవుతుందని చెపుతున్నారు. అలాగే రిటైల్‌ద్రవ్యోల్బణం అదుపులోనే ఉంటుందని, ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకుంటాయని, విదేశీ రిస్కులు అంటే వాణిజ్య డీల్స్ జాప్యం జరిగినా ఆర్థికవృద్ధి పెరుగుతుందని చెపుతున్నారు. 2026 రెండో అర్థభాగంలోనే ఈ వృద్ధి మరింత ఉంటుందని చెపుతున్నారు. అయితే భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం, ప్రపంచదేశాల పాలసీ నిర్ణయాలు, కేంద్ర బ్యాంకుల వడ్డీరేట్ల నిర్ణయాలు, కమోడిటీ ధరవరలు, ద్రవ్యోల్బణం వంటివే కీలకం అవుతాయని చెపుతున్నారు. రిటైల్ ద్రవ్యోల్బణం నవంబరులో 0.7శాతానికి పెరిగింది. అక్టోబరులో 0.3శాతం మాత్రమే ఉంటే ఈసారి ఆహార, శీతలపానీయాల ధరలు పెరగడంతోస్వల్పంగా పెరిగినట్లు అంచనా. ఇక నిర్మాణరంగ కార్యకలాపాలు, మైనింగ్, విద్యుత్ రంగాలు ఊపందుకున్నాయి. సిమెంట్ ఉతనపత్తి 7.5శాతంగా ఉంటుందని అంచనా. ఉక్కు ఉత్పత్తి డిమాండ్ 7-8శాతాంగా ఉంటుంది. విద్యుత్ డిమాండ్‌కూడా 2026 ఆర్థిక సంవత్సరంలో 1.5-2శాతంమధ్యలో ఉంటుందని వెల్లడి అయింది. ఇక్రా, ఫిట్జ్‌రేటింగ్ వంటిసంస్థలు 2026లో భారత్‌కు ఆర్థిక వృద్ధి అవకాశాలు మరింత ఎక్కువ ఉండవచ్చని అంచనావేసాయి. 2026లో రెండోత్రైమాసికఫలితాలు కూడా ఇందుకు దోహదంచేస్తాయని అంచనా. ఆర్థిక సేవలు, బ్యాంకులు, ఉత్పత్తి, సేవలరంగాల్లో వృద్ధి జిడిపిని మరింత వృద్ధి బాటలోకి తీసుకువెళుతుందని ఈ సంస్థలు అంచనావేసాయి.

# ఫండ్స్ మార్కెట్లలో 'సిప్'లే ఎక్కువ!

## ఇప్పటివరకూ రూ.3.04 లక్షలకోట్లు ఫండ్స్ పెట్టుబడులు




**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** భారత్‌లో ఫండ్స్ మార్కెట్‌లలో సిప్ పెట్టుబడులు ఊపందుకున్నాయి. సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్‌ప్లాన్ కింద నవంబరు నాటికి మొత్తం రూ.3 లక్షలకోట్ల పెట్టుబడులు వచ్చినట్లు తెలుస్తోంది. ఆంఫీ డేటా ప్రకారంచూస్తే ఈక్విటీల్లో సిప్‌లు గత ఏడాది 27శాతంనుంచి 37శాతానికి పెరిగాయి. 2025లో ఇప్పటివరకూ రూ.3.04 లక్షలకోట్లు పెట్టుబడులు కుమ్మరించారు. అదే 2024 నవంబరునాటికి 2.69 లక్షలకోట్లుమాత్రమే పెట్టుబడులు వచ్చాయని ఆంఫీ డేటా చెపుతోంది. ఇన్వెస్టర్లు గణనీయంగా సిప్‌లనే ఎంచుకుంటున్నారని, భారీ పెట్టుబడులకు సుస్థిర వ్యవస్థగా సిప్‌లు పేర్కొంటున్నారు. ఎక్కువగా రిటైల్ ఇన్వెస్టర్లు భాగస్వామ్యం ఉందని, మ్యూచువల్‌ఫండ్ పరిశ్రమలో మొత్తం నిర్వహణ ఆస్తులు ప్రస్తుతం 80.80 లక్షలకోట్లకు చేరడం రిటైల్ భాగస్వామ్యం పెరగడం వల్లనేనని తెలుస్తోంది. అదే అంతకుముందునెలలో రూ.79.87 లక్షలకోట్లుమాత్రమే ఉన్నాయి. 2025 మొదటి పదినెలల్లో సిప్‌ల వాటా 37శాతంగా ఉంది. ఈక్విటీ స్కీమ్‌లలో సిప్ పెట్టుబడులు మొత్తం సిప్‌లలో 80శాతంగా ఉన్నట్లు అంచనా. నవంబరునెలలోనే రూ.29,445 కోట్లుపెట్టుబడులు వచ్చాయి. అయితే అక్టోబరులో వచ్చిన రూ.29,529 కోట్లకంటే తక్కువే. దేశీయంగా నగదు లభ్యత పెరగడం, రిటైల్ సిప్ భాగస్వామ్యం పెరగడం, భారత్ మధ్యంతర ఆర్తిక, కార్పొరేట్ రాబడులు మరింతగా ఊపందుకోవడం వంటి వాటివల్లనే సిప్ పెట్టుబడులు పెరిగినట్లు తెలుస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14